

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-3-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 48, పేజీలు : 10+4 వెల : 6.50


చిన్నారులకు భరోసాగా నిలిచిన సిఎం జగన్

2లో

ఎమ్మెల్సీ ఫలితాలు ప్రభుత్వ వ్యతిరేకతకు చిహ్నాం: పవన్

## నా నమ్మకం, ధైర్యం ప్రజలే..

### తిరువూరులో విద్యాదీవెన నిధులు విద్యార్థులకు జమచేసిన ముఖ్యమంత్రి

**నాలుగో విడత కింద రూ. 698.68 కోట్లు విద్యార్థుల ఖాతాల్లోకి**

**175 స్థానాల్లోనూ ఒంటరిగా పోటీ చేస్తాం: సిఎం జగన్**



ఆదివారం తిరువూరు సభలో విద్యాదీవెన మొత్తాలను విద్యార్థుల ఖాతాలకు జమచేస్తున్న సిఎం జగన్

**విజయవాడ,మార్చి19ప్రభాతవార్తప్రతినిధి:** తోడేళ్లు అన్ని కలిసికట్టుగా వచ్చినా తనను ఏమీ చేయలేవని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. తమ ప్రభుత్వం మంచి చేస్తోందన్నారు. ప్రజాబలం, దేవుని దయతో తాను అభివృద్ధిబాటలో ముందుకు దూసుకుని పోతానన్నారు. కుటుంబ విలువలు, మానవత్వం లేని దుష్ట చతుష్టయంతో మన ప్రభుత్వం నిరంతరం యుద్ధం చేస్తోందన్నారు. ఎవ్వరెన్ని నీచరాజకీయాలు చేసినా, ప్రజలే ధైర్యం, నా నమ్మకం, నా ప్రయాణంలోనే నేను ఆధారపడేది ఆ దేవుడు, ప్రజల మీదేనన్నారు. నాకు ఎవ్వరితో పొత్తులుండవన్నారు. వాళ్లల్లో ఎవ్వరికైనా ఒంటరిగా 175 నియోజకవర్గాల్లో పోటీ చేసే దమ్ముందా అన్నారు. పేదరికాన్ని అధిగమించడానికి చదువు అవసరమన్నారు.

తల్లిదండ్రులు విద్యార్థులకు ఇచ్చే స్థిర ఆస్తి చదువు అన్నారు. ఉన్నత విద్య అభ్యసానికి పేదరికం ఎన్నటికి అడ్డుకాకూడదని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి అన్నారు. ఆర్థికంగా తగిన స్థితిలేక పెద్ద చదువులు చదవడానికి అవకాశంలేదనే తలంపు విద్యార్థుల్లో తమ ప్రభుత్వం రానివ్వదని ఆయన స్పష్టం చేసారు. పేదరికంలో ఉన్న ప్రతి పిల్లవానికి ఉన్నత చదువులు చదివేందుకు జగనన్న విద్యా దీవెన కింద పూర్తి స్థాయిలో ఫీజు రీఎంబర్సుమెంటు, జగనన్న వసతి దీవెన కింద ప్రతి విద్యార్థికి భోజన, వసతి ఖర్చుల కోసం ఏడాదికి మరో రూ,20వేలు అదనంగా ఇస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ బకాయిలు దాదాపు రూ.1,778 కోట్లుతో

≫2

### మళ్లీ 11 మంది టిడిపి ఎమ్మెల్యేల సస్పెన్షన్

**అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో గలభా**

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఆదివారం ఉత్కంఠత నెలకుంది. 11 మంది టిడిపి సభ్యులను స్పీకరు తమ్మినేని సీతారామ్ సభనుంచి సస్పెండ్ చేసారు. ప్రశ్నోత్తరాల సమయంలో టిడిపి సభ్యులు పెరిగిన విద్యుత్తు చార్జీలపై ప్లకార్డులతో ప్రదర్శన చేసారు. విద్యుత్తు చార్జీలప వాయిదా తీర్మానం కోరారు. ఈ దశలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విద్యుత్తు మోటార్లపై ప్రశ్నలకు బదులిస్తుండగా తెలుగుదేశం శాసనసభ ఉపనేత అచ్చెన్న నాయుడు ఆయనపై విమర్శలకు దిగారు. ప్రభుత్వ విద్యుత్తువిధానాలపై ఆరోపణలు చేసారు. దీంతో మాజీ మంత్రి కురసాల కన్నబాబు లేచి మాట్లాడుతూ గతంలో విద్యుత్తు ఉచితంగా ఇవ్వడం సాధ్యం కాదని చంద్రబాబు చెప్పారన్నారు. తీగలపై బట్టలు ఆరేసుకోవాలన్నారు. విద్యుత్తు చార్జీలు తగ్గించమన్నందుకు రైతులను భషీర్‌బాగ్‌లో కాల్చి చంపిన ఘనత, గుర్రాలతో తొక్కించి దుర్మార్గత చంద్రబాబుదన్నారు. అచ్చెన్ననాయుడు తిరిగి ఆరోపణలకు దిగగా మంత్రులు జోగి రమేష్, సిదిరి అప్పలరాజు, ఆర్కే రోజాలు ఆయనపై విరుచుకుని పడ్డారు. రైతులను విద్యుత్తు అడిగితే మృత్యువు పాలు చేసిన టిడిపి కుంటిసాకులతో ఆందోళన చేయడం దారుణమని, సిగ్గుతో తలదించుకోవాలంటూ తీవ్రస్వరంతో ధ్వజమెత్తారు. వ్యవసాయం అంటే దండగని వ్యాఖ్యానించిన చంద్రబాబు ఇప్పుడు రైతులపై కపట ప్రేమ చూపుతున్నాడన్నారు. టిడిపి సభ్యులు కేవలం చవకబారు ప్రచారం కోసం, కేమేరాల ముందు నాటకాలాడుతున్నారన్నారు. వాళ్లను సభను

≫2

### 'స్కిల్ స్కాం' ఓ దొంగల ముఠా కథ

**అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బుగ్గన**

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం ఓ దొంగల ముఠా కథ అని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆరోపించారు. ఈ స్కామ్‌లో తవ్విన కొద్ది అవినీతి తిమింగలాలు బయట పడుతున్నాయన్నారు. అసెంబ్లీలో ఆదివారం నైపుణ్యాభివృద్ధి సంస్థలో కుంభకోణంపై మధ్యాహ్నం చర్చ జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యక్షంగా ఈ స్కామ్‌లో ప్రమేయమైందన్నారు. మాజీ మంత్రి కన్నబాబు అన్నట్లు స్కాంలోని వారంతా దొంగలన్నారు. స్కామ్‌లో అస్సలు అధికారులేగాని ఘంటా సుబ్బారావు లాంటి వారితో నాటకం నడిపించారన్నారు. ఇందులో సీమెన్స్ కంపెనీనా అసలుదేనా ఇంకో కంపెనీనా అనేది సంశయమన్నారు. సీమేన్స్ అస్సలు సంస్థ ఈ స్కాంలో రూ.371కోట్లుకుపైగా జరిగిన అవినీతితో సంబంధం లేదన్నారు. సిమెన్ కంపెనీ డిపిఆర్ ఇవ్వకుండా రూ.వేల కోట్లతో ఎలా ఒప్పందాలు చేసుకున్నారన్నారు. ఈ వ్యవహారంలో అనేక డొల్ల కంపెనీలున్నాయన్నారు. అత్యంత చాకచక్యంతో విద్యార్థులకు ఉపాధి అంశాలు, సృజనాత్మక ప్రయోజనాల కోసం ఉద్దేశించిన స్కిల్‌డెవలప్‌మెంట్ సంస్థ నిధులను గత ప్రభుత్వం తన అనుంగ అనుచరగణంతో పక్కదోవ పట్టించిందన్నారు. జీవో, ఎంవోయూకి తేడా ఉందన్నారు. రూ.371కోట్లు ఇచ్చే ముందు సరైన వివరాలు

≫2



ఆదివారం అసెంబ్లీలో మాట్లాడుతున్న బుగ్గన

### పంటనష్టం వెంటనే అంచనా వేయండి

**- అధికారులతో సిఎం జగన్**

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** అకాల వర్షాలపై అధికారులు వెంటనే స్పందించి పంట నష్టం అంచనా వేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ఎన్యుమరేషన్ తక్షణం ప్రారంభించి జరిగిన నష్టానికి పరిహారం యుద్ధప్రతిపాదికన అందించేందుకు చర్యల తీసుకోవాలన్నారు. వారం రోజుల్లో పంట నష్టానికి సంబంధించి నివేదికలు ఇవ్వాలని చెప్పారు. ఆదివారం తిరువూరు బయలుదేరడానికి ముందు

≫2

### వ్యవసాయ పంపుసెట్లకు 18.57 లక్షల స్మార్ట్ మీటర్లు

**-మంత్రి పెద్దిరెడ్డి**

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వ్యవసాయ పంపుసెట్లుకుగాను 18.57లక్షల స్మార్ట్ మీటర్లు అమర్చాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ఇంధన, అటవీ, పర్యావరణ, శాస్త్ర- సాంకేతిక గనులశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అధికార, విపక్షాల సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు కొనుగోలు, ఇన్సులేషన్ నిర్వహణ కోసం మొత్తం రూ.3,406.14 కోట్లు వ్యయం అవుతుందన్నారు. మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, రక్షణ అనుబంధ పరికరాలు కోసం 2285.22 కోట్లు అవసరం అవుతుందని అంచనా వేయగం జరిగిందన్నారు. రూ.5692.36కోట్లు ఆయా సంవత్సరాల బడ్జెట్‌లలో కేటాయించడం ద్వారా దీనిని ప్రభుత్వం భరిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బిఎం లిమిట్ పెంచడానికి పెట్టిన కండీషన్ కోసం రైతులకు

≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. Finance scheme details mentioned in the advertisement are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. *Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the vehicle is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Cumulative sales. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 31st March 2023.



తిరువూరులో విద్యాదీవెన కార్యక్రమానికి భారీగా హాజరైన విద్యార్థిని, విద్యార్థులు

# మైనార్టీల ద్రోహి జగన్

## మేం అధికారంలోకి వస్తే బిసిలకు ప్రత్యేక చట్టం తెస్తాం: లోకేష్

**కదిరి, మార్చి 19 ప్రభాతవార్త:** మాటల గారడితో ప్రజలను బురిడీ కొట్టిస్తున్న ఫెయిల్యూర్ సిఎంకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. 47వ రోజు యువగళం పాదయాత్రలో భాగంగా కదిరి నియోజకవర్గంలోని జోగన్న పేటలో నిర్వహించిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ.. గడిచిన నాలుగేళ్లలో వైఎస్సార్సీ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమ కేసులు పెరిగిపోయాయని గుర్తు చేశారు. తాను రాయలసీమ బిడ్డ అని చెప్పుకుంటున్న ఫెయిల్యూర్ సిఎం రాయలసీమకు వరిగిపెట్టింది ఏమిటో స్పష్టం చేయాలన్నారు. సొంత జిల్లాలో కూడా స్టీల్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేయని చేతకాని దద్దమ్మ జగన్‌మోహన్ అన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక మైనార్టీలను వేధిస్తూ అక్రమ కేసులు బనాయించడం, ఆనవాయితీగా మారిందన్నారు. రాయలసీమ ముస్లింల పట్ల వైసీపీ గూండాలు వ్యవహరించిన తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇటీవల మదనపల్లిలో తమ కూతురు కన్నా మైనార్టీలకు చెందినబాలిక ఎక్కువ మార్కులు తెచ్చుకుందన్న అక్కసుతో వైఎస్సార్సీ నాయకుడు పెట్టిన వేదింపులకు చిన్నారి బలైందన్నారు. నంద్యాల, నందికొట్కూరు, కడప జిల్లాలో మైనార్టీలను వేదించిన ఘనత వైఎస్సార్సీ పార్టీకే దక్కిందన్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులు ఇంతటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నా కేసులు నమోదు చేయకపోవడమే కాక, అరెస్టులు చేయకపోవడం చూస్తే రాష్ట్రంలో జగన్ పాలన ఏ విధంగా సాగుతుందో స్పష్టం అవుతుందన్నారు. బిసి వర్గాలపై కూడా అక్రమ కేసులు బనాయించారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల లాగా బిసిలను ఎవరైతే కించ పరుస్తున్నారో వారిపై కూడా ఇదే తరహాలో ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి బిసిలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో 22 మంది ఎంపిలు, 9 మంది రాజ్య సభ ఎ ంపిలు ఉన్నప్పటికీ పార్లమెంట్‌లో ప్రత్యేక హోదాపై ఏం పీకారంటూ ఎద్దేవా చేశారు. హిందూపురం పార్లమెంట్‌కు, అధికార పార్టీకి చెందిన ఎంపి ఉన్నప్పటికీ ఏనాడైనా హిందూపురం పార్లమెంట్‌కు సంబంధించి కదిరి నియోజకవర్గంకు సంబంధించి సమస్యలు ఏవైనా లేవనెత్తారా అంటూ నిలదీశారు. రాయలసీమలో హంద్రీనీవా పనులు టిడిపి హయాంలో 90 శాతం పూర్తి చేస్తే 10 శాతం పూర్తి చేయలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం అంటూ విరుచుకు పడ్డారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏవైనా తెచ్చి అవిపూర్తిచేశారా అంటూ ప్రశ్నించారు. అనంతపురం జిల్లా రైతులకు గత ప్రభుత్వ హయాంలో 90 శాతం రాయితీతో డ్రిప్పులు, స్ప్రింక్లర్లు పంపిణీచేస్తే ప్రస్తుత ప్రభుత్వంలో రైతులకు సంబంధించి రాయితీలఊసే లేదన్నారు. అనంతపురం జిల్లాకు కియా, జాకీ, వందలాది పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు.

# నా నమ్మకం, ధైర్యం ప్రజలే..

≫కలిసి ఇప్పటి వరకు జగనన్న విద్యా దీవెన,వసతి దీవెన కింద ఇప్పటి వరకు రూ.13,311 కోట్లు అందించామన్నారు.జగనన్న విద్యా దీవెన కింద నాలుగవ విడత కింద అక్టోబరు- డిసెంబర్ 2022 త్రైమాసికానికి 9.86లక్షల మంది విద్యార్ధులకు లబ్ది చేకూరుస్తూ రూ.698.68 కోట్లను ఆదివారం ఏన్టీఆర్ జిల్లా తిరువూరులో బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లులఖాతాల్లో సీఎం జగన్ జమచేసారు.ఇందుకు సంబంధించి భారీ నకలు చెక్కును సిఎం జగన్మోహనరెడ్డి ఆవిష్కరించారు.ఏప్రిల్11వ తేదిన రెండవ దఫా జగనన్న వసతి దీవెన కింద డబ్బును విడుదల చేస్తారు,ప్రభుత్వం అమ్మఒడి కింద గత 45నెలల్లో విద్యాదీవెన కింద రూ.19,674.34 కోట్లు వసతి దీవెన కింద రూ.9,947,84 కోట్లు, జగన్న విద్యాకానుక కింద రూ.2,368.33 కోట్లు, గోరు ముద్ద కింద రూ.3.590 కోట్లు, నాడు,నేడు మొదటి దశకు రూ.3,66 కోట్లు,రెండవ దశకు రూ.8000 కోట్లు, వైఎస్సార్ కోటా కింద రూ.6,141.34 కోట్లు,శానిటరీ నాప్‌కిన్స్ రూ.32కోట్లు,8వ తరగతి విద్యార్ధులకు,ఉపాధ్యాయులు రూ.685.87 కోట్లు, జగనన్న విదేశీ దీవెన కింద రూ.132,41 కోట్లు, వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోపాల కింద రూ.38.18కోట్లు కేటాయించారు.పాఠశాలల్లో డిజిటల్ విద్య దిశగా అడుగులు వేస్తోంది.ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం.జగనన్న విద్యాదీవెన ఖాతాలను విద్యార్థుల ఖాతాల్లో సిఎం జగన్ జమచేసారు. అంతకు ముందు సిఎం జగన్ మాట్లాడుతూ విద్యార్ధులకు ఫీజు రీఎంబర్సుమెంటు కింద తల్లుల ఖాతాలో జమచేసే మొత్తాలను వారం నుంచి 10రోజుల్లో కళాశాలల యాజమాన్యాలకు కచ్చితంగా చెల్లించాలన్నారు.లేని పక్షంలో తరువాత విడుత నుంచి అటువంటి విద్యార్ధుల ఫీజురీఎంబర్సుమెంటు మొత్తాలను నేరుగా కళాశాలల యాజమాన్యానికి చెల్లిస్తామన్నారు.కాలేజీల్లో జవాబుదారీతనం పెరిగేలా,కళాశాలల్లో విద్యా ప్రమాణాలు,వసతుల కల్పనను తల్లులు స్వయంగా పర్యవేక్షించే విధంగా 2020-21 నుండి విద్యాదీవెన కింద విద్యార్ధుల తల్లుల ఖాతాలకు ఫీజు మొత్తం చెల్లిస్తున్నామన్నారు.వారు కచ్చితంగా ఈ మొత్తాలను కళాశాలల్లో చెల్లించాలని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు.రాష్ట్రంలోని అందరు జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు,ఇతర ఉన్నతాధికారులు,విద్యార్ధులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఫీజు రీఎంబర్సు విషయంలో అత్యంత అలసత్వంతో వ్యవహరించిందన్నారు.దీని వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఉన్నత విద్య చదువులు చదివే బిసి, ఇబిసి, కాపు, మైనార్టీ, దివ్యాంగులకు ఫీజు రీఎంబర్సుమెంటును అప్పటి ప్రభుత్వం చెల్లించలేదన్నారు. అకకొర చెల్లింపుల్లోను బకాయిలు పెట్టిందన్నారు.ఈ క్రమంలో తమ ప్రభుత్వం గత ప్రభుత్వం పెట్టిన ఫీజు రీఎంబర్సుమెంట్ బకాయిలు రూ.1,776కోట్లు కుడా తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అర్హులైన పేద విద్యార్ధులందరికి పూర్తి ఫీజు రీయింబర్సుమెంట్, ఐటీఐ. పాలిటెక్నిక్,డిగ్రీ ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్ధులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం పూర్తి అయిన వెంటనే విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామన్నారు.,పిల్లల్ని వారి చదువులను ఇంతగా పట్టించుకుంటూ వారికి చదువులే కాదు,వారు భోజన,వసతి ఖర్చులకు ఇబ్బంది పడకూడదని వారికి భోజన,వసతి కల్పన ఖర్చులకు తగ్గకుండా జగనన్న విద్యాదీవెన కింద అర్హులైన ప్రతి పిల్లవాడికి ఏటా రెండు,విడుతల్లో ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.డాక్టర్/ఇంజనీరింగ్,డిగ్రీ చదువులైకతే ఏడాది వరకు రూ.20,000,పాలిటెక్నిక్ రూ,15,000లు ఐటిఐ చదివే వారికి రూ.10,000వంతున రెండు దఫాల్లో అందిస్తున్న ప్రభుత్వం తమదన్నారు.రాష్ట్రంలోను,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో విద్యార్ధులు నాణ్యమై విద్యను అందించాలన్నది ప్రభుత్వం లక్ష్యమన్నారు.నాణ్యమైన విద్యను అందించడంతో పాటు,వారి చదువులు పూర్తికాగానే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. చదవున్నది ఒక ఆస్తిలాంటిదన్నారు.ఎవ్వరు దీనిని దొంగించలేరన్నారు. పిల్లలకు మనం ఏమైనా చేయగలిగితే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. వారికి మనం ఇచ్చే ఆస్తి చదువన్న విషయం ఎన్నటికి మరువకూడదన్నారు. చదువు జీవన ప్రమాణాలను మార్చేస్తోందన్నారు. కుటుంబాలకు కుటుంబాలే పేదరికం నుంచి బయటపడతాయన్నారు. నాకు సంతోషాన్ని కలిగించే కార్యక్రమాల్లో విద్యాదీవెన,వసతి కార్యక్రమాలన్నారు. విద్యార్ధులు సమస్యలుంటే 1902కి ఫోన్ చేయాలన్నారు.దుష్ట చతుష్టయం,దత్త పుత్రుడు ఎన్ని చేసినా చివరికి మంచే గెలుస్తుందన్నారు.ఈ విషయం బైబిల్ ఖురాన్ స్పష్టంగా చెబుతున్నాయన్నారు,ప్రజలంతా నిండు మనస్సుతో తనకు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థినిలు సీఎం జగన్ ఉన్నత విద్యకు అందిస్తున్న సాయం,ఇతరంగాల్లో అందిస్తున్న చేయూత పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసారు.హోంమ ంత్రి తానేటి వనిత, విద్యామంత్రి బొత్స సత్యనారాయణ,సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మెరుగు నాగార్జున,ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను,తిరువూరు ఎంఎల్ఎ రక్షణనిధి,మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్,ఎంఎల్‌సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్,ఎంఎల్ఎలు మల్లాది విష్ణువర్ధన్,మేకా వెంకట ప్రతాపఅప్పారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



కలెక్టర్ నుంచి ధృవీకరణ పత్రం అందుకుంటున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, టిడిపినేతలు

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన రాంగోపాల్‌రెడ్డికి ధృవీకరణ పత్రం అందజేత

**అనంతపురం, మార్చి 19 ప్రభాతవార్త బ్యూరో:** కడప-అనంతపురం-కర్నూలు పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను సాఫీగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం అనంతపుఏరం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో పశ్చిమ రాయలసీమ పట్టభద్ర ఎన్నికల్లో గెలిచిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి జిల్లా కలెక్టర్ ధృవీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం (కపడ-అనంతపురం-కర్నూలు) ఎన్నికల పోలింగ్ ఈ నెల 13వ తేది నిర్వహించడం జరిగిందని, ఈ నెల 16వ తేదిన గురువారం కౌంటింగ్ ప్రక్రియను మొదలు పెట్టి 18వ తేదిన శనివారం రాత్రికి పూర్తి చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ ప్రక్రియను పూర్తయిన తర్వాత వచ్చిన రిజల్ట్ షీట్‌ను జరిగిన కౌంటింగ్ ప్రక్రియపై రిపోర్టును ఇసిఐ వరకు సబ్మిట్ చేయడం జరిగిందన్నారు. ఇసిఐ వారు రిజల్ట్ డిక్లేర్ చేయడానికి పర్మిషన్ శనివారం అర్ధరాత్రి 1:30 గంటల సమయంలో ఇవ్వడం జరిగిందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల్లో టిడిపి మద్దతుతో పోటీ చేసిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి 1,09,781 ఓట్లు రాగా, 7543 ఓట్ల మెజార్టీతో గెలిచారన్నారు. భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి గెలిచినట్లు ధృవీకరణ పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో కడప-అనంతపురం-కర్నూలు పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలను పూర్తి చేసి, పోలింగ్, కౌంటింగ్ సాఫీగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యేలు బికె. పార్థసారధి, వి.ప్రభాకర్‌చౌదరి, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, టిడిపి నాయకులు ఉమా మహేశ్వరనాయుడు, పరిటాల శ్రీరామ్, ఆలం నరసనాయుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారులకు భరోసాగా నిలిచిన సిఎం జగన్

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** బ్లడ్ కాన్సర్‌తో బాధపడుతున్న ఎం రంజిత్‌కుమార్, మైస్లేనియా సింద్రోమ్(అంతుచిక్కని) వ్యాధిలోనైనా వేదశ్రీ.లాస్యప్రియలకు నేనున్నానన్న భరోసాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చారు. ఆదివారం తిరువూరు వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌ను చిన్నారులు తమ తల్లిదండ్రులతో వెంట రాగానే కలుసుకున్నారు.వారి పరిస్థితిని తెలుసుకున్న సిఎం జగన్ వారి చికిత్సకు ఎంత వ్యయం అయినప్పటికి ప్రభుత్వమే భరిస్తుందన్నారు.దాంతో పాటుగా ఆ కుటుంబాలకు తక్షణ సహాయంగా ఒక్కొ కుటుంబానికి రూ.లక్షను అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఆ మేరకు జిల్లా కలెక్టరు ఢిల్లీరావుకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు.

# ఎమ్మెల్యేల సస్పెన్షన్

≫ బయలకు పంపాలని స్పీకరు తమ్మినేనికి సూచించారు. స్పీకరంటే,బీసీ నేతలంటే గౌరవం లేని టిడిపి నేత చంద్రబాబు తన ఎంఎల్ఏలచేత సభలో గలాట సృష్టిస్తున్నాడన్నారు.ఈ పరిణామాల నడుమ టిడిపి సభ్యులు రివాజు తరహాలో స్పీకరు పోడియంను చుట్టుముట్టి ఆందోళన చేసారు.దాంతో వారిని సభను స్పీకరు ఒకరోజు పాటు సస్పెండ్ చేసారు. గణబాబు, వెలగపూడి రామకృష్ణ, అచ్చెన్నాయుడు, నిమ్మల చినరాజప్ప, ఆదిరెడ్డి భవానిలు సస్పెండైన వారిలో ఉన్నారు.

## వారం - వర్జ్యం

**20-3-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
చతుర్దశి రా.12-24; శతభిషం రా.07-13
వర్జ్యం రా.01-15 ల 02-45
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతకు చిహ్నం: పవన్

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్త ప్రతినిధి:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను స్పష్టం చేసాయని జనసేన వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు మార్గదర్శకులు పట్టభద్రులు అని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ ఫలితాలు వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి హెచ్చరికలుగా ఉన్నాయనడంలో ఎటువంటి సందేహం లేదని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. "అధికారం తలకెక్కిన వైకాంగ్రెస్ పార్టీనేతలకు పట్టభద్రులు తమ ఓటు ద్వారా కనువిప్పు కలిగించారు. సందిగ్దంలో ఉన్న వారికి ఈ ఎన్నిక ద్వారా పట్టభద్రులు దారి చూపారు. రాష్ట్రాన్ని అధోగతి పాల్జేస్తున్న తీరుకు పట్టభద్రులు తమ ఓటు ద్వారా నిరసన తెలిపారు. ఈ ఫలితాలు ప్రజల ఆలోచన ధోరణిని తెలియజేస్తున్నాయన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కుడా ఇలాంటి వ్యతిరేక ఫలితమే ఉంటుందన్నారు. ప్రజాకంటక పాలనకు వ్యతిరేకంగా ఓటు వేసిన



ప్రతి ఒక్కరిరి అభినందనలు అని పవన్ కల్యాణ్ తెలిపారు. శాసనమండలిలో 3 పట్టభద్రుల స్థానాలకు జరిగిన ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీ పరాజయం పాలైంది. ఉత్తరాంధ్ర, తూర్పు, రాయలసీమ, పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు నియోజకవర్గాల్లో తెలుగుదేశం ఘన విజయం సాధించింది.ఈ నేపథ్యంలో అధికార పార్టీపై పవన్ నిప్పులు చేరిగారు.

# 'స్కిల్ స్కాం' ఓ దొంగల ముఠా కథ

≫ పేర్కొనలేదన్నారు.లెటర్ నెంబర్, డేటా లేకుండానే నిధులు విడుదల చేసారు.చంద్రబాబు హయంలో కేవలం స్కిల్ స్కాం ద్వారానే రూ.371 కోట్లు దోపిడి జరిగిందన్నారు.ఫేక్ ఇన్వాయిస్‌లతో నగదు కాజేసారన్నారు.ఎలాంటి ఒప్పందాలు లేకుండా పలు కంపెనీలకు నిధులు మళ్లించారన్నారు.స్కిల్ స్కామ్‌పై మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ డబ్బులు కొట్టేయడంలో టిడిపి వాళ్లకు ఉన్న నిపుణత ఎవ్వరిలేదన్నారు. నిరుద్యోగులను చంద్రబాబు ప్రభుత్వం మోసం చేసిందన్నారు. చంద్రబాబు 2014లో అధికారంలోకి వచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన నెలరోజులకే ప్రతిపాదన తెచ్చారన్నారు.ప్రతిపాదన రాగానే కేబినెట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించారన్నారు. రూ.3,356 కోట్ల ప్రాజెక్టుకు చంద్రబాబు ఆమోదం తెలిపారన్నారు.ఏదైనా ప్రాజెక్టు ముందుకు వస్తే డీపీఆర్ ఇవ్వాలన్నారు. డిపిఆర్ సిమెన్స్ కంపెనీ ఇవ్వకుండా ఇతరులు డిపిఆర్ ఎలా తయారు చేస్తారన్నారు. ఒక కంపెనీకి ప్రభుత్వం రూ.3వేల కోట్లు ఖర్చు పెడుతుందా? అని ప్రశ్నించారు. ఈ స్కాంలో నిందితులు ఎవ్వరో తెల్చి త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబుదే కీలక పాత్రని ఎంఎల్ఎ కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆరోపించారు.రైతులను మోసం చేసిన ఘనుడు చంద్రబాబు అని ఎంఎల్ఎ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.రైతుల పట్ల అత్యంత చులకన భావంతో వ్యవహరించిన నీచచరిత్ర చంద్రబాబుదని ఎంఎల్ఏ జక్కంపూడి రాజా ఆరోపించారు. రైతులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చినదాని కన్నా ఎక్కువిస్తున్న ఘనత చంద్రబాబు దన్నారు.

# అంచనా వేయండి

≫సిఎం జగన్ తన కార్యాలయంలో అకాల వర్షాలపై సమీక్షను నిర్వహించారు.ఉపరితల ఆవర్తనం,ద్రోణి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.అనేక ప్రాంతాల్లో పిడుగులు, వడగళ్ళ పంటలకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. ఆది,సోమవారాల్లో కుడా తెలికపాటినుంచి ఓ మోస్తరు వర్షాలుకురిసే అవకాశం ఉందని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. మొక్కజొన్న, అరటితోటలు, మిర్చికి, ఇతర పంటాలకు నష్టం వచ్చినట్లు సిఎం అధికారులు తెలిపారు.తక్షణం రైతులను ఆదు కోవాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. వర్షాలతో పాటు పిడుగులుపడే అవకాశం ఉన్నం దున ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సిఎం ప్రజలకు తెలిపారన్నారు. సిఎం జగన్ ఆదేశాలకు అను గుణంగా అధికారులు అన్ని జిల్లాల్లో సహాయక చర్యలు చేపట్టారు.

# స్మార్ట్ మీటర్లు

≫ ఇచ్చే విద్యుత్తుకు మీటర్లు పెట్టామని తెలుగుదేశం సభ్యులు ఆరోపించడం భావ్యం కాదన్నారు.రైతులందరికి మేలు చేసేలా వారు వినియోగించిన విద్యుత్తు బిల్లులను డిబిటి ద్వారా డబ్బులు వారి ఖాతాలకు జమచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఇందు కోసం స్మార్ట్ మీటర్లు బిగించడం ద్వారా ఏ రైతుమేరకు విద్యుత్తును వినియోగిస్తున్నాడనే లెక్కలు తేల్చడం కోసమే పైలెట్ ప్రాజెక్టుగా శ్రీకాకుళం జిల్లాలో దీనిని ప్రారంభించామన్నారు.అక్కడ డీఆర్సీఏ మీటర్లు పెట్టామన్నారు.1,9,2020 జీవో నెంబరు 22 ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో 18వేల ఉచిత వ్యవసాయ కనెక్షన్లు ఉండటం వల్ల అందుబాటులో ఉన్న ఐఆర్డీఏ మీటర్లు,అనుబంధ సామాగ్రితో ఈ జిల్లలో పైలెట్ ప్రాజెక్ట్‌గా అమలు చేసామన్నారు. శ్రీకాకుళం జిల్లాలో 2021 ఆర్ధిక సంవత్సరంలో ఉచిత విద్యుత్తు కోసం వినియోగించిన విద్యుత్తు 101.5 మిలియన్ యూనిట్లు ఉంటే మీటరు ఏర్పాటు వల్ల 67.76 మిలియన్ యూనిట్లు వినియోగం జరిగినట్లు తేలిందన్నారు.

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. శత్రువులపై విజయం సాధిస్తారు.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. అన్ని వ్యవహారాల్లో విజయం.

**కర్కాటకం:** విద్యార్థులకు శుభ యోగం. ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కన్య:** రుణాలు తీరుస్తారు. సంతోషంగా గడుస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**తుల:** ఆర్థికంగా బాగుంటుంది. అన్ని పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో విజయం. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**ధనుస్సు:** శత్రుబాధలు తీరుతాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మకరం:** వాహన యోగం. ఉత్సాహంగా గడుస్తుంది. మాతృ సౌఖ్యం.

**కుంభం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మీనం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:19/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 257826
2nd Prize Rs.7000/- 40527
3rd Prize Rs.3500/-
13970 17172 30113 34940 40958
41688 64561 90373 90705 94849
4th Prize Rs.200/-
2053 2214 3641 4200 5824 7271 7326
7911 8661 8875
5th Prize Rs.100/-
1547 1691 2673 2695 5501 6339 6447
7462 7923 9138
6th Prize Rs.50/-
0050 1203 3146 4195 6392 7596 9169
0100 1420 3149 4229 6419 7890 9304
0285 1506 3171 4230 6666 7949 9333
0422 1525 3209 4668 6792 8000 9552
0541 1678 3245 4913 6832 8174 9590
0579 1960 3434 5021 6835 8308 9599
0623 2132 3461 5076 6860 8366 9607
0651 2519 3545 5242 6935 8485 9803
0704 2591 3578 5743 7139 8504 9843
0713 2668 3779 5774 7167 8519 9929
0787 2728 3853 5883 7180 8698
0824 2743 3959 5958 7304 8857
0848 2762 4088 5990 7337 9013
0962 2922 4145 6119 7447 9031
1174 3058 4171 6327 7499 9037

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 134643
2nd Prize Rs.7000/- 40204
3rd Prize Rs.3500/-
02976 15638 23137 24906 50664
86620 86999 88702 91757 99839
4th Prize Rs.200/-
0722 0901 1670 3692 3738 3836 6923
7859 9837 9964
5th Prize Rs.100/-
0082 0390 0476 2724 3707 5918 8065
8255 9143 9598
6th Prize Rs.50/-
0002 1472 3127 4399 6462 8000 9295
0031 1513 3433 4546 6653 8019 9335
0116 1580 3480 4650 6980 8117 9369
0134 1599 3481 4696 7044 8252 9470
0162 1865 3535 4697 7242 8332 9474
0368 1892 3546 4779 7426 8368 9547
0497 2045 3613 4952 7486 8384 9607
0530 2109 3639 5114 7505 8524 9748
0593 2413 3696 5221 7596 8844 9775
0596 2588 3716 5264 7608 9049 9864
0925 2617 3773 5558 7699 9175
0995 2674 3781 5627 7785 9211
1092 2680 3859 5786 7794 9227
1203 2691 4262 5968 7816 9241
1419 2968 4311 5988 7905 9246

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:19/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 796594
2nd Prize Rs.7000/- 17489
3rd Prize Rs.3500/-
03833 07139 28452 29975 32922
38596 63643 82231 83180 92502
4th Prize Rs.200/-
0177 0739 1384 2321 2675 2730 3345
4101 5481 9418
5th Prize Rs.100/-
0342 0401 1272 1921 3067 4108 4214
7959 8967 9524
6th Prize Rs.50/-
0023 1878 2915 5099 6491 7659 8671
0181 1964 3068 5504 6579 7865 8727
0340 1980 3088 5512 6711 8002 8755
0695 1986 3402 5557 6966 8076 8769
0767 2051 3436 5573 6970 8145 9297
0772 2154 3796 5645 7017 8148 9629
0800 2164 4080 5708 7030 8187 9640
0932 2235 4109 5860 7064 8188 9643
1008 2464 4113 5864 7075 8195 9690
1132 2558 4152 5943 7320 8222 9904
1315 2647 4196 5948 7343 8354
1519 2657 4340 6029 7432 8358
1641 2710 4899 6052 7507 8413
1685 2778 5069 6193 7627 8468
1761 2912 5086 6431 7657 8543

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 825567
2nd Prize Rs.7000/- 83985
3rd Prize Rs.3500/-
06118 09687 15866 35799 72863
76597 88896 91172 95168 96052
4th Prize Rs.200/-
2029 2517 2522 4995 6119 6580 6646
9116 9461 9679
5th Prize Rs.100/-
0092 0269 1508 1633 2855 3308 6706
6745 8249 9191
6th Prize Rs.50/-
0113 1524 2320 4329 6461 7687 8867
0180 1758 2443 4380 6479 7704 8989
0253 1794 2469 4831 6506 7732 9023
0266 1837 2524 4897 6557 7888 9193
0295 1954 2706 5063 6566 7912 9235
0369 1999 2806 5072 6690 7972 9470
0372 2074 3211 5232 6842 8193 9489
0464 2078 3249 5294 6874 8286 9536
0738 2108 3388 5491 6893 8470 9590
0775 2124 3754 5498 7051 8583 9895
0971 2128 4040 5515 7164 8584
1114 2159 4113 5674 7289 8598
1316 2226 4125 6073 7342 8604
1370 2247 4130 6098 7502 8793
1497 2305 4204 6455 7684 8840

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:19/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 664685
2nd Prize Rs.7000/- 77493
3rd Prize Rs.3500/-
15875 33082 39874 51190 55046
63100 66184 81610 90958 91836
4th Prize Rs.200/-
1082 1390 1692 4515 6141 6991 7199
8546 9011 9409
5th Prize Rs.100/-
0408 1060 1573 2329 2602 2744 4234
4975 6787 9370
6th Prize Rs.50/-
0043 1447 2879 3986 6344 7666 9302
0220 1572 2885 4006 6434 7715 9309
0274 1857 2952 4113 6447 7787 9347
0317 2014 3045 4281 6457 7818 9430
0378 2027 3140 4674 6620 8036 9450
0400 2055 3146 4760 6967 8056 9580
0636 2122 3150 4906 7006 8548 9766
0646 2152 3178 5170 7176 8578 9820
0773 2178 3359 5336 7181 8690 9967
0982 2232 3502 5404 7243 8736 9977
0987 2263 3503 5571 7304 8797
1009 2322 3586 5628 7419 8817
1236 2369 3633 5745 7578 8856
1326 2702 3655 5839 7599 8919
1359 2775 3689 5973 7662 9275

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 417962
2nd Prize Rs.7000/- 78060
3rd Prize Rs.3500/-
04789 15064 16608 17108 18557
28609 73966 78322 78483 91127
4th Prize Rs.200/-
0945 1708 1798 1855 1878 2364 5476
8356 9179 9852
5th Prize Rs.100/-
0044 0110 0572 3745 4617 5439 6749
8911 9471 9992
6th Prize Rs.50/-
0014 1072 2644 4280 5334 6629 8482
0059 1099 2657 4408 5491 6658 8656
0119 1124 2684 4416 5590 6906 8684
0149 1208 3054 4448 5761 6974 8688
0168 1321 3178 4573 5806 7153 8868
0306 1616 3345 4579 5861 7305 8996
0341 1653 3365 4586 5941 7336 9547
0365 1941 3609 4608 5944 7505 9802
0387 2066 3724 4755 5976 7621 9834
0417 2153 3734 4856 6070 7735 9855
0486 2157 3900 5013 6074 7854
0583 2230 3967 5085 6157 7863
0623 2449 3983 5209 6222 8179
0709 2551 4008 5280 6319 8204
0862 2560 4163 5293 6380 8479

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:19/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 639973
2nd Prize Rs.7000/- 23810
3rd Prize Rs.3500/-
00254 17332 41719 68902 71098
74476 74675 81665 90260 91005
4th Prize Rs.200/-
0232 0308 0834 1433 1688 1971 3954
5222 5227 5877
5th Prize Rs.100/-
2746 2780 3516 5196 5346 6124 7801
8840 9682 9820
6th Prize Rs.50/-
0106 1493 2170 3353 5022 7026 8699
0139 1585 2171 3713 5342 7097 8726
0196 1608 2182 3772 5519 7143 8835
0310 1649 2183 3828 5703 7181 8873
0345 1682 2189 3936 5714 7385 8943
0466 1708 2538 4141 5743 7457 9284
0560 1869 2702 4168 5751 7477 9363
0690 1876 2728 4236 5977 7676 9464
0717 1902 2832 4412 6023 7745 9617
0816 1920 3085 4618 6236 8339 9941
0880 1944 3163 4754 6260 8362
0922 1958 3196 4791 6400 8407
0962 2068 3284 4918 6519 8425
1281 2092 3294 4979 6853 8644
1322 2158 3297 4997 6995 8695

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 255648
2nd Prize Rs.7000/- 88233
3rd Prize Rs.3500/-
04043 05057 12368 35378 41333
57112 77148 88221 97509 98800
4th Prize Rs.200/-
0374 1725 1937 2511 3079 6491 6535
7122 7297 8696
5th Prize Rs.100/-
0775 2214 3451 3532 6591 6748 6793
7716 8291 8736
6th Prize Rs.50/-
0012 1053 3198 4150 5473 7092 8907
0090 1072 3228 4186 5611 7115 8961
0227 1220 3399 4200 5776 7150 9121
0258 1493 3431 4446 5845 7180 9295
0262 1648 3436 4495 5857 7191 9296
0390 1839 3487 4558 6050 7382 9432
0408 1928 3526 4684 6076 7728 9549
0450 2253 3527 4738 6227 7997 9868
0461 2349 3541 4782 6495 8032 9925
0555 2608 3679 4793 6601 8115 9995
0615 2625 3696 4842 6852 8245
0618 2687 3905 5038 6927 8387
0641 2795 3947 5118 7018 8660
0662 3025 3956 5170 7052 8708
0674 3170 4078 5434 7080 8902

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:19/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 158882
2nd Prize Rs.7000/- 78341
3rd Prize Rs.3500/-
09708 22454 32989 35513 43699
49941 51277 63510 68933 71880
4th Prize Rs.200/-
0006 0286 0910 2104 2159 2624 4041
9060 9427 9542
5th Prize Rs.100/-
1891 3823 4646 4824 6386 6691 8575
8754 8934 9356
6th Prize Rs.50/-
0020 2017 3444 4640 6054 7296 8980
0510 2025 3500 4677 6122 7367 9011
0681 2094 3508 4799 6218 7378 9071
0701 2387 3590 4933 6264 7592 9092
0735 2467 3643 5080 6299 7615 9237
0780 2474 3715 5124 6364 7656 9243
0827 2517 3958 5226 6437 7676 9397
0981 2537 3963 5234 6573 7683 9634
1279 2736 4021 5359 6880 8072 9858
1480 2902 4046 5463 6886 8075 9859
1605 3210 4072 5532 6977 8445
1662 3319 4132 5571 7080 8528
1816 3323 4292 5720 7148 8602
1856 3379 4445 5900 7193 8621
1995 3417 4551 5927 7233 8891

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 442596
2nd Prize Rs.7000/- 32869
3rd Prize Rs.3500/-
06690 07805 27901 34589 36723
40321 50771 86694 87709 89000
4th Prize Rs.200/-
0183 0497 0785 1301 2715 4541 4772
5674 8250 8751
5th Prize Rs.100/-
2951 5423 5537 5885 6051 6118 9192
9361 9587 9701
6th Prize Rs.50/-
0059 1187 2815 4265 5569 7107 8084
0131 1195 2820 4306 5623 7248 8462
0140 1324 2828 4360 5629 7440 8662
0174 1394 2835 4371 5668 7441 8740
0221 1472 2848 4689 5808 7504 8884
0263 1485 2855 4722 6107 7511 9444
0294 1597 3433 4730 6361 7560 9546
0391 1943 3632 4758 6663 7586 9574
0577 1974 3653 4798 6838 7612 9811
0620 2014 3803 4818 6839 7725 9830
0687 2308 3955 4823 6895 7795
0869 2407 4004 4854 6979 7859
0941 2408 4095 5000 7005 7889
1088 2584 4113 5228 7079 7971
1167 2648 4228 5475 7083 8023

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:19/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 315928
2nd Prize Rs.7000/- 49576
3rd Prize Rs.3500/-
14745 14883 24719 29546 34862
43947 51723 74537 83096 94631
4th Prize Rs.200/-
2738 3248 3256 3889 4362 5933 6973
7351 8176 8526
5th Prize Rs.100/-
0680 1336 4030 6389 6831 7378 8123
9139 9421 9664
6th Prize Rs.50/-
0101 1200 2522 3828 6263 7790 8852
0233 1267 2663 3833 6364 7890 8876
0275 1404 2783 3975 6579 7945 8941
0331 1647 2849 3988 6732 7985 8987
0470 1843 2875 4049 6805 8183 9129
0566 1882 3158 4187 6997 8280 9298
0575 1895 3273 4519 7131 8402 9411
0639 1940 3281 4820 7158 8660 9709
0673 2093 3408 4936 7246 8667 9772
0937 2193 3567 5006 7484 8688 9935
1004 2234 3578 5311 7566 8751
1092 2242 3610 5413 7642 8762
1101 2295 3617 5859 7675 8798
1147 2418 3688 5977 7696 8802
1183 2467 3703 6197 7763 8822

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 982874
2nd Prize Rs.7000/- 62945
3rd Prize Rs.3500/-
13670 24789 25963 32457 35631
46755 46942 75279 78578 90642
4th Prize Rs.200/-
0245 0441 0950 1070 1902 4821 6246
6828 8347 8920
5th Prize Rs.100/-
1366 2180 4626 5423 7159 7330 8054
9009 9572 9935
6th Prize Rs.50/-
0094 1900 3562 4835 6123 7838 9522
0099 2091 3661 4840 6140 7865 9547
0363 2313 3770 4856 6293 7876 9650
0426 2561 3969 5049 6484 7964 9716
0475 2617 4045 5066 6583 8025 9720
0579 2630 4121 5104 6617 8048 9733
0878 2745 4134 5258 6880 8618 9842
0908 2769 4228 5479 6938 8655 9892
0977 2854 4312 5632 7024 8709 9911
1066 2886 4463 5669 7111 8901 9979
1320 3117 4502 5689 7191 8999
1548 3186 4553 5828 7355 9130
1735 3196 4579 5883 7454 9201
1779 3307 4780 5932 7524 9267
1790 3495 4792 6071 7642 9347

# అకాల వర్షం.. అపార నష్టం



ఈదురుగాలులకు నేలకూలిన నిమ్మతోటలను పరిశీలిస్తున్న ఎంఎల్ఏ తనయ బియ్యపుపవిత్రారెడ్డి

## చేతికొచ్చిన పంట నేల పాలు: రైతులు కన్నీటి పాలు

### నేలకొరిగినచెట్లు, రాకపోకలకు అంతరాయం

**శ్రీకాళహస్తి,మార్చి 19 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తినియోజకవర్గం అకాల వర్షాలతో అతలాకుతలమైంది.ఆకాల వర్షాలు ఈ ప్రాంతంలో ఆపార నష్టం కల్గించగా అన్నదాతలకు కష్టం మిగిల్చింది.చేతికొచ్చిన పంటలు నేల పాలు కాగా రైతులు కన్నీటి పర్యంతమౌతున్నారు. ఇక రహదారిపై చెట్లు నేలకొరగగా రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గింది. రెండు రోజులుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం జనాన్ని భయభ్రాంతుల్ని చేస్తుంది. ఆదివారం మధ్యాహ్నాం కుండపోత వర్షంతో జన జీవనం స్థంభించింది. ఆకాలంలో కూడా ఇదేమివర్షం అని వృద్దులు వాపోతున్నారు.ఆదివారం ఉదయం శనివారం కురిసిన వర్షాన్ని ఏర్పేడులో 109మి.మీల వర్షం కురిసినట్లు నమోదైంది. ఆదివారం ఉదయం నుంచి తెరపలు తెరపలుగా వర్షం కురుస్తూనే ఉంది. ఇక రేణిగుంటలో 49 మి.మిలు, తొట్టంబేడులో 32.6 మి.మీలు, శ్రీకాళహస్తిలో 32.8 మి.మీల వర్షపాతం నమోదు కాగా ఆదివారం ఉదయం నుంచి భారీ ఎత్తున కురుస్తుంది.

వరదయ్యపాళెంలో 98.4 మి.మీల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు వివరించారు. ఆదివారం మధ్యాహ్నాం కుండపోతగా వర్షం కురిసింది. దాంతో వీధులు ఏరులై పారాయి. ఇక కాలువలు ఉప్పొంగి సాగాయి. ఇళ్లలోకి నీళ్ల చేరాయి. మున్సిపల్ కాలువలు శుభ్రమయ్యాయి.

**పంటలు నేల పాలు:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్థంభించింది. భారీ ఎత్తున పంటలు నష్టమయ్యాయి. జంతు నష్టం జరిగింది. విపరీతమైన గాలులతో ఉరుములు మెరుపులతో జనం భయభ్రాంతులౌతున్నారు. శ్రీకాళహస్తి తహాశీల్దార్ జరీనా రెండు రోజులుగా గ్రామాల్లో పర్యటించి పరిస్థితి సమీక్షిస్తున్నారు. శ్రీకాళహస్తి మండలంలో సుమారు వెయ్యిఎకరాల వరి పంట దెబ్బతిన్నదని ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలిసిందన్నారు.కాగా 13ఇళ్లు నేలకొరిగాయని 20 పశువులు, గొర్రెలు, బర్రెలు మృత్యువాతపడ్డాయని వివరించారు. 20 ఎకరాల్లో నిమ్మతోటలు, చీని తోటలు దెబ్బతిన్నా యని ఆమె వివరించారు. తొట్టంబేడు మండలంలో ఆరు గ్రామాల్లో చేతికొచ్చిన వరి పంట నేలకొరి గిందని సుమారు 500 ఎకరాల వరి గింజలు రాలిపోయాయని వివరించారు. కాగా 100 ఎకరాల వేరుశెనగ పంట దెబ్బతిన్నట్లు తెలిపారు. సాధారణంగా మార్చి మాసంలో వర్షం కురవటం అరుదు. అలాంటిది ఈ ఏడాది పంటలు చేతికొచ్చే సమయంలో గాలివాన, ఉరుములు మెరుపులు, వడగండ్లలో కూడినవాన నష్టంమిగిల్చింది. శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాలు ధాన్యాగారాలుగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో సుమారు32వేల హెక్టార్లలో వరి పంటను పండించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో అక్టోబర్ నవంబర్ నెలల్లో వర్షాలు సమృద్ధిగా కురవటంతో పంటలు వేయలేదు. ఆలస్యంగా సంక్రాంతి పండగ ముందు వరి పంటను వేసారు. మార్చి మాసంలో వరి పంట కోత దశకు వచ్చింది. నియోజకవర్గంలోని పలు పల్లెల్లో 'వరి కోతలు' జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కూలీల కొరతతో యంత్రాలతో కోతలుసాగిస్తున్నారు. కోసిన వరి పంట పంట పొల్లాలోనే ఉండగా హెచ్చుశాతం పంట పొలాలమీదనే ఉంది.

**ఉరుములు మెరుపులు,వడగండ్లు:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో శనివారం మధ్యాహ్నాం నుంచి ఆకస్మికంగా ఉరుములు మెరుపులు చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తి మండలంలోని పడమటి పల్లెల్లో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఇక్కడ వరి పంట చేతికొచ్చింది. అయితే వడగండ్ల వానతో గింజలు రాలిపోతాయని రైతులు గిజ గిజ లాడుతున్నారు.ఇక గాలితో రోడ్డుకడ్డంగా చెట్లు నేల వాలాయి. దాంతో ఏర్పేడు-వెంకటగిరిల మధ్య రాకపోకలకు అంతరాయం కల్గింది. ఈ ఏడాది లాభాలు సంపాదించుకోవచ్చునని మామిడి పూతను చూసి ఆనందపడిన మామిడి రైతులు, వ్యాపారులకు నిరాశమిగిలింది. అయితే ఆకాలవర్షాలతో నష్టపోయిన మామిడి వ్యాపారుల తిప్పలు వర్ణనాతీతం. ఆదివారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి మండలంలో ఏర్పడ్డ నష్టాలను పరిశీలించారు.

**మామిడి,నిమ్మ రైతుల ఆందోళన:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పడమటి గ్రామాల్లో విస్తరంగా నిమ్మ,చీని తోటలను పెంచుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న గాలి వానకు నిమ్మ తోటలు కొమ్మలు విరిగి పంట నష్టం జరిగింది. ఇక మామిడి తోటల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. మార్చి మొదటి వారంలో పూతలను చూసి సంబర పడ్డ వ్యాపారుల ఆకాల వర్షం నడ్డి విరిచింది.మామిడి కాయలు గుట్టలు గుట్టలుగా రాలిపోయాయి.దాంతో ఈ సారి నష్టాలు తప్పవేమో అని వాపోతున్నారు.



డాక్టర్ దేవులపల్లి పద్మజకు కర్ణాటక తెలుగురచయితల సమాఖ్య 'ఉగాది జాతీయ సాహిత్య పురస్కారం' అందజేస్తున్న దృశ్యం

## డాక్టర్ దేవులపల్లి పద్మజకు ఉగాది జాతీయ సాహిత్య పురస్కారం

**విజయవాడ,మార్చి 19,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రఖ్యాత రచయిత్రి,సాహితీ,విద్యావేత్త డాక్టర్ దేవులపల్లి పద్మజకు కర్ణాటక తెలుగురచయితల సమాఖ్య "ఉగాది జాతీయ సాహిత్య పురస్కారం-2023"ను అందజేసారు. బెంగుళూరులోని కర్ణాటక తెలుగురచయితల సమాఖ్య ఆదివారం ఇండో ఏషియన్ అకాడమీ విద్యాసంస్థలు, డీఆర్ అకాడమీ వేదికా శోభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవులపల్లి పద్మజ సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ ద్వారా ఉగాది పురస్కారాన్ని ప్రధానం చేసారు. తెలుగు సాహిత్యానికి విశేషసేవలు చేసిన డాక్టర్ దేవులపల్లి పద్మజను గుర్తించిన కర్ణాటక తెలుగురచయితల సమాఖ్య ఆమె ఈ అరుదైన గౌరవం అందజేసింది.కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య చైర్మన్ డాక్టర్ మల్యాధి, కార్యదరి,అధ్యక్షులు,కుటుంబసభ్యులు విన్‌కమాండర్ సత్యకుమార్, శ్రీనివాసరావు, భాస్కరరామశర్మలు డాక్టర్ పద్మజకు అభినందనలు తెలిపారు.అవార్డు గ్రహీత పద్మజ విశాఖపట్టణం కేంద్రంగా తన సాహిత్యసేవలు అందిస్తున్నారు. తనకు అవార్డులు అందించిన నిర్వాహకులు కళ్లే శాస్త్రి, మల్యాది,సంజీవ్‌లకు పద్మజ కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకన్న సేవలో జస్టిస్ మన్మధరావు



**తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ మన్మధరావు దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆలయంలోనికి చేరుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విద్యుత్‌షాక్‌కు గురై గజరాజు మృత్యువాత

**కుప్పం, మార్చి 19 ప్రభాతవార్త:** హై టెన్షన్ విద్యుత్ తీగలు తగిలి ఓ గజరాజు మృతి చెందిన సంఘటన కుప్పంకు సుమారు 80 కి.మీ.ల దూరంలోని తమిళనాడు రాష్ట్రం ధర్మపురి జిల్లా కంబై నల్లూరు గ్రామంలో చోటు చేసుకుంది. గత పదిహేను రోజుల్లోనే ఈ జిల్లాలో నాలుగు ఏనుగులు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందడం గమనార్హం. కంబై నల్లూరువద్ద పంట పొలాల్లో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు అటుగా వెళ్తున్న ఏనుగుకు ఒక్కసారిగా తగలడంతో ఏనుగు కుప్పకూలింది. ధర్మపురి జిల్లా డిఎఫ్ఓ అప్పలనాయుడు మాట్లాడుతూ ఎనిమిది నెలల క్రితం కర్ణాటకలోని హాసన్ అటవీ ప్రాంతంలో ఉన్న ఈ ఏనుగు అక్కడ పంటలను ధ్వంసం చేస్తుండడంతో కర్ణాటక వైపు తరలించారన్నారు. అయితే గత కొన్ని రోజులుగా మృతి చెందిన ఏనుగు ధర్మపురి జిల్లా పిక్కిలి గ్రామ సమీపంలో తిరుగుతూ పంటలను ధ్వంసం చేసేదని దీంతో రైతులు తీవ్ర ఆవేదనకు లోనై ఏనుగు బారినుంచి పంటలను రక్షించాలని కోరడం జరిగిందని మరో అటవీ అధికారి పేర్కొన్నారు. ఈ ఏనుగును అటవీ ప్రాంతంలో దారి మళ్లించేందుకు ప్రయత్నాలు చేయగా కారిమంగళం ప్రాంతం గుండా కంబై నల్లూరు ప్రాంతానికి చేరుకుందన్నారు. అక్కడ పంట పొలాల వద్ద విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాత పడింది.

## సహకార వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రణాళికలు

### రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**సచివాలయం. మార్చి 19. ప్రభాతవార్త:** సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వెలగపూడి సచివాలయం రెండో బ్లాక్ సమావేశ మందిరం నందు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్ర సహకార బ్యాంకుల పర్సనల్ ఇన్చార్జీలతో సమావేశమై సహకార రంగంపై మంత్రి కాకాణి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అప్కాబ్, డిసిసిబి బాొక్కులకు ఒకే సర్వీసు రూల్స్ వర్తించేలా రాష్ట్ర స్థాయిలో ఒక పాలసీని రూపొందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోపరేటివ్ బ్యాంకులు రైతులకు అన్ని విధాలుగా అండంగా ఉండాలన్నారు. రైతులకు రుణాలను ఇవ్వడంలో మొదటి ప్రాదాన్యతను ఇస్తూ బహిరంగ మార్కెట్‌లో ఇతర ఆర్థిక లావాదేవీలను నిర్వహించుకోవచ్చునన్నారు. వాణిజ్య బ్యాంకులకు దీటుగా కోపరేటివ్ బ్యాంకులను ప్రత్యేక బ్రాండింగ్‌తో ఆధునీకరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఖాతాదారులను, డిపాజిట్లను పెంచుకోవడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులు రుణాలను పొందేందుకు, తిరిగి చెల్లించేందుకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అప్కాబ్, సెంట్రల్ బ్యాంకులు బాగా పనిచేస్తున్నాయని, అదే స్థాయిలో పరపతి సంఘాలు కూడా పని చేయడానికి కృషి చేయాలని మంత్రి కాకాణి కోరారు. ఈ సమావేశంలో అప్కాబ్ ఛైర్మన్ శ్రీమతి ఎం.ఝాన్సీ రాణి, అప్కాబ్ ఎండి డాక్టర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, వివిధ జిల్లాల డిసిసిబి ఛైర్మన్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## రేపు మల్లెతీగ, నవ్యాంధ్ర రచయితల సంఘం ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

**విజయవాడ,మార్చి 19,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ తెలుగు సాహిత్య,సాంస్కృతిక సంస్థ,నవ్యాంధ్ర రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా ఉగాది సంబరాలు జరుగుతున్నాయి. సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా పలువురు ప్రముఖులకు ఉగాది పురస్కారాలు అందిస్తారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, మల్లెతీగ నిర్వాహకులు కలిమిశ్రీ ఆధివారం ఈ విషయం వెల్లడించారు.అమూల్యచందు,సరికొండ నరసింహరాజు, శిఖా ఆకాష్, రామరాజు శ్రీలక్ష్మి శ్రీనివాస్, గానుగపెంట హనుమంతరావు, మందరపు హైమవతి, విజయకుమార్ తదితరులకు ఉగాది పురస్కారాలు అందజేస్తారు.కవి సమ్మేళనంలో దాకరపు బాబురావు,రేపాక రఘునందన్, కంఠబంగ్రాజు, అనిల్‌డ్యాని,మంజు యనమదల, కోసూరి రవికుమార్, వైష్ణవశ్రీ, కె.ఆంజనేయ కుమార్, తంగిరాల సోనీ, విజయగోలి, పి,రామ్మోహన్ ప్రసాద్, పోగుల విజయశ్రీ, బండికల్లు జమదగ్నితోసహా 40 మంది కవులు పాల్గొంటారు. ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరి రావు ఈ కార్యక్రమంలో కీలకోపన్యాసంతో పాటుగా సరికొండ నరసింహరాజు రచించిన" వర్ణాలు లేని వాక్యాలు" ఆవిష్కరిస్తున్నారు.విరసం అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ, సాహిత్య విమర్శకులు జి,లక్ష్మీ నర్సయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ టి.జమలాపూర్ణమ్మ, ఏపీ అధికార భాషా కమీషన్ సభ్యులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, ఎక్స్‌రే వ్యవస్థాపకులు కొల్లూరి తదితరులు ఉపన్యాసిస్తారు.

## అనకాపల్లి జిల్లాలో పిడుగుపాటుకు వ్యక్తి మృతి



సతీష్ (ఫైల్)

**రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త:** శనివారం కురిసిన భారీ వర్షంతో బాటు పిడుగుపాటుకు అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఎల్లవరం గ్రామంలో గొర్రెలను మేపుతున్న అల్లూరి జిల్లా రంప చోడవరం డివిజన్ రాజ వొమ్మంగి మండలం వట్టిగడ్డ గ్రామానికి చెందిన పల్లి సతీష్ అనే యువకుడు చనిపోయాడు. మృతదేహాన్ని వట్టిగడ్డ తీసుకుని వచ్చారు. అంత్యక్రియలు వట్టిగడ్డలో ఆదివారం జరిగాయి. వట్టిగడ్డ గ్రామానికి చెందిన పల్లి నూకరాజు, సత్యవతి దంపతులకు సతీష్ రెండోసంతానం. గొర్రెలను మేపుకుంటూ అమ్మమ్మ ఊరైన ఎల్లవరం వెళ్లగా అక్కడ జరిగిన ఘటన చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. సతీష్ కుటుంబాన్ని సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, ఉపసర్పంచ్ పల్లి వెంకట రమణ, పెద్ద పల్లి గజ్జాలు పరామర్శించి సంతాపం తెలిపారు.

## డిక్లరేషన్‌పై చర్చ జరగాలన్న ప్రతిపక్ష సభ్యులు

### తిరస్కరించిన మండలి ఛైర్మన్, కొనసాగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమం

**సచివాలయం, మార్చి19, ప్రభాతవార్త:** శాసనమండలి 42వ సమావేశంలో 5వ రోజున శనివారం ఉదయం 10 గంటలకు ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అధ్యక్షతన ప్రారంభం కాగానే ఎమ్మెల్సీ ఎన్నికల డిక్లరేషన్ అందించడంలో చేస్తున్న జాప్యంపై సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించి ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని ఆదేశించారు. ప్రతిపక్ష సభ్యులందరూ ఒక్కసారి వారి స్థానాల నుంచి లేచీ ఛైర్మన్ పోడియం వద్ద నిలబడి ఎన్నిక డిక్లరేషన్ ఫామ్ అందించాలని కోరుతూ నినాదాలు చేశారు. విషయం ఎలక్షన్ కమిషన్ పరిధిలో అంశమని మండలిలో చర్చించే విషయం కాదని చెప్పారు. అయినా ప్రతిపక్ష సభ్యులు వినకుండా డిక్లరేషన్ ఇవ్వకుండా తాత్సారం చేస్తున్న అనంతపురం కలెక్టర్, ఎస్పీలను సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. ఇలా నినాదాలు చేసి సభ కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం ప్రజాస్వామ్యం కాదని సభ్యులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో గెలిచినా డిక్లరేషన్ ఫామ్ ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యమా.. ప్రజలకు సంబంధించి ఏ సమస్యపైనా సరే ఈ సభలో చర్చించేందుకు అవకాశం ఉందని.. ఎన్నిక డిక్లరేషన్ ఫామ్ అందించే విషయంలో చర్చకు సభ్యులను అనుమతించాలని పీడీఎఫ్ సభ్యులు అడిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమయంలో ప్రజాస్వామికంగా ఎన్నికైన సభ్యులకు డిక్లరేషన్ ఫామ్ ఇవ్వకపోవడం అప్రజాస్వామికం అని వెంటనే ఈ విషయంపై చర్చకు అనుమతించాలని యనవల రామకృష్ణుడు కోరారు. ఈ సమయంలోనే కుటుంబ వైద్యుడు పథకం అమలుపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి విడుదల రజనీ సమాధానం ఇచ్చారు. తరువాత కడప ఉక్కు కర్మాగారం కోసం సేకరించిన భూమి, అందులో ప్రభుత్వ ప్రైవేటు పట్టా భూములు, రైతులకు ఇచ్చిన పరిహారంపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి గుడివాడ అమర్నాథ్ సమాధానమిచ్చారు.

## తంగిరాల సోనీకి ఉగాది పురస్కారం



తంగిరాల సోనీకి ఉగాది పురస్కారం అందిస్తున్న పాపినేని శివశంకర్

**విజయవాడ.మార్చి 19,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి సాహితీ మిత్రులు(గుంటూరు) ఆధ్వర్యంలో శోభకృత్ నామ ఉగాది పురస్కారాలు ఆదివారం గుంటూరులో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన కవి,సాహితీ విమర్శకుడు, బహుజన రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తంగిరాల సోనీకి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్ అవార్డు ప్రధానం చేసారు.తంగిరాల నవీన్ సోనీ కలం పేరుతో మంచికవిగా గుర్తింపును పొందారు. సోనికి అవార్డును అందజేసిన సందర్భంలో ప్రఖ్యాత రచయిత రావి రంగారావు, కవులు శిఖా ఆకాష్, సరికొండ నరసింహరాజు, గోలిమధు, జమదగ్ని తదితరులు అభినందించారు.

## ప్రజలకు మంచి జరగాలని వేడుకున్నా

### రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ విక్టర్‌ప్రసాద్



**తిరుమల, మార్చి 19ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్రప్రజలకు అంతా మంచి జరగాలని ప్రార్థించినట్లు రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ విక్టర్‌ప్రసాద్ తెలిపారు. వెంకన్న దర్శనం టిటిడి మంచి ఏర్పాట్లు చేసిందన్నారు. ఆదివారం ఉదయం అనుచరులతో కలసి ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలోశ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## చంద్రబాబు సిఎం అయ్యేవరకు జైత్రయాత్ర!



### రాష్ట్రంలో మార్పుకి ప్రజలు నాంది పలికారు

### టిడిపి తూర్పురాయలసీమ ఎమ్మెల్సీ శ్రీకాంత్

**తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు నిరంకుశ వైసిపి ప్రభుత్వ పాలనతో విసిగిపోయారని, పలు రకాల వేధింపులతో ఇబ్బందులు పడుతున్నారని టిడిపి తూర్పురాయలసీమ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులివెందులతో సహా అన్ని నియోజకవర్గాలలో పట్టభద్రులు వైసిపికి వ్యతిరేకంగా ఓటు వేశారన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతకు ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఈ రాష్ట్రానికి మళ్ళీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని ఎమ్మెల్సీ శ్రీకాంత్ జోస్యం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు మార్పుకి నాంది పలికారని, ఎమ్మెల్సీ ఎన్నికల విజయంతో టిడిపి జైత్రయాత్ర ప్రారంభమైందని ఆయన ఉద్ఘాటించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యేవరకు ఈ జైత్రయాత్ర కొనసాగుతుందన్నారు. వైసిపితో సహా అన్నిపార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికలను సెమిఫైనల్స్‌గాపేర్కొన్నాయని, సెమిఫైనల్స్‌లో విజయం సాధించిన టిడిపి... ఫైనల్స్‌లో కూడా విజయం సాధిస్తుందన్నారు. చిత్తూరు-ప్రకాశం-నెల్లూరుజిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కంచర్ల శ్రీకాంత్ గెలిచిన తరువాత తొలిసారిగా ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌ఛాంబర్ అధ్యక్షుడు యలమంచిలి బాబూరాజేంద్ర ప్రసాద్‌తో కలసి ఎమ్మెల్సీ శ్రీకాంత్ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఆదివారం సాయంత్రం తిరుపతినగరంలో నాలుక్కాళ్ళమండపం వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,టిడిపి పార్టీ నాయకులు,ఇన్‌ఛార్జులతో కలసి భారీ విజయయాత్ర చేపట్టారు.


**డైరెక్టరేట్ జనరల్ రీసెటిల్‌మెంట్**
**రక్షణ మంత్రిత్వశాఖ**
**ఉద్యోగాలు కావలసిన వారిని, ఉద్యోగాలు ఇచ్చేవారిని కలిపి ఒకే వేదికపైకి తెస్తోంది.**

హైదరాబాద్ వద్ద
**DGR యొక్క మాజీ సైనికులకు ఉద్యోగ ప్రదర్శన**
మాజీ సైనికోద్యోగులకు ఉద్యోగాలకు రెండవ ఇన్నింగ్స్ కొరకు

*28 మార్చి 2023న STN స్పోర్ట్స్ గ్రౌండ్స్, AFS హకీంపేట, రిసాలాబజార్, బొల్లారం, సికింద్రాబాద్, తెలంగాణ-500014*
సమయం: ఉ॥08.00 గం॥ ఆపైన

**సమావేశ స్థలం వద్ద మాజీ సైనికోద్యోగులు అందరికీ రిజిస్ట్రేషన్ చేయబడుతుంది.**

- తెచ్చుకోవలసిన డాక్యుమెంట్లు: ESMలు, ESMI కార్డు మరియు తాజా CV/ బయోడేటా యొక్క అయిదు కాపీలు, ఫోటోగ్రాఫ్‌తో సహా తెచ్చుకోవాలి.
- ESM కు డ్రెస్: ఓపెన్ కాలర్/మఫ్టీ
- ముందుగా వచ్చినవారికి ముందు సేవ అందించే బేసిస్‌పై ఎంట్రీ

| ESM ఉద్యోగ అన్వేషకులకు ప్రయోజనాలు |
| --- |
| పలు రకాల ఉద్యోగ అవకాశాలకు ఖరీదు లేకుండా ఉచిత సౌలభ్యం |
| కష్ట క్లిష్టత లేని నియామకాల విధానం |
| టాప్ PSUలు/ కార్పొరేట్‌ల రిక్రూటర్‌లతో అనుసంధానం. |

తదుపరి సందేహాలు మరియు సహాయానికి దయచేసి
జాయింట్ డైరెక్టర్ (SE &CI) డైరక్టరేట్ జనరల్ రీసెటిల్‌మెంట్
వెస్ట్ బ్లాక్ VI, ఆర్.కె.పురం, న్యూఢిల్లీ-110066
ఇ.మెయిల్:seopadgr@desw.gov.in
టెలిఫోన్: +91 1120862542 వెబ్‌సైట్:http://www.dgrindia.gov.in సంప్రదించండి.
CBC-10401/11/0002/2223

వార్త

చాలా మందికి పొగడటం అంటే తెలుసు కాని ప్రశంసించడం మాత్రం తెలియదు.

-వెండెల్ ఫిలిప్స్

# మెక్‌మోహన్‌రేఖకు అమెరికా మద్దతు!

సరిహద్దుల్లోకి విస్తరించడం, సైన్యాన్ని చొరబాట్లకు పంపించి అక్కడ తిష్టవేసి చివరకు అది మా భూభాగమేనని చెప్పడం చైనాకు వెన్నతో పెట్టిన విద్య అని ప్రత్యేకించి చెప్ప నవసరంలేదు. ఇటు భారత్‌పైన, తైవాన్‌పైన అయినా, అటు నేపాల్ భూభాగంలో అయినా చైనా వైఖరి ఇదే గోచరిస్తోంది. మరోవైపు ఇతర చిన్నదేశాలను సరిహద్దుల్లోని పెద్దదేశాలపైకి ఉసిగొల్పి ప్రాంతాలు తమవిగా చెప్పుకునే స్థితికి తెచ్చి, ప్రాంతీయ సరిహద్దు తగాదాలను పెంచి పబ్బం గడుపుకోవడం కూడా చైనాకు పరిపాటిగా మారింది. అందువల్లనే ఇపుడు ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడును కట్టడిచేసేందుకు అమెరికా, బ్రిటన్, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు భారత్‌కు మద్దతుగా నిలుస్తున్నాయి. అన్నింటా ఇపుడు సిక్కిం, లడక్ ప్రాంతాల్లో చొరబాట్లను ప్రోత్సహించిన చైనా భూటాన్ ఎప్పటికీ చైనా అంతర్భాగమేనన్న వాదనతో మరింత ముందుకు దూకుడు చూపిస్తోంది. గతంలో డోక్లాం ట్రైజంక్షన్ వద్ద ఏర్పడిన 71 రోజుల ప్రతిష్టంభన ఇప్పటికీ గుర్తుండే ఉంటుంది. భారత సైనిక దళాలు నిర్విఘ్నంగా పోరాడి చైనా దళాలను తిప్పికొట్టాయి. అలాగే తూర్పు లడక్ ప్రాంతంలో ఏర్పడిన ఘర్షణల్లో భారత్‌వైపు నుంచి సైనికులు,కొందరు అధికారులు సైతంప్రాణత్యాగంచేసారు. అక్కడినుంచి కూడా క్రమేపీ విస్తరించాలనిచూసిన చైనా దూకుడుకు భారత సైన్యం బ్రేకులు వేసింది. ఇపుడు కొత్తగా అరుణాచల్‌ప్రదేశ్ వైపు దృష్టిపెట్టింది. అరుణాచల్ ప్రదేశ్ తమ దేశ అంతర్భాగం అని వాదిస్తూ టిబెట్‌లోని ప్రాంతం అంటూ వాదనలు వినిపిస్తోంది. ఆరువేల కిలోమీటర్ల సరిహద్దు విస్తరించిన ఈశాన్య భారత్‌వైపు దృష్టి పెట్టిన చైనా ఇపుడు ప్రత్యేకించి అరుణాచల్‌పైనే ఫోకస్ పెట్టిందనడంలో సందేహంలేదు. ఇప్పటికే పలు పర్యాయాలు చైనా సైనికులు సరిహద్దును అతిక్రమించి భారత్ వైపు ప్రవేశించడం స్థానికులు గమనించి సైన్యానికి సంకేతాలు పంపించడంతో వారి ఆటలు కట్టడిచేయడం వంటి సంఘటనలు పలు పర్యాయాలు చోటుచేసుకున్నాయి. తన పరిధిని దాటి వచ్చిన చైనా దేశీయుడిని అత్యంత గౌరవభావంతో తిరిగి వెనక్కి అప్పగించిన ఘనత కూడా భారత సైన్యానిదే. అయినా కూడా అరుణాచల్‌ప్రదేశ్‌ను కబళించేందుకు ఎప్పటినుంచో కన్నేసిన చైనాను భారత్ ఓ కంట గమనిస్తూనే ఉంది. సరిహద్దులు నిర్ణయం కాకపోవడం, వివాదాన్ని ఆలాగే కొనసాగించి భూభాగాలను ఆక్రమించాలని చూస్తున్న చైనా ఎత్తుగడలను అమెరికా సైతం వ్యతిరేకించింది. మెక్‌మోహన్‌రేఖను చైనా భారత్ మధ్య అంతర్జాతీయ సరిహద్దుగా గుర్తిస్తున్నట్లు ప్రకటించింది. సెనేట్‌లో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సైతం ఆమోదించింది. ఇండోపసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛకు చైనా ముప్పు ఎదురవుతున్నందున మా మిత్రదేశాలు అందులోనూ భారత్‌లాంటి దేశాలతో స్నేహబంధం మరింతగా కొనసాగుతుందని సెనేట్‌లో సభ్యులుసైతం ప్రకటించడం భారత్‌కు కొండంత అండగా నిలిచినట్లయింది. అంతేకాకుండా సరిహద్దుల్లో చైనా దూకుడును కట్టడి చేసేందుకు భారత్ అనుసరిస్తున్న రక్షణ మార్గాలనుకూడా అమెరికా సెనేట్ ప్రశంసించింది. ప్రత్యేకించి అరుణాచల్ వైపు సరిహద్దును మార్చేందుకు చైనా దురాక్రమణలకు పాల్పడుతున్నదనే చెప్పాలి. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగంగానే గుర్తిస్తామని అమెరికా ప్రకటించింది. ఇటీవలి ఆరేళ్లలో వాస్తవాధీనరేఖ వెంబడి తూర్పు సెక్టార్‌లో జరిగిన అతిపెద్ద ఘర్షణ చోటుచేసుకున్న తర్వాత ఈ తీర్మానం వచ్చింది. భారత్, చైనాలమధ్య ఈశాన్య ప్రాంతంలో మెక్‌మోహన్‌రేఖను అంతర్జాతీయ సరిహద్దుగానే గుర్తించాలని చేసిన భారత్‌ప్రయత్నాలకు ఎట్టకేలకు అమెరికా సైతం ఆమోదం తెలిపింది. అరుణాచల్ తమదేనన్న చైనా వాదనను కూడా అమెరికా సెనేట్ వ్యతిరేకించింది. సామ్రాజ్యవిస్తరణ కాంక్షలో భాగంగానే అరుణాచల్‌ను తమదిగా పేర్కొంటోందని సెనేట్ విమర్శిస్తూ ఈ రాష్ట్రం భారత్‌లో అంతర్భాగమని, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాకు చెందినది కాదని సెనేట్ తీర్మానాన్ని ఆమోదించడం చూస్తే చైనా భారత్‌వైపు సరిహద్దుల్లో ఆక్రమణలకు పాల్పడుతున్నదని రుజువు చేసినట్లయింది. వాస్తవాధీన రేఖవెంబడి యధాతథస్థితిని మార్చేందుకు అరుణాచల్ ప్రదేశ్, భూటాన్‌లలో చైనా సైనికబలగాలను ఉపయోగిస్తోంది. వివాదాస్పద ప్రాంతాల్లో గ్రామాల నిర్మాణం, నగరాలకోసం మాండరిన్ భాషపేర్లతో మ్యాప్‌లను ప్రచురించడం వంటి కవ్వింపు చర్యలకు చైనా పాల్పడుతున్నది. సరిహద్దుల్లో భద్రతా బెదిరింపులకు దిగుతున్న చైనా దూకుడును కట్టడిచేసేందుకు భారత్ ఈప్రాంతంలో చేపట్టిన రక్షణ చర్యలను సెనేట్ కూడా శ్లాఘించింది. అంతేకాకుండా సరిహద్దుభద్రతకు అవసరమైన అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని కూడా అమెరికా చట్టసభలపరంగా స్పష్టంచేసింది. తైవాన్‌పై సైనిక చర్య తప్పదంటూ హెచ్చరికలు జారీచేసిన చైనాకు గట్టిగానే అమెరికా జవాబు చెప్పింది. తైవాన్‌పై సైనిక చర్య అంటూ జరిగితే అమెరికా అన్నివిధాలా ఆదేశానికి మద్దతుగా నిలుస్తుందని కూడా స్పష్టంచేసింది. దక్షిణ చైనా సముద్ర జలాల పరంగా కూడా చైనా ఇప్పటికీ దూకుడుగానే వ్యవహరిస్తోంది. అక్కడి జలసంధిని మూసివేయాలని కూడా నిర్ణయించింది. దీనివల్ల వందలకోట్ల డాలర్ల జల రవాణాను స్తంభింపచేసి ఆప్రాంతంపై పట్టుసాధించాలన్నది డ్రాగన్ వ్యూహం అని అగ్రరాజ్యాలు గుర్తించి సంయుక్త విన్యాసాలకు తెరదీయడంతో కొంతమేర చైనా వెనుకంజ వేసింది. ఇపుడు అరుణాచల్‌ప్రదేశ్ వైపు ఫోకస్ పెట్టినచైనా నెమ్మదిగా ఆక్రమణకు దిగితే అందుకు ధీటుగానే భారత్ జవాబిచ్చేందుకు సిద్ధంగా ఉంది. వీటికితోడు అగ్రరాజ్యం అమెరికా కూడా మెక్‌మోహన్ సరిహద్దు రేఖను అంతర్జాతీయ సరిహద్దుగా పరిగణిస్తామని చెప్పడంతో భారత్‌కు కొండంత అండ లభించినట్లయిందనడంలో ఎలాంటి అనుమానంలేదు.

పాటలలో, సూక్తులలో, సందేశాలలో పేదరికం బాగానే ఉంటుంది. కాని ఇంట్లోను, నిజ జీవితంలోను అది నిజంగా చాలా చెడ్డది.



హెన్రీవార్డ్ బీచర్

సాంఘిక,ఆర్థిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యానికి మనుగడ లేదు.



అంబేద్కర్

# ప్రజావాక్కు



## పేపర్ లీకేజీలకు ఎవరు బాధ్యులు?

రాత్రింబవళ్లు పుస్తకాలతో కుస్తీపట్టి గంపెడాశతో టిపిపిఎస్‌సి పరీక్షలు రాసిన లక్షలాది మంది అభ్యర్థుల భవితవ్యం తాజా లీకేజీఇప్పుడు నడిసంద్రంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విభాగాల్లోని అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షను సైతం పబ్లిక్ సర్వీస్ కమిషన్ రద్దు చేయటమనేది ఆయా అభ్యర్థులకు తీరని వేదనను మిగిల్చింది. ఈ క్రమంలో ఉద్యోగపోటీ పరీక్షల నిర్వహణఎంత లోపభూయిష్టంగాఉందనే విషయంవిదితమవుతున్నది. ఇంతకు ముందు 2016లో ఎంసెట్‌ప్రశ్నాపత్రం లీకేజీ, 2019లో ఇంటర్ పరీక్షా ఫలితాల్లో అవకతవకలు, ఫలితంగా 29 మంది విద్యార్థుల ఆత్మహత్యలు సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. అయినా అలాంటి అనుభవాల నుంచి ప్రభుత్వాలు గుణపాఠాలు నేర్వక పోవటం అత్యంత శోచనీయం. సరళీకృత ఆర్థిక విధానాల అమలునేపథ్యంలో ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల లాభాపేక్ష వల్ల ఎల్‌కేజి నుంచి ఇంటర్, బిటెక్, ఎమ్‌టెక్ దాకా మార్కులు, ర్యాంకులు, డబ్బులు చుట్టే విద్యావిధానం నడవడం ఈ దుస్థితికి ప్రధాన కారణం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ లోపభూయిష్ట నిర్వాకంపైనా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చెలరేగుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మీరు 1వ తేదీనే తీసుకోవాలా?

జీతాలు ఇస్తున్నామా లేదా అన్నదే ముఖ్యమంటూ సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ సెలవిచ్చారు. ఉద్యోగుల జీతాలు ప్రజలు కట్టిన పన్నుల నుంచి ఇస్తున్నారు. కానీ మంత్రుల సొంత డబ్బు కాదు. మంత్రులు మాత్రం ఠంచన్‌గా ప్రతినెలా ఒకటో తేదీన తీసుకుంటూ ఇలా బాధ్యతారాహితంగా మాట్లాడడం సబబు కాదు. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్, డిఏ బకాయిల మాటేమిటి? ఉద్యోగులు ప్రభుత్వంలో భాగం అంటారు. వారివేతనాలు ఇవ్వడం కూడా మంత్రుల దయమీద ఆధారపడినట్లు మాట్లాడతారు. ఇదే విషయం గవర్నర్ గారికి విన్నవిస్తే తప్పా? ఇదెక్కడి న్యాయం?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ఉన్న మాటంటే ఉలుకెందుకు?

దేశ సమస్యల గురించి మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. సభలోపల, వెలుపల గట్టిగా మాట్లాడే వారిని దేశద్రోహులు, ఉగ్రవాదులు అంటున్నారు. అధికారం కోసం ఎంతకైనా తెగిస్తున్నారు. చట్టాలను అతిక్రమిస్తున్నారు. గవర్నర్లను తమ చెప్పుచేతల్లో ఉంచుకొని ప్రతిపక్ష ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నారు. ప్రజాస్వామ్యం ఉన్న దేశంలో ఇలా ఎప్పటికీ జరగదు.

-మిథునం, హైదరాబాద్

## పర్యటనలో పారదర్శకత ఏది?

ముఖ్యమంత్రి శాసనసభ సమావేశాలు జరుగుతుండగానే ఆకస్మాత్తుగా ప్రధానమంత్రిని కలవడానికి ఢిల్లీ వెళ్లారు. అధికారిక కార్యక్రమమైనా పర్యటనవివరాలు గోప్యం. తమది పారదర్శక పాలన అంటున్న ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనల్లో పారదర్శకత ఉండకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఈ విషయంపై సామాజిక మాధ్యమాల్లో, పత్రికల్లో వివిధ కథనాలు వస్తున్నాయి. యువత అయితే ప్రత్యేక హోదా గురించే వెళ్లారన్న ఆశతో ఎదురు చూస్తున్నారు. మహిళలు దిశబిల్లు ఆమోదం గురించి వెళ్లినట్లు భావిస్తున్నారు. రైతులు పోలవరం ప్రాజెక్టు నిధుల విడుదల కోసమేవెళ్లారన్నభావనలో ఉన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్యమంత్రి గారి పర్యటన వివరాలు పత్రికల వారికి తెలియపరిస్తే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయి.

-జి. భారతీదేవి, ఏలూరుజిల్లా

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటాలు!

ఉద్యోగ నోటిఫికేషన్లు పడ్డాయన్న ఆనందం ఆవిరైపోయింది. బోర్డులవైఫల్యాల వల్ల లక్షలాదిమంది నిరుద్యోగుల ఆశయాలు, ఆశలు కృష్ణా, గోదావరి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయి. సగటు నిరుద్యోగికి ఇప్పుడున్న పరిస్థితుల్లో ముందుకు వెళ్లాలా వద్దా అనేది సందేహంగా ఉంది. అందరూ ఆత్మ సంఘర్షణలో పడ్డారు. ఈ లీకేజీ వ్యవహారం ఎన్ని కుటుంబాల జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందో అర్థంకావడం లేదు. సంవత్సరాల కొద్ది పడిగాపులు, పగలు,రాత్రి అని తేడాలేని అలుపెరుగని పోరాటాలు లీకేజీల సునామిలో కొట్టుకుపోయాయి. నోటిఫికేషన్లు పడ్డాయని ఇదొక సముద్రమని తెలిసి కూడా ఈదుతున్నాం. నడిసంద్రాన నట్టేట ముంచకండి. లీకేజీకి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించండి. ఇక మీద ఎవ్వరికి ఇలా చేయాలనే ఆలోచన రాకుండా శిక్షించండి.

-శ్రీకాంత్ , హైదరాబాద్

## రైతులను ఆదుకోవాలి

అకాల వర్షాలవల్ల పంట నష్టపోయిన రైతులనుప్రభుత్వం ఆదుకోవాలి. తుఫాను కారణంగా మిర్చి, పత్తి, మామిడి, తదితర పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇలాంటి రైతులకు ప్రభుత్వాలు అండగా ఉండాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో అనేక మంది రైతుల పంట పెట్టుబడులు నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అధికారం కోసం ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెబుతూ రైతులను మోసం చేస్తున్నారు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

-ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

# విద్యావిధానంలో మార్పులు అవసరం!

ఇంత జరుగుతున్నా పాలక పక్షాలు ఆర్థికనేరాలు, కుంభకోణాల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నాయే తప్ప ఈ దేశ వెన్నెముకగా మారి సుస్థిరతతో కూడిన దేశాభివృద్ధికి తోడ్పడాల్సిన యువ మానవ సంపద సృష్టికి మూలంగా పనిచేసే విద్యారంగ మౌలిక సమస్యల పరిష్కారం పట్ల ఆశించిన స్థాయిలో శ్రద్ధచూపకపోవడాన్ని బట్టి విఖ్యాత రష్యా రచయిత లియోస్టాయ్ అన్నట్లు ప్రజలకు మంచి విద్యను అందిస్తే తమకు ప్రమాదమనే భావనతో పాలకులు ఎప్పుడూ వారికి మంచివిద్యను అందించడానికి ఇష్టపడరు. కానీ అందుకోసం కృషి చేస్తున్నట్లు నటిస్తారనే మాటనిజమనే అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది.



నీలం సంపత్

అట్టడుగు, నిరుపేద, మధ్య తరగతుల ప్రజల పిల్లల జీవితాలు సామాజికంగా, ఆర్థికంగా, ఉజ్వలమైన భవిష్యత్తువైపు సాగాలంటే ఉన్నత విద్యావకాశాలే ఏకైక మార్గం. అనాదిగా అసలే అంతంత మాత్రంగా విద్యావకాశాలను పొందుతున్న పై సామాజిక వర్గాలకు చెందిన పిల్లలు ఈ మధ్యకాలంలో కొవిడ్-19 నేపథ్యంలో వారి తల్లిదండ్రుల ఆదాయ మార్గాలు మరింత అంతరించిపోవడం, ఆర్థిక వనరుల కొరతతో కనీసం రెండు పూటలా తిండి కోసమే వెంపర్లాడుతున్న నేపథ్యంలో చదువుల కోసం ప్రభుత్వ పాఠశాల, ఉన్నత పాఠశాలలకు వెళ్లిన వారిలో చదువును కొనసాగించలేక గణనీయమైన సంఖ్యలో డ్రాపౌట్లుగా మారుతున్న వైనం అత్యంత దురదృష్టకరం. ఈ నేపథ్యంలో అన్ని అవరోధాలను అధిగమించి మాధ్యమిక విద్య అయిన ఇంటర్మీడియేట్‌కి చేరుకోవడమే కష్టంగా మారుతుంది. రాష్ట్రంలో 30,271 ప్రభుత్వ పాఠశాలలుంటే అందులో 6393 పాఠశాలలు ఒకే ఒక టీచర్‌తో నడుస్తుండడం. అంటే ఒక టీచర్ రోజుకు 18 క్లాసులు తీసుకోవాల్సిన పరిస్థితుల్లో విద్యార్థులకు ఎంత నాణ్యమైన విద్యనందించగలడో, ఎన్ని నైపుణ్యాలను అలవరచగలడో సులభంగానే అర్థం చేసుకోవచ్చు. పాఠశాలల నిర్వహణకు అవసరమైన భవనాలు శిథిలావస్థలోకి చేరుకోవడంతో పాటు టాయిలెట్ సదుపాయాలు కొరవడడం. ఇతర సౌకర్యాలు లేని నేపథ్యంలో బాలికల డ్రాపౌట్ రేటు మరింత పెరుగుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తి అత్యంత అశాస్త్రీయంగా ఉండడం. పదిహేను వేల టీచర్ల కొలువులు ఖాళీగా ఉండడం. ఊరు గొప్ప పేరు దిబ్బలాగా మన ఊరు మనబడి పథకం గొప్పదే కానీ అందులో భాగంగా 80 శాతం పాఠశాలల్లో కంప్యూటర్లే లేనప్పుడు డిజిటల్ విద్యాబోధన ఎలా సాధ్యమవుతుందో అర్థంకావడం లేదని ఉపాధ్యాయ సంఘాల నాయకులు విస్తుపోతున్నారు. కరోనా నేపథ్యంలో చేతిలో చిల్లి గవ్వ లేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 2.78 లక్షల మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవడం గమనార్హం. అయినా యేడాది తిరక్కుండానే ప్రభుత్వ పాఠశాలల దుస్థితి పట్ల విసుగు చెందిన 1.80 లక్షల విద్యార్థులు మళ్లీ ప్రైవేట్ పాఠశాలల బాటపట్టడం శోచనీయం. దీనికి ప్రధానమైన కారణం ప్రభుత్వ విద్యారంగం నుండి క్రమంగా వైదొలుగుతూ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తుండడమే. సామాజికంగా, ఆర్థికంగా, వెనుకబడిన వేలాది మంది విద్యార్థులు లక్షల రూపాయలు చెల్లించి కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో చదువును కొనుక్కోలేక అనివార్యంగా అరకొర వసతులతో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలూ, కళాశాలల్లో చేరక తప్పడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో కె.జి టూ పి.జి ఉచిత విద్యను అందించడం తమ ప్రథమ ప్రాధాన్యంగా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ సముచిత రీతిలో బడ్జెటరీ కేటాయింపులు లేక సదరు పథకం ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదనేది నిర్వివాదాంశమే. పూర్తిగా ఉచితంగా ఇంటర్మీడియేట్ విద్యాభ్యాసాన్ని కొనసాగించే అవకాశాన్ని ప్రభుత్వం సమకూర్చినా ఈ విద్యాసంవత్సరంలో సర్కారు లెక్కల ప్రకారమే ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో నమోదైన 9లక్షల 50వేల చిలుకు విద్యార్థుల్లో ఫస్ట్ ఇయర్‌లో 16వేలు, సెకండ్ ఇయర్‌లో 37వేల పై చిలుకు విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించని నేపథ్యంలో డ్రాపౌట్లుగా మారడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు వ్యాపార సంస్థలుగా మారిన కొన్ని కార్పొరేట్ కళాశాలలు మార్కుల వేటలో తమ విద్యార్థులను ముందు నిలపడానికి చేపడుతున్న అశాస్త్రీయమైన అమానవీయమైన విద్యాబోధన పద్ధతులతో ఎంతో విలువైన వారి ప్రాణాలను కోల్పోవడానికి కారణంగా మారి వారి తల్లిదండ్రులకు గుండెకోతకు కారణమవుతుండడం అత్యంత దురదృష్టకరం. కొవిడ్ ఉక్కు కౌగిలిలో విలవిల్లాడిన ఆర్థిక వ్యవస్థలో ఉపాధి కోల్పోయి ఆర్థిక వనరుల కొరతతో సతమతమైన నిరుపేద,బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు తమ బిడ్డలను అనివార్యంగా ప్రభుత్వ



పాఠశాలలు, కళాశాలలో చేర్పించడానికే సిద్ధపడ్డ నేపథ్యంలో ఎన్‌రోల్‌మెంట్ శాతం గణనీయంగా పెరిగిందని చెప్పకతప్పదు. ఈనేపథ్యంలో ఏడాదిపొంతం కళాశాలలకు హాజరైన ఇంటర్మీడియేట్ విద్యార్థులు వందశాతం వార్షిక పరీక్షల ఫీజులను చెల్లించి పరీక్షలకు హాజరైనప్పుడే ప్రభుత్వ ప్రాయోజిత ఉచిత విద్యా పథకం విజయవంతమైనట్లు పరిగణించాల్సి ఉంటుంది. కానీ ఈ సంవత్సరం ఆచరణలో 53వేల మంది ఇంటర్మీడియేట్ విద్యార్థులు పరీక్ష ఫీజులు చెల్లించని వైనాన్ని ఉటంకిస్తూ మాధ్యమిక విద్యాశాఖ అధికారులు ఆశ్చర్యాన్ని ప్రకటించినంత మాత్రాన సమస్య పరిష్కారమెలా అవుతుందని బుద్ధిజీవులనుకుంటున్నారు. నిజానికి సంవత్సరమంతా చదివి పరీక్ష ఫీజు చెల్లించని సదరు విద్యార్థుల్లో ఒక్కొక్కరిపై యేటా అరవై వేల రూపాయలకు మించి ప్రభుత్వం వెచ్చించిన డబ్బులు వృథాగా మారినట్లేననేది విద్యావేత్తల అభిప్రాయంతో ఏకీభవించకతప్పదు. ఈ నిరాసక్తతకు కారణం విద్యార్థులకువార్షిక పరీక్షలు రాయడం ఇష్టం లేకపోవడమా? ఈ సమాచారం తల్లిదండ్రులకు చేరవేయలేకపోవడమా? లేదావారి తల్లిదండ్రుల దగ్గర సదరు పరీక్ష ఫీజు చెల్లించడానికి కేవలం ఓ 600రూపాయలు కూడా చెల్లించే ఆర్థికశక్తి లేకపోవడమా? కారణమేదైనా అలాంటి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవసరమైన కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా వంద శాతంవిద్యార్థులు పరీక్ష ఫీజులు చెల్లించేలా చర్యలు తీసుకోవాల్సిన ఆయా కళాశాలల ప్రిన్సిపాల్‌లూ, ఇంటర్మీడియేట్ విద్యాశాఖ నోడల్ అధికారులు ఈ పరిస్థితికి కారణాలను లోతుగా విశ్లేషించాలి. దానిని పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత నుండి వైదొలగరాదు. ఓవైపు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివిన విద్యార్థుల్లో కొంతమంది పరీక్ష ఫీజులు చెల్లించలేక పరీక్షలకు దూరమైతే మరోవైపు విద్యను వ్యాపారంగా మారుస్తున్న కార్పొరేట్ కళాశాలల్లో లక్షల రూపాయల ఫీజులను చెల్లించిన విద్యార్థుల్లో సైతం ఇంకా ఎంతో కొంత ఫీజు బాకీ ఉన్న విద్యార్థులకు మొత్తం ఫీజు చెల్లించేంతవరకు హాల్ టిక్కెట్‌లు ఇచ్చే ప్రసక్తే లేదని యాజమాన్యాలు భీష్మించుకున్న నేపథ్యంలో పరీక్ష ఫీజు కట్టిన సదరు విద్యార్థులు సైతం పరీక్షలకు దూరమవుతున్న నేపథ్యంలో వారి తల్లిదండ్రులు రోధిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. పరీక్ష ఫీజుచెల్లించిన విద్యార్థుల హాల్‌టికెట్లు ఆపడానికి వీల్లేదని ప్రభుత్వం విస్పష్టమైన ఆదేశాలిచ్చినా కోర్టులు సైతం ఆ గైడ్‌లైన్స్‌ను పాటించాల్సిందేనని నొక్కి చెప్పినా కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరం. ఈ నేపథ్యంలో లక్షల రూపాయల ఫీజులు చెల్లించిన సదరు విద్యార్థులు సైతం డ్రాపౌట్లుగా మారడం అత్యంత బాధాకరం. ఈ నేపథ్యంలో ఉన్నత విద్య ముంగిటనే వేలాది విద్యార్థులు బొక్కబోర్లపడే పరిస్థితి రావడం సదరు విద్యార్థుల భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చేదేనని చెప్పకతప్పదు. ఇంత జరుగుతున్నా పాలక పక్షాలు ఆర్థికనేరాలు, కుంభకోణాల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నాయే తప్ప ఈ దేశ వెన్నెముకగా మారి సుస్థిరతతో కూడిన దేశాభివృద్ధికి తోడ్పడాల్సిన యువ మానవ సంపద సృష్టికి మూలంగా పనిచేసే విద్యారంగ మౌలిక సమస్యల పరిష్కారం పట్ల ఆశించిన స్థాయిలో శ్రద్ధచూపకపోవడాన్ని బట్టి విఖ్యాత రష్యా రచయిత లియోస్టాయ్ అన్నట్లు ప్రజలకు మంచి విద్యను అందిస్తే తమకు ప్రమాదమనే భావనతో పాలకులు ఎప్పుడూ వారికి మంచివిద్యను అందించడానికి ఇష్టపడరు. కానీ అందుకోసం కృషి చేస్తున్నట్లు నటిస్తారనే మాటనిజమనే అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. ఈ దేశ సంపదలో సింహభాగాన్ని పిడికెడు ధనవంతుల చేతుల్లో నుండి విడివడేలా చేసి రాజ్యాంగ నిబంధనలనను సరించి సంపద పంపిణీలో ఆర్థిక అసమానతలను తొలగించడం ద్వారా ఎలాంటి వివక్షలేకుండా ఈదేశ ప్రజలందరికీ ఉచిత విద్యా సదుపాయాలను సమకూర్చాల్సిందే. కెజి టు పిజి విద్యావిధానంలో భాగంగా రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్న విద్యార్థులకు వార్షిక పరీక్షల ఫీజులతోపాటు మెరిట్ ప్రాతిపదికనవిద్యార్థులకు ఐఐటి, జేఈఈ, ఏ.ఐ.ఇఇఇ, జిప్‌మర్, నీట్ లాంటి పోటీ పరీక్షలకు చెల్లిస్తున్న విధంగాకాకపోయినా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు కనీసం వార్షిక పరీక్షలఫీజుచెల్లిస్తే బాగుండేదేమోననిపిస్తోంది. అదే విధంగా ఇంటర్ వార్షిక పరీక్షల ఫీజుల చెల్లింపుకు సంబంధించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సరైన అవగాహనను కలిగించాల్సిన అవసరం ఎంతైనాఉంది. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో లాగా ప్రతి తరగతికీ ఒక లెక్చరర్‌ని బాధ్యుడిగా నియమించి వార్షిక పరీక్ష ఫీజుల వ్యవహారాన్ని కళాశాలల ప్రిన్స్‌పాల్‌లూ, నోడల్‌అధికారులు ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ వందశాతం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే అవకాశాన్ని కల్పించాల్సిందే. అప్పుడే ప్రభుత్వం సదరు విద్యార్థులపై యేడాది పొడుగునా పెట్టినఖర్చుకు సార్థకత చేకూరి ఇంటర్మీడియేట్‌విద్యను పూర్తిచేసుకుని ఉన్నత విద్యకై ముందుకు సాగుతారు. ●

# కొత్త పారిశ్రామిక విధానంలో సమతూకం అవసరం


**బి. లలితానంద ప్రసాద్**

ప్రజాస్వామ్యంలో ప్రజల, ప్రస్తుతం, భవిష్యత్తు పాలకుల పాలన తీరుతెన్నులపై ఆధారపడి ఉంటుంది. అదివారి విధాన నిర్ణయాల్లో, దార్శనికతలో ప్రతిఫలిస్తుంది. ఆయా విధానాలు నాణ్యత వాటి అమలులో పాటించు ప్రమాణాలకు అనుగుణంగానే అనంతర పరిణామాలు, పర్యవసానాలు, ఫలితాలు ఆధారపడి ఉంటాయి. విధానాల రూపకల్పనల్లో జాగరూకత అనంతర ప్రజాశ్రేయస్సుకు భూమిక అవుతుంది. ఈ మార్చి ఆఖరికి ముగియనున్న రాష్ట్ర పారిశ్రామిక విధానం స్థానంలో నూతన విధానం ప్రకటించాల్సి ఉంది. ఈ నూతన విధానంలో ప్రాధాన్యతగల అంశాలు పరిశీలనావశ్యకం, వీటిని పరిగణనలోకి తీసుకొని తగు రీతిలో రూపొందించితే యావత్తు సమాజం దీర్ఘకాల ప్రయోజనం పొందుతుంది. వీటిలో ముఖ్యమైనవి మన భౌగోళిక స్వరూపం, దాని వినియోగస్థాయి, మౌలిక వసతుల వినియోగం,గత అనుభవాలు, తొలితరం ఆదర్శ పారిశ్రామికవేత్తలు, మారుతున్న పరిస్థితులు, వినియోగదారుని ప్రాధాన్యత, ప్రపంచ పోటీ, ఎగుమతుల అవశ్యకత, సామాజిక బాధ్యత, పారిశ్రామిక కాలుష్యం, పారిశ్రామిక భద్రత సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సత్సంబంధాలు, విలువల ప్రాధాన్యత లాంటివి అనేకం కలవు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకోవాలి. ఈవిధానంలో మొదటిగా తీసుకునే ప్రాతిపదిక సమతూకంతో కూడిన వికేంద్రీకరణకు దోహదపడాలి. ఉపాధి అవకాశాలు, ప్రజాప్రయోజనాలు మెరుగపరిచేటట్లు ఉండాలి. నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో ప్రభావితుల భాగస్వామ్యం ఉండాలి. అన్నింటా పారదర్శకత కలిగి ఉండాలి. సర్వత్ర అలసత్వం, అవినీతి, జాప్యం నివారించగలగాలి. ప్రతిదీరాజ్యాంగ, చట్ట న్యాయపరిధికి లోబడి ఉండాలి. భవిష్యత్తు పరిణామాల్ని పరిగణనలోకి తీసుకోవాలి. ప్రాంతాల పట్ల వివక్షత ఉండరాదు. ఈ ప్రక్రియలో తీసుకునే నమూనా ప్రజల దీర్ఘకాల వాస్తవ అవసరాలు తీర్చేటట్లు ఉండాలి. పారి శ్రామిక వాడల్లో ఎక్కడ చూసినా దాదాపు సగంపైగా ఎందుకు నష్టాల్లో కునారిల్లుతూ కాయలాపడుతున్నాయో? దివాలా దిశగా పయనిస్తున్నాయో, సంపూర్ణ విశ్లేషణ జరగాలి. వీటిని సరిచేయ దానికి మార్గాలు ఆలోచించాలి. కొత్త వాటిలో ఇవి పునరావృతం కాకుండా తొలినుండి జాగ్రత్తపడాలి. ప్రాథమికంగా మనది వ్యవసాయ రాష్ట్రం. వ్యవసాయ ఉత్పత్తుల ఆధార పరిశ్రమలు పెంపొందించగలిగితే ఉభయ రంగాలకు శ్రేయస్కరం. వ్యవసాయ ఉత్పత్తులే ఈ పరిశ్రమలకు ముడిసరుకు. వాటి లభ్యతపైనే వీటి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల స్థాపనకు ముందు వ్యవసాయాన్ని పటిష్టం, లాభ దాయకంగా చేయాలి. సహజవనరుల వినియోగంలోనే పారిశ్రామిక పురోగతి ఆధారపడి ఉంటుంది. ముడిపదార్థాలు అందుబాటులో ఉండేప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపిస్తే రవాణా వ్యయం తగ్గించవచ్చు. భారీ ముఖ్య పరిశ్రమలు వికేంద్రీకరించి అనువైన చోట స్థాపించాలి. ప్రపంచీకరణ కారణంగా ప్రతిదానిలో అంతర్జాతీయ పోటీ అనివార్యమైంది. సంపన్న దేశాలన్నీ పారిశ్రామికంగా కూడా అభివృద్ధి సాధించినవి ఉన్నాయి. అక్కడి ప్రభుత్వాలు, పరిశోధన సంస్థలు, పారిశ్రామిక రంగంపరస్పరం సంపూర్ణ సమన్వయంతో ఆయా దేశాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుంటాయి. ఇది ఇక్కడ మనదేశంలో కూడా పూర్తిగా పాటించాలి. లేకుంటే ఇప్పుడు ఉన్నట్లు అవధులు లేని నిరుద్యోగం ఒకపక్క, పారిశ్రామిక రంగానికి కావలసినటు వంటినైపుణ్యం గల సిబ్బంది కొరత మరోపక్కన ఏకకాలంలో పీడిస్తున్నాయి. ఈ అంతరం రూపుమాపాలంటే ఈ మూడు భాగాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం ఎంతైనా అవసరం. ●

# రవాణా కార్మికుల జీవితాల్లో వెలుగునిండేనా?

**డాక్టర్ ఎం. సురేష్ బాబు**

రవాణా రంగం దేశప్రగతికి అత్యంత ముఖ్యమైనది. రవాణా మౌలిక సదుపాయాలు దేశం పురోగతికి వేగం, సామర్థ్యాన్ని పెంచుతుంది. వస్తువులను రవాణా చేయడం, పంపిణీ చేయడంలో నగరాల్లో నడుస్తున్న స్థానికరవాణా కీలక పాత్ర పోషిస్తుంది. భారతదేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్న రంగం రవాణా రంగం. అంతటి ప్రాధాన్యత కలిగిన రవాణా రంగానికి ప్రభుత్వాలు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వ్యవస్థలో రవాణా రంగం అతి కీలకమని గుర్తించి ప్రభుత్వాలు తోడ్పాటునిచ్చినట్లయితే ఈ రంగంపై ఆధారపడిజీవిస్తున్న ప్రజలు ప్రభుత్వానికి రుణపడి ఉంటారు. రవాణా రంగంలోకి రోజురోజుకీ కొత్తసాంకేతిక పరిజ్ఞానం ప్రవేశించడంతోపాటు అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అందువల్ల ఈ మార్పులకు అనుగుణంగా సిబ్బందిని సిద్ధం చేయడం కష్టమవుతోంది. గత రెండు సంవత్సరాలుగా డీజిల్ పెట్రోల్ ధరలు డెబ్బై శాతం పెరగడంతో రవాణారంగానికి గడ్డుకాలం ఏర్పడింది. మరోవైపు వాహనాలపై పోలీసు అధికారులు వేస్తున్న ఫైన్లు, చలాన్లు బాణాలై గుచ్చుకుంటున్నాయి. ఫైనాన్స్ కంపెనీలు పెనాల్టీలు, అధిక వడ్డీల రూపంలో జలగలై రక్తం జుర్రేస్తున్నాయి. ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలు ఆగిన మూడు చక్రాల బతుకు బండిని చూపి వెక్కిరిస్తున్నాయి. వెరసి ఆటో వాలా బతుకు బండి ప్రయాణం అతుకుల గతుకుల్లో అస్తవ్యస్తంగా సాగుతోంది. రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేక పరిశ్రమలు పెద్దగా లేకపోవడంతో యువకులు, నిరుద్యోగులు ఉపాధి కోసం రాష్ట్రం విడిచి వలస వెళ్లే కన్నా ఉన్న ఊరిలో జీవించడం మేలు అన్న చందంగా చాలా మంది నిరుద్యోగులు ఆటోరంగాన్ని ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో రవాణా రంగం అతిపెద్ద ఉపాధి కేంద్రంగా మారింది. ప్రతి జిల్లాలో సుమారు 50వేల దాకా ఆటోలు ఉన్నాయి. వీటి మీద ఆధారపడి సుమారు 50వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ప్రభుత్వం ఉపాధి చూపకపోయినా ఆటో నడపడం ద్వారా వచ్చే కొస్తంత ఆదాయంతో బతుకుబండిని లాగుతున్నారు. కరోనా తగ్గుముఖం పట్టి ఇప్పుడిప్పుడే డ్రైవర్లు కోలుకుంటుండగా పోలీసు, ఆర్‌టిఏ అధికారులు చలాన్ల పేరుతో అస్త్రాలను ఎక్కుపెడుతున్నారు. అసలే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు డ్రైవర్ల నడ్డి విరుస్తుండగా మరోవైపు అధికారుల వేధింపులు మూలిగే నక్కపై తాటికాయపడ్డట్టు పరిస్థితి తయారయింది. కొత్తగా ప్రవేశపెట్టిన వాహనాల చట్టాలను అనుసరించి జరిమానాల ఛార్జీలు రూ.5వేల నుంచి రూ.10 వేలకు మించి ఉండడంతో నెలంతా సంపాదించిన సొమ్ము ఫైన్లకే చెల్లించాల్సి వస్తోంది. దీనిపై ఫైనాన్స్ కింద వాహనాన్ని తెచ్చుకుని నిర్వహించే డ్రైవర్ల పరిస్థితి మరింత దుర్భరంగా మారుతోంది. వచ్చినదంతా చలాన్లకే చెల్లించాల్సి రావడంతో నెలనెలా ఫైనాన్స్ కంపెనీలకు చెల్లించాల్సిన కంతులు



పెండింగ్ పడుతున్నాయి. ఏ ఒక్క నెలకంతు గడువు కాలంలో చెల్లించకపోయినా రూ.వందలు, వేలు పెనాల్టీ పేరుతో ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. లేదంటే బండిని సీజ్ చేసి గోడౌనుకు తరలిస్తున్నారు. దాదాపు 70 శాతం మంది డ్రైవర్లు ఫైనాన్స్ కంపెనీలో లోన్లు తీసుకుని నడుపుతున్నారు. జిల్లాలో పదుల సంఖ్యలో అక్కడక్కడా జీవనం సాగించలేక అప్పుల బాధతో బలవన్మరణాలకు పూనుకున్న ఘటనలూ తారసపడ్డాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం డ్రైవర్ల ఆర్థిక పరిస్థితులు కుదుటపడే వరకు వారిపట్ల అధికారులు వేధింపులు, ఫైనాన్షియర్ల వేధింపులు లేకుండా అండగా నిలిచి ఆదుకోవాలని డ్రైవర్లు కోరుతున్నారు. దేశీయ, రవాణా అనేది దేశ ఆర్థిక వృద్ధికి కీలకం. రవాణా సమస్యలు, మౌలిక సదుపాయాల జాప్యాలు దేశం పురోగతిని ప్రభావితం చేస్తాయి. భారతదేశానికి చాలా వేగవంతమైన, సమర్థవంతమైన రవాణా వ్యవస్థలు అవసరం. ప్రభుత్వాలు పర్యావరణ అనుకూలమైన అధికవేగం, సమర్థవంతమైన రవాణా వ్యవస్థలు చేపడితే అప్పుడే దేశం వేగవంతమైన వృద్ధికి దారితీస్తుంది. లారీ యజమానులు, డ్రైవర్లు, లోడ్‌మెన్ సరుకులను రవాణా చేయడంలో విశేషమైన సేవలందిస్తున్నారు. వారికి ప్రభుత్వం మౌలిక, కనీససౌకర్యాలు కల్పించాలి. భద్రతా చర్యలపై డ్రైవర్లకు అవగాహన కల్పించాల్సిన గురుతర బాధ్యత లారీయజమానులు, ప్రభుత్వంపైఉంది. డ్రైవర్లకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తే ప్రమాదాలు తక్కువగా జరిగే అవకాశాలు ఉంటాయి. అధికశాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల కారణంగానే జరుగుతున్నా యి. ప్రతిఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహనఉంటే ప్రమాదాలను నివారించవచ్చునని నిపుణులు చెబుతున్నారు. రోడ్డు భద్రతపై ప్రజలందరికీ అవగాహన కల్పించేలా ప్రతియేటా వారోత్సవాల పేరుతోప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రోడ్డు భద్రతప్రతి ఒక్కరిబాధ్యత అనే నినాదం మాటలకే పరిమితమవుతోంది. రయ్‌రయ్ మంటూ వేగంగా దూసుకెళుతుండడంవల్లే రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలను పాటించాల్సిన బాధ్యత వాహనదారులపై ఉంది. నిబంధనలను పాటించడంలేదనే విషయం ఇటీవల జరిగిన ప్రమాదాలుపరిశీలిస్తే తెలుస్తోంది. రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడం మానవ తప్పిదం అయితే, రోడ్లు, ఫ్లైఓవర్లను ఇంజినీరింగ్ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించకపోవ డం ఆయా ప్రభుత్వ శాఖలది తప్పు. ఎవరో చేస్తున్నతప్పును మరొకరు బలవుతున్న పరిస్థితులు రోడ్డు ప్రమాదాల వల్ల స్పష్టంగా తెలుస్తోంది. ప్రమాదాలు జరిగినప్పుడు తప్ప తర్వాత మళ్లీ ఆ విషయానికి ప్రాధాన్యత ఇవ్వడంలేదు. డ్రైవర్ల సంక్షేమం కొరకు నిధిని ఏర్పాటు చేయాలి. ప్రమాదవశాత్తు చనిపోయిన డ్రైవర్,క్లీనర్ కుటుంబాలకు సత్వరమే పింఛనువచ్చేట్లు చట్టం తేవాలి. ఆర్టీఏ కార్యాలయాల ఆధ్వర్యంలో వాహనదారులు రోడ్డుపైకి వెళ్లి నప్పుడు ఏ నిబంధనలు పాటించాలనే అంశంపై కరపత్రాలు, ప్రచార సాధనాల ద్వారా చెప్పించాలి. వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా లేకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఏ రోడ్డుపై ఎలా వెళ్లాలి? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి నిబంధనలు అమలు చేస్తున్నాయనే అంశాలను తెలియచేసి ప్రమాదాలకు దూరంగా ఉండేట్లు చూడాలి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అభ్యర్థుల ఎంపికపై నేతల్లో త్రిముఖ పోటీ



## మాజీ సిఎం, కెపిసిసి, ఖర్గేల మధ్యే వార్

**బెంగళూరు, మార్చి 19:** కర్ణాటకలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోటీ అనివార్యం అవుతోంది. కాంగ్రెస్, జనతాదళ్ఎస్, బిజెపిల మధ్యనే ప్రధానపోటీ ఉంటుందని తెలు స్తోంది. అదేవిధంగా ఇపుడు రాష్ట్ర కాంగ్రెస్‌లో కూడా అదే విధమైన త్రిముఖ పోటీ నడుస్తోంది. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, పార్టీ శాసనసభ చీఫ్ మాజీ సిఎం సిద్దరామయ్య, కెపిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్‌లమధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. వారివారి మద్దతుదారులకు టికెట్లు కేటాయించుకోవడంలో ముగ్గురి మధ్యఇపుడు త్రిముఖ పోటీ నడుస్తోంది. కాంగ్రెస్ హైకమాండ్ 80స్థానాలకు ఆమోదం తెలి పింది. ఈనియోజకవర్గాల్లో కేవలం ఒకే ఒక్కపేరును సిఫారసు చేసారు. ప్రభుత్వ వ్యతిరేకత, వయోపరిమితి పెరిగి పోతుండటంతో ఏడుగురు సిట్టింగ్‌లు తప్పుకుంటున్నట్లు సమాచారం. 185 స్థానాలపై చర్చలుజరిగితే 135 మందిపేర్లు నిర్ణయించారు. ఈనెల 22వ తేదీ రాహుల్‌గాంధీ బెలగాం పర్యటనలోనే ఈజాబితాను ప్రకటించాల్సి ఉంది. మరో ఇద్దరు అభ్యర్థులు ప్రతి నియోజకవర్గానికి పోటీలో ఉన్నారు. ఈ మొత్తం జాబితా ఇపుడు 50 నుంచి 60స్థానాల్లో నెలకొంది. ప్రతి నియోజకవర్గంలో ఇద్దరేసి పేర్లను ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు డికెఎస్; ఖర్గే, లేదా సిద్ధరామయ్య ఎవరో ఒకరు సిఫారసులుచేసారు. ప్రతి గెలిచే ఎమ్మెల్యే సిఎల్‌పి నేత ఎన్నికకు కీలకం కానున్నాడు. అందువల్లనే సిద్ధరామయ్య ఇపుడు అభ్యర్థుల ఎంపికపై ఎక్కువ ఫోకస్ పెడుతుంటే మరోపక్క కెపిసిసి చీఫ్, ఎఐసిసి చీఫ్‌లు ఎవరిమద్దతుదారులు వారు కాపాడుకుంటున్నారు. 224 మంది సభ్యులున్న కర్ణాటక అసెంబ్లీలో 170 స్థానాలకు అభ్యర్థులను ఖరారుచేసినట్లు తెలిసింది. బెంగళూరు సరిహద్దుల్లోనే నాలుగురోజులపాటు కీలకసమావేశం నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ 50 నుంచి 60 మంది అభ్యర్థులపేర్లపై ఏకాభిప్రాయానికి రాలేదని తేలింది. వీరిపరంగా నిర్ణయాన్ని హైకమాండ్‌కే వదిలివేసింది. విజయావకాశాలు, వనరుల సమీకరణ, కులాల సమీకరణ, పార్టీకి విధేయత వంటివాటిని పరిగణనలోనికి తీసుకుని అభ్యర్థులను ఎంపికచేసారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు డికె శివకుమార్ పార్టీ గెలిచే అభ్యర్థులకే ఇవ్వాలని హైకమాండ్‌కు నివేదించారు. పార్టీలో అంతర్గతపోరులేదని ఆయన ఖండించారు. కేవలం అభ్యర్థులప్రతిభ ఆధారంగానే ఎంపిక జరుగుతుందన్నారు. 224మంది అభ్యర్థులను ప్రకటించే క్రమంలో ఏకాభిప్రాయంతోనే ప్రకటిస్తామన్నారు. ఇదిలా ఉంటే మాజీ సిఎం సిద్ధరామయ్యను ఈసారి మైసూరునుంచి పోటీచేయాలని కోరినట్లు సమాచారం. కోలార్‌నుంచి కాకుండా మైసూరుకు వెళ్లాలని కోరారు. మైసూరుజిల్లాలోని వారుణ నియోజకవర్గం ఆయనకు సురక్షిత స్థానంగా చెపుతున్నారు. ఇప్పటికే సిద్ధరామయ్య అనేకపర్యాయాలు అక్కడ పర్యటించారు. నియోజకవర్గంలోని ముఖ్యనేతలు వి మునియప్ప, రమేష్‌కుమార్‌లు కూడా సిద్ధరామయ్యతో కలిసి నడుస్తున్నారు. సిద్ధరామయ్య 2013లో గెలిచారు. ఆ తర్వాత తన కుమారుడి కోసం 2018లో ఆస్థానం వదిలి వేసారు.ఆతర్వాత చాముండేశ్వరి,బాదామి స్థానాలనుంచి పోటీ చేసారు.స్వల్పమెజార్టీతో బాదామినుంచి బయటపట్టారు. ఒబిసి ఓట్ల సమీకరణలో ఇపుడు కసరత్తులు ముమ్మరంచేసారు. మొత్తం ఓటర్లలో 50 శాతం ఒబిసిలే ఉన్నారు. అయితే పైకి హైకమాండ్ చెప్పినట్లే నడుచుకుంటామని చెపుతున్నా వారుణ స్థానం నుంచే పోటీకి సిద్ధరామయ్య కసరత్తులు ముమ్మరం చేసినట్లు సమాచారం.

# జి20 ప్యానెల్ సమావేశంలో బిజెపి ఎంపిలు, రాహుల్ మధ్య వాగ్యుద్ధం



**న్యూఢిల్లీ, మార్చి 19:** లండన్‌లో భారతప్రజాసామ్యవ్యవస్థపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు జి20 స్థాయీ సంఘం సమావేశంలో రాహుల్‌గాంధీ బిజెపి ఎంపిలనుంచి తీవ్ర నిరసన ఎదుర్కొన్నారు. విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక ప్యానెల్ సమావేశంలో ఇతర పార్టీల ఎంపిలతోపాటు వాయినాడు ఎంపిగా కాంగ్రెస్‌నుంచి రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. సమావేశంలో ఒపక్క విదేశాంగమంత్రి జి20 సమావేశం ఏర్పాట్ల వివరాలను వెల్లడిస్తున్న తరుణంలోనే బిజెపి ఎంపి జివిఎల్ నరసిం హారావు జోక్యం చేసుకుని విదేశాల్లో భారత ప్రజాస్వామ్య వ్యవస్థను కించపరిచేవిధంగా మాట్లాడిన రాహుల్ క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్‌చేసారు. బిజెపి చెపుతున్నట్లుగా తానేమి దేశవ్యతిరేక వ్యాఖ్యలుచేయలేదని, జాతి వ్యతిరేకిని కాదని రాహుల్ సమావేశంలో వివరణ ఇచ్చారు. అంతేకాకుండా తాను ఏదేశాన్ని కూడా జోక్యంచేసుకోవాలనికూడా విజ్ఞప్తిచేయలేదని స్పష్టంచేసారు. రాహుల్ సమావేశం ప్రారంభంలో ఎలాంటి వ్యాఖ్యలుచేయలేదు. అయితే వివిధ అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. దీనితో బిజెపి ఎంపిలు మధ్యలో జోక్యంచేసుకుని రాహుల్ వ్యాఖ్యలకు అడ్డుతగిలారు రాహుల్‌వ్యాఖ్యలకు బిజెపి ఎంపిలు స్పందిస్తూ ఇది సరైన వేదిక కాదని చెప్పడంతో రాహుల్, ఇతర ఎంపిలమధ్య తీవ్ర వాగ్వాదంచోటుచేసుకుంది. కమిటీఛైర్మన్ విదేశాంగమంత్రి జైశంకర్ జోక్యం చేసుకుని సమావేశం అంశాలకు సంబంధించి మాత్రమే మాట్లాడాలని కోరారు. అంతకుముందు బిజెపి ఎంపిలు కూడా మాట్లాడుతూ అనేక మంది నాయకులు భారత్ జి20 అధ్యక్షస్థానం వహించడం వంటి కీలక అంశాలను పక్కదారి పట్టించాలనిచూస్తున్నారని విమర్శించారు. భారత ప్రజాస్వామ్యవ్యవస్థలో అత్యవసర పరిస్థితి అతిపెద్ద మచ్చవంటిదని ఎంపిలు పేర్కొన్నారు. దీనితో రాహుల్ మాట్లాడుతూ ఎంపిలు కీలక అంశాన్ని కాదని మాట్లాడుతున్నారని చెప్పిన తర్వాత విదేశాంగమంత్రి జోక్యం చేసుకుంటూ రాహుల్ ఏం చెప్పాలనుకున్నా పార్లమెంటులోనే చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్, టిఎంసి ఎంపి శతృఘ్నసిన్హా, శివసేన నేత ప్రియాంక చతుర్వేది, బిజెపి ఎంపిలు జివిఎల్ నరసిం హారావు, డిడి రాజ్‌దీప్ రాయ్, మహేశ్ జెత్మలాని, అనిల్ ఫరోజియాతదితరులు హాజరయ్యారు. లండన్‌లో రాహుల్‌చేసిన వ్యాఖ్యలకు ఆయన వెంటనే బేషరతు క్షమాపణలు చెప్పాలని నలుగురు కేంద్ర మంత్రులు పార్లమెంటు బయట మాట్లాడుతూ డిమాండ్ చేసారు. భారత్‌లోప్రజాస్వామ్యం ముప్పుఎదుర్కొంటున్నదన్న వ్యాఖ్యలపై వారు ధ్వజమెత్తారు. లండన్‌లో మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణక్రమం ఇపుడు ప్రమాదంలో ఉందని దేశంలోని రాజ్యాంగ సంస్థలపై మూకుమ్మడి దాడులు జరుగుతున్నాయని రాహుల్ విమర్శించారు.

# ఇమ్రాన్, పిటిఐ నేతలు 12 మందిపై ఉగ్రవాద కేసులు నమోదు



**ఇస్లామాబాద్, మార్చి 19:** పాకిస్థాన్‌లో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆయన మద్దతుదారులు 12 మందిపై విధ్వంసం, ఉద్రిక్తతలకు పాల్పడ్డారన్న అభియోగాలపై పాక్‌పోలీసులు ఉగ్రవాదనేరాలపై కేసులునమోదుచేసారు. విధ్వంసం, సెక్యూరిటీ సిబ్బందిపై దాడి, జ్యుడిషియల్‌కాంప్లెక్స్ బయట అశాంతిని రేకెత్తించారని వారిపై ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. ముందురోజు ఇస్లామాబాద్ కోర్టుకాంప్లెక్స్‌వద్ద పెద్ద ఎత్తున ఘర్షణలు చోటుచేసుకున్నాయి. లాహోర్‌నుంచి ఇస్లామాబాద్ కోర్టుకు హాజర్యేందుకు ఇమ్రాన్ ఖాన్ తోషాఖానా కేసు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగానే పిటిఐ కార్యకర్తలు, పోలీసులమధ్య తీవ్రస్థాయి ఘర్షణలు చోటుచేసుకున్నాయి. 25 మంది పోలీసులు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. దీనితో అదనపు జిల్లా జడ్జి జాఫర్ ఇక్బాల్ కోర్టు విచారణను ఈనెల 30వ తేదీకి వాయిదా వేసారు. ఇమ్రాన్‌ఖాన్‌తోపాటు వాంటెడ్ పిటిఐ నాయకులు, 17 మంది కీలకనేతలపై ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. కార్యకర్తలు పోలీస్ చెక్‌పోస్టును ధ్వంసం చేసారని, జ్యుడిషియల్ కాంప్లెక్ ప్రధాన ద్వారాన్ని కూడా ధ్వంసంచేసారని పోలీసులు తెలిపారు. మొత్తం ఇప్పటివరకూ 18 మందిని అరెస్టుచేసారు. ఉద్రిక్తతలు, హింస, రాళ్లు రువ్వడం వంటి ఆరోపణలపై కేసులు నమోదుచేసారు. అంతేకాకుండా ఈసంఘటనలో రెండు పోలీస్ వాహనాలు, ఏడు మోటారుసైకిళ్లు కూడా ధ్వంసం అయ్యాయి. ఎస్‌హెచ్ఒ అధికార వాహనాన్ని కూడా ధ్వంసంచేసినట్లు తేలింది. 70ఏళ్ల ఇమ్రాన్‌ఖాన్ లాహోర్‌నుంచి ఇస్లామాబాద్‌కోర్టుకు భారీ కాన్వాయ్‌తో వచ్చారు. విచారణకు హాజరువుతున్న క్రమంలోనే సుమారు పదివేలమంది సాయుధ పంజాబ్‌పోలీసు సిబ్బంది ఖాన్ జమాన్‌పార్క్ నివాసంపై దాడిచేసారు. డజన్లకొద్దీ పార్టీ కార్యకర్తలను అరెస్టుచేసారు. బారికేడ్లను, షామియానాలను తొలగించి వందలాదిమంది మద్దతుదారులను అక్కడినుంచి పంపించివేసారు. తోషాఖానా కేసులో ఇమ్రాన్‌ను అరెస్టుచేస్తారన్న సమాచారంతో వేలాదిగా పిటిఐ కార్యకర్తలు ఇమ్రాన్ జమాన్‌పార్క్ నివాసానికి చేరుకో వడంతో ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇంటిగేటును ధ్వంసంచేసి ఇంట్లోకి ప్రవేశించారని, తర్వాత ఇంటిని మొత్తం సోదా చేసినట్లు ఇమ్రాన్ ఆరోపించారు. ఇంట్లో తన సతీమణి ఒక్కరే ఉన్న తరుణంలో పంజాబ్‌పోలీసులు విధ్వంసం సృష్టించారన్నారు. లాహోర్‌లోని ఈ పోలీస్ ఆపరేషన్‌లో పదిమంది పిటిఐ కార్యకర్తలు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. పిటిఐ నాయకుడు ఫవద్‌చౌదరి మాట్లాడుతూ పోలీస్ అధికారులపై ఫిర్యాదులుచేసామని, కేసులునమోదుకు కృషిచేస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించి న్యాయవాదుల బృందాన్ని కూడా పిలిపించారు. ఇమ్రాన్‌ఖాన్ నివాసంలోకి వెళ్లకూడదన్న హైకోర్టు ఆదేశాలను సైతం పోలీసులు ధిక్కరించారని, కొన్ని వస్తువులను చోరీ చేసారని, జ్యూస్ బాక్సులను తీసుకుపోయారని, అమాయకులను హింసించారని ఫవద్ చౌదరి ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడం క్షమించరాని నేరమని, హైకోర్టు తన ఉత్తర్వులను పరిరక్షించాల్సిన అవసరం ఉందని, అక్రమదాడుల పోలీస్ అధికారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు.

# న్యాయవ్యవస్థ స్వతంత్రత పరిరక్షణకే కొలీజియం: న్యాయమంత్రి రిజిజు వ్యాఖ్యలపై చీఫ్ జస్టిస్ కౌంటర్



**న్యూఢిల్లీ, మార్చి 19:** శాసన కార్యనిర్వాహక న్యాయవ్యవస్థలకు దిశానిర్దేశం చేసేది రాజ్యాంగమేనని ఆమూడింటి బాధ్యతలకు సంబంధించి లక్ష్మణరేఖ ఉంటుందని కేంద్ర న్యాయశాఖమంత్రి కిరణ్‌రిజిజు చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టించాయి. పాలనాపరమైన నియామకాల్లో జడ్జిలు జోక్యం ఉంటే న్యాయవిధులు ఎవరు నిర్వహిస్తారన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై అడిగిన ప్రశ్నకు ఆయన స్పందించి వ్యాఖ్యలు చేసారు. దేశ వ్యతిరేక ముఠాలో భాగస్వాములైన కొందరు సామాజికవేత్తలు కొద్దిమంది మాజీ జడ్జిలు కోర్టులు విపక్ష పాత్రపోషించాలని కోరుతున్నాయన్న కిరెన్‌రిజిజు వ్యాఖ్యలపై సుప్రీంప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఘాటుగా స్పందించారు. న్యాయమూర్తుల నియామకం కోసం ఏర్పాటుచేసుకున్న కొల్లిజియం ఉత్తమమైన వ్యవస్థ అని సమర్థించారు. న్యాయశాఖమంత్రితో తాను వాదనలు చేయాలనుకోవడంలేదని, ఆయన అభిప్రాయం ఆయనది నా అభిప్రాయం నాది అని అన్నారు. భిన్నాభిప్రాయాలుంటే తప్పులేదని, న్యావ్యవస్థలోనే కాదు ప్రభుత్వంలోనూ అభిప్రాయబేధాలు ఉన్నాయన్నారు. కొల్లిజియం ప్రధాన లక్ష్యం న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించడమేనని, బాహ్య ప్రభావాల నుంచి దానికి రక్షణ కవచం ఏర్పాటు చేసుకోడమేనని సిజెఐ అన్నారు. వ్యవస్థనను ఉన్నది ఉన్నట్లుగా ముందుకు తీసుకెళ్లడమే ప్రధాన న్యాయమూర్తిగా తన బాధ్యతన్నారు. జడ్జిల నియామకాలకు సరైన నిబంధనలు పాటిస్తున్నామన్నారు. తీర్పుల్లో ఇతరులజోక్యంపైమాట్లాడుతూ ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న దానిపై ప్రభుత్వంనుంచి ఒత్తిడి ఉండగదని, న్యాయమూర్తిగా నా 23 ఏళ్లకెరీర్‌లో ఏకేసులోను పలానా తీర్పు ఇవ్వాలని ఎవ్వరూ తనకు చెప్పలేదన్నారు. సోషల్ మీడియాలో న్యాయమూర్తులపై వస్తున్న ట్రోలింగ్స్‌పై చీఫ్ జస్టిస్ స్పందిస్తూ అలాంటి వ్యంగ్యాస్త్రాలు తమను ప్రభావితం చేయలేవన్నారు. మాజీ సిజెఐ జస్టిస్ యుయు లలిత్ కొల్లిజియం వ్యవస్థ ఆదర్శప్రాయమైనదని పేర్కొంటే మరో మాజీ సిజెఐ జస్టిస్ ఎస్ఎబాబ్డే దానిని సమర్థిస్తూనే ప్రభుత్వ అభిప్రాయం కూడా కీలకమేనని వ్యాఖ్యానించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1070, మృతి ఇద్దరు

### దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,95,420

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి 19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 1070 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,95,420కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,58,703 మంది కోలుకోగా 5915 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,802కుచేరినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీరేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనాకారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్‌కేసులసంఖ్య 81,39,501కిచేరగా,79,89,909 మందివరకు కోలుకున్నారు.1,48,428మందిప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 68,32,273కి చేరింది.అందులో 67,58,924 మంది కోలుకున్నారు.71,594మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య40,75,375కిచేరింది.అందులో40,34,481మందికోలుకోగా 40,317 మందిమరణించారు.తమిళనాడులోకరోనాబాధితులసంఖ్య 35,95,528 కి చేరింది.అందులో35,57,149మందికోలుకోగా38,050మంది మరణించారు.

## 68.24కోట్లకు పెరిగిన కేసులు: 68.19 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, మార్చి 19:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి.కొత్త కొత్త ఉపవేరియంట్లు వెలుగులోకి వస్తుండటంతో ప్రజానీకం మరింత కలవరపడుతోంది. చిన్నదేశాల్లో అయితే ఈఆందోళన మరింత ఎక్కువగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 68.24కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.19 లక్షలమందిచనిపోయారు. మరో 40,190 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.53కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతమవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.73కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.25 లక్షలమంది చనిపోయారు. మరో 6459 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 24.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.09 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు.ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.53 కోట్లమందికికరోనాసోకి 16.17 లక్షలమంది చనిపోయారు. మరో 7413 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.89 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 21.49 కోట్లకుపైగానమోదు కాగా 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,528మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.81 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,187 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.67లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా 2,58,622 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,66,939 మందిపరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా ఉన్న బాధితుల్లో ఇప్పటివరకూ 26,476 మంది చనిపోయారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 1,27,009మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్సపొందుతూ సతమతం అవుతున్నారు.

# భారత్‌లో అమెరికా రాయబారిగా ఎరిక్ గార్సెట్టీ



**వాషింగ్టన్, మార్చి 19:** రెండేళ్లకుపైగా సుదీర్ఘ విరామం తర్వాత అమెరికా భారత్‌లో తన రాయబారిని నియమించింది. లాస్‌ఏజెంల్స్ మేయర్‌గా పనిచేసిన ఎరిక్ గార్సెట్టీని భారత రాయబారిగా నియమిస్తున్నట్లు వైట్‌హౌస్ అధికారులు ప్రకటించారు. సెనేట్‌లో కూడా 52:42 ఓట్లతేడాతో ఆమోదం లభించింది. దీనితో మరి కొన్ని రోజుల్లోనే ఆయన ఢిల్లీలోని రాయబార కార్యాలయానికి వస్తున్నట్లు స్పష్టం అయింది. 2021 జనవరిలో కెన్నెత్ సెస్టర్ పదవీకాలంముగిసిన తర్వాత ఇప్పటివరకూ భారత్‌లో అమెరికారాయబారిని నియమించలేదు. 1993లో 14 నెలలపాటు అమెరికా ఢిల్లీలో రాయబారిని నియమించలేదు. అప్పట్లో ఏడాదికంటే తక్కువకాలమే భారత రాయబారిగాపనిచేసిన థామస్ పికెరింగ్‌ను మాస్కోకు బదలీచేసాక క్లింటన్‌ప్రభుత్వంమళ్లీ ఎవరినీ నామినేట్‌చేయలేదు. 1993 మార్చినుంచి 1994 ఆగస్టు మధ్య అమెరికా విదేశాంగ అధికారి ఒకరు అదనంగా భారత రాయబారి బాధ్యతలుపర్యవేక్షించారు. అమెరికా అంతర్గత రాజకీయాలవల్లనే సుదీర్ఘకాలం రాయబారిని నియమించకపోవడానికి కారణమని తెలుస్తోంది. వాస్తవానికి గార్సెట్టీని 2021 జులై తొమ్మిదనే అధ్యక్షుడు జోబైడెన్ నామినేట్ చేసారు. కానీ సేనేట్ ఆమోదం కోసం 20 నెలల సమయం పట్టింది. డెమొక్రాట్‌పార్టీకి చెందిన గార్సెట్టీ బైడెన్‌కు అత్యంత విధేయుడు. బైడెన్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కీలకపాత్రపోషించాడు. బైడెన్ కేబినెట్‌లో చోటు లభిస్తుందని అంచనాలు కూడా వచ్చాయి. గార్సెట్టీ అమెరికానేవీలో అధికారిగా 12ఏళ్లపాటు పనిచేసారు. 2013లోలాస్‌ఏంజెల్స్ మేయర్‌గా ఎన్నికయ్యారు.తొలియూదు జాతీయుడుగా ఎరిక్ రికార్డు సాధించాడు. తొమ్మిదేళ్లపాటు ఆయన మేయర్‌గా పనిచేసారు.

# ఎక్స్‌ప్రెస్‌వేపై బస్సు ప్రమాదం

## 17 మంది మృతి,30 మందికి గాయాలు



**ఢాకా, మార్చి 19:** ఢాకాసమీపంలో జరిగిన ఘోరమైన బస్సు ప్రమాదంలో కనీసం 17 మంది చనిపోగా మరో 30 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. అత్యంత వేగంగా వెళుతున్న బస్సు అదుపుతప్పి రోడ్డుపక్కనే దిగబడి పోయింది. మృతులసంఖ్య మరింతగాపెరిగేప్రమాదం ఉంది. తీవ్ర గాయాలపాలయిన వారిని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ బస్సును ఎమాద్ పరిబాహన్ సంస్థ నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మదారిపూర్‌పోలీస్ ఎస్‌పి ఎండి మసూద్ ఆలమ్ మాటాడుతూ గాయాలపాలయిన వారిని వివిధ ఆసుపత్రులకు తరలించినట్లు తెలిపారు. నిర్లక్ష్యంగా నడపడం, మెకా నికల్ వైఫల్యం కూడా తోడయిందని ఎస్‌పి తెలిపారు. ఫరీద్‌పూర్ డిప్యూటి అసిస్టెంట్ ఫైర్ డైరెక్టర్ షిప్లూ అహ్మద్‌మాట్లాడుతూ బస్సు టైర్లు పంక్చర్ కావడంతో అదుపుతప్పి గుంతలోకి పడిపోయిందని, వేగంగా పడిపోవడంతో మృతుల సంఖ్య భారీగా ఉందని అన్నారు. మృతులను, గాయాలపాలయినవారిని ఇప్పటికీ గుర్తించలేదని తెలిపారు.

షోనాడంగా బస్ కౌంటర్ ప్రతి నిది ఎండి సాబుజ్‌ఖాన్ మాట్లాడుతూ ఎమాద్ పరిబా హన్ బస్సు ఢాకాకు 43 మంది ప్రయాణీకులతో బయలు దేరిందని తెలిపారు. బంగ్లాదేశ్‌లో రోడ్డుప్రమాదాలు నిత్య కృత్యంగా మారాయి. వాహనాలను సరైనరీతిలో నిర్వ హించలేకపోవడం, ఎప్పటికప్పుడు సర్వీసు చేయిం చకపోవడం రోడ్ల దుస్థితి కారణం తోడవుతుంటే డ్రైవర్లకు సరైన శిక్షణ లేకుండానే బస్సులను అప్పగిస్తుండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు పోలీస్, ఫైర్ అధికారులు పేర్కొంటున్నారు.

# బిజెపి షిండేవర్గంలో బయలుదేరిన చిచ్చు

## బిజెపి చీఫ్ వ్యాఖ్యలపై షిండే వర్గం ఫైర్



**ముంబయి, మార్చి 19:** మహారాష్ట్రలో శివసేనను చీల్చి బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏక్‌నాథ్‌షిండే వర్గానికి షాక్ తగిలింది. రాష్ట్ర బిజెపి చీఫ్ చంద్రశేఖర్ బావన్‌కులే మాట్లాడుతూ బిజెపి, ఏక్‌నాథ్‌షిండే శివసేనలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకుగాను కేవలం 48 స్థానాలు కేటాయిస్తామని చెప్పడం అగ్నికి ఆజ్యంపోసింది. మొత్తం 288 స్థానాల్లో సేనకు 48 స్థానాలు కేటాయించడంపైనే షిండే వర్గం ఫైర్ అవుతోంది. బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో బావన్‌కులే మాట్లాడుతూ సీట్ల పంపకం వివరాలు ఖరారుకాలేదని తన ప్రసంగాన్ని తప్పుగా అర్థంచేసుకున్నారని, మీడియాలో తప్పుగా వచ్చిందని సర్దుబాటుచేసుకున్నారు. శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ మాట్లాడుతూ సేన కనీసం 130నుంచి 140స్థానాల్లో పోటీచేస్తుందని, సేన అభ్యర్థులకు గెలిచే స్థానాల్లోనే పోటీ ఉంటుందని అన్నారు బిజెపి తమకంటే పెద్దపార్టీ అని బిజెపని మరికొన్ని స్థానాలకు పోటీచేసే హక్కు ఉంటుందని, అయితే శివసేనపరంగా తాము కనీసం 125స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అంతేకాకుండా భవాంకులే ఇప్పటినుంచే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అర్థరహితమని అన్నారు. ఇదేమీ షిండేవర్గం కాదని, బాలాసాహెబ్ స్థాపించిన శివసేన అని గైక్వాడ్ చెప్పారు. బిజెపి శివసేన పొత్తులు బాలాసాహెబ్‌తోనే ప్రారంభం అయ్యాయని, మా పొత్తులు అన్నీ కూడా ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షా, డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌తోనే అని అన్నారు. ఇక పొత్తులపరంగా చూస్తే ఈ నాయకులే నిర్ణయిస్తారన్నారు. వీరుకాకుండా మరొకరు ఎవ్వరూ కూడా వీటిని ప్రకటించలేరని, అందువల్ల భవాంకులే వ్యాఖ్యలకు అర్థంలేదని అన్నారు.

# శరీరాకృతి కోసం మహిళల్లో పెరుగుతున్న అనవసర అపోహాలు

## శస్త్రచికిత్సల కోసం రూ. నాలుగు నుంచి 15 లక్షల వ్యయం

**ముంబయి, మార్చి 19:** మారుతున్న ఆధునిక పోకడలు, మరింత స్లిమ్‌గా కనిపించాలన్న ఆతృతలో ఆధునిక మహిళలు తమ స్థన పరిమాణాన్ని కూడా తగ్గించుకునేందుకు తహతహలాడుతున్నారు. భారీగా కనిపించే స్థన పరిమాణం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అందువల్లనే వీటిలో పెరిగిన కొవ్వును తొలగించడంద్వారా వాటి సైజునను కూడా తగ్గించుకునేందుకు వైద్యులను ఎక్కువ సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. వీటివల్ల శారీరక సమస్యలు కూడా తమకు అధికం అవుతున్నాయని, మానసిక వ్యాకులత కూడా పెరుగుతున్నట్లు ఈ మహిళలు చెపుతున్నట్లు ఓసర్వేలో తేలింది. 2021 సంవత్సరంలో సుమారు 15 వేలమంది మహిళలు దేశంలో తమ స్థనాల్లోపెరుగుతున్న కొవ్వును తొలగించుకుని పరిమాణం కూడా తగ్గించుకునేందుకు శస్త్రచికిత్సలుచేయించుకున్నట్లు తేలింది. రానురాను ఈసంఖ్య 31,608కి చేరిందని ఈ మహిళల్లో ఎక్కువమంది బ్రెస్ట్ ఇంప్లాంట్స్ చేయించుకున్నవారేనని తెలుస్తోంది. అయితే ఈ స్థనాల పరిమాణం తగ్గించుకునే సర్జరీల తర్వాత దుష్ఫలితాలు కూడా ఎక్కువవుతున్నాయి. కండరాల నొప్పులు, మందగించడం, మెడనొప్పి, తలనొప్పి, భుజాలనొప్పి, దిగువ భాగంలోనొప్పులు, చర్మవ్యాధులు అనేకం ఎదురవుతున్నట్లు కూడా వైద్యరంగ నిపుణులు చెపుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 2020లో 4,26,363 మంది తమ పరిమామాణాలను తగ్గించుకునే శస్త్రచికిత్సలు చేయించుకున్నట్లు సమాచారం. స్థనాల తగ్గింపునకు 15,420 మంది శస్త్రచికిత్సలు చేయిం చుకుంటే 31,608 మంది తమ స్థనపరిమాణం పెంచు కునేందుకు చికిత్సలు తీసుకున్నట్లు తేలింది. అదే ప్రపంచ వ్యాప్తంగా అందిన వివరాలప్రకారం మొత్తం 16,24, 281 మంది స్థనాల పరిమాణాన్ని పెంచుకునేందుకు వైద్యులను సంప్రదించి చికిత్సలుపొందినట్లు తేలింది. ముంబయిలోని జుహువద్ద ఉన్న నానావతి ఆసుపత్రి వైద్యనిపుణులు డా.దేవ్‌యాని బార్వే మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో తాను ఎన్నో శస్త్రచికిత్సలుచేసినట్లు తెలిపారు. ప్లాస్టిక్‌సర్జన్ డా. అనిల్ టిబ్రేవాలా మాట్లా డుతూ స్థనపరిమాణం తగ్గించుకునే శస్త్రచికిత్సలకే ఎక్కువ డిమాండ్ పెరుగుతున్నదని, అలాగే చిన్నసైజుపరిమాణంలో ఉన్న స్థనాలను పెంచుకునేందుకు కూడా శస్త్రచికిత్సలు కోరుతున్నవారి సంఖ్య గడచిన మూడేళ్లుగా పెరుగుతోందని చెప్పారు. వారి శరీరాకృతికి తగినట్లుగా స్థనపరిమాణం లేకపోవడంతో ఎక్కువమంది శస్త్రచికిత్సలను ఆశ్రయిస్తున్నట్లు డా.బార్వే తెలిపారు. కొందరు మహిళల్లో టైట్‌బ్రాలు ధరించడంవల్ల కూడా శస్త్రచికిత్సల అనంతరం మచ్చలు ఏర్పడి, చర్మ వ్యాధులు వస్తున్నాయని, ఫలితంగా అల్సర్లు కూడా వస్తున్నట్లు డా.బార్వేతెలిపారు. వీటివల్ల మొట్టమొదటగా వచ్చే శారీరకరుగ్మత భుజాల నొప్పులని డాక్టర్ టిబ్రేవాలా తెలిపారు. మారుతున్న కాలంలో ఇపుడు కొందరు హార్మోనల్ పిల్స్, క్రీములు, స్టెరాయిడ్లు ప్రత్యామ్నాయ మార్గాల్లో వేలాదిరూపాయలు ఖర్చుచేసి ఆరోగ్యం పాడుచేసుకుంటున్నట్లు కూడా ఈ వైద్యనిపుణులు హెచ్చరించారు. సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రుల్లో ఈతరహా శస్త్రచికిత్సలకు నాలుగు లక్షలనుంచి 15లక్షలవరకూ ఖర్చవుతోంది. అయినా కూడా మహిళలు ఈ శస్త్రచికిత్సలవైపే ఎక్కువ మొగ్గు చూపిస్తున్నారు.

## ఈక్వెడార్, పెరూలో భారీ భూకంపం

### 15 మంది మృతి, వందలమందికి గాయాలు

**క్విటో, మార్చి 19:** ఈక్వెడార్, పెరూలో భారీ భూకంపం సంభవించింది. ఈ భూకంపం ధాటికి 15మంది చనిపోగా, వందలమంది గాయపడ్డారు. ఈక్వెడార్‌లో 14 మంది, పెరూలో ఒకరు మృతి చెందారు. ఈక్వెడార్‌లో 126మంది గాయపడ్డారు. పలు భవనాలు నేలమట్టం కాగా, భారీ ఆస్తి నష్టం జరిగింది. రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 6.8గా నమోదైందని అమెరికా జియోలాజికల్ సర్వే పేర్కొంది. భూకంప కేంద్రం గ్వాయాక్విల్ నగరానికి 50 మైళ్ల దూరంలోని పసిఫిక్ తీరంలో ఉన్నట్లు గుర్తించారు. ఈక్వెడార్‌లోని భూకంపం బాధితులకు పోలీస్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించి వైద్యం అందిస్తున్నారు.



ఈక్వెడార్ అధ్యక్షుడు గ్విల్లెర్మో లాసో ఆదివారం భూకంపం ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. మచాలాలో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాధితులను పరామర్శించారు.

# జగన్ మళ్లీ గెలిచే పరిస్థితి లేదు: చంద్రబాబు



**మంగళగిరి, మార్చి 19, ప్రభాతవార్త :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ప్రజా విజయమని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రజా తీర్పును జగన్ సర్కార్‌పై తిరుగుబాటుగా చూడాలన్నారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇన్నేళ్ళు రాష్ట్రం ఏం నష్టపోయిందో ప్రజలు గమనించారని, చైతన్యం, బాధ్యతతో వచ్చి ఓట్లేశారన్నారు. నాలుగేళ్ళలో జగన్ విధ్వంస పాలన కొనసాగించారని చంద్రబాబు విమర్శించారు.

**జగన్ సొంత నియోజకవర్గంలోనూ తిరుగుబాటు :** జగన్ బాధ్యతలేని వ్యక్తి మోసాలు చేయడంలో దిట్ట. ఆయనిది ధనబలం, రౌడీయిజం, అవి ఎప్పటికి శాశ్వతం కాదు. వచ్చే ఎన్నికల్లోజగన్ మళ్ళీ గెలిచే పరిస్థితి లేదు. ఉగాది పంచాంగాన్ని ప్రజలు రెండురోజుల ముందే చెప్పారు. జగన్ అక్రమాలను నమ్మి వాటితోనే ముందుకెళ్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్ని అవకతవకలకు పాల్పడాలో అన్నీ చేశారు. ప్రతిపక్ష పార్టీల నేతలు మాట్లాడితే కేసులు పెట్టించి వేధించారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలోనూ తిరుగుబాటు ప్రారంభమైంది. నేరాల్లో అధికారులను భాగస్వామ్యం చేస్తునా న్రు. వైసీపీ పాలనలో కార్యనిర్వాహక వ్యవస్థ నిర్వీర్యమయ్యే పరిస్థితి నెలకొంది. సీఎస్ సహా అధికారులను కోర్టులు చీవాట్లు పెట్టే పరిస్థితి వచ్చింది. శాసనసభ, మండలిని ప్రహసనంగా మార్చారు, కోర్టులు, జడ్జిలను బ్లాక్‌మెయిల్ చేసే విధంగా ప్రవర్తించారు.

**ఓటమిని అంగీకరించలేని పరిస్థితిలో వైసీపీ:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అ క్రమాలకు పాల్పడ్డారు. 5తరగతి చదివిని వ్యక్తికి ఓటుహక్కు కల్పించారు. ఓటుకు రూ.10వేలు, వెండి నగలు ఇచ్చి మభ్యపెట్టారు. టిడిపిప్రచారం నిర్వహించకుండా అడ్డంకుల సృష్టించారు. ఎన్నికల్లో దొంగ ఓట్లు నివారించడం పెద్దసమస్యగామారింది. కౌంటింగ్‌లో హాల్లోనూ అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు పులివెందుల నుంచి మనుషులను పంపారు. పోరాడి చివరకు టిడిపి అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించినా డిక్లరేషన్ ఇవ్వలేదు. రీకౌంటింగ్ చేయాలని ఒత్తిడి తెచా చ్రు. ఓటమిని అంగీకరించలేని పరిస్థితి వైసీపీది. మీ పని అయిపోయింది. ఇకపై మీ ఆటలు సాగవని వైసీపీని ఉద్దేశించి చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కుండపోత వర్షం: లెక్క చేయక కదలి వచ్చిన భక్త జనం



**శ్రీకాళహస్తి, మార్చి 19 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆదివారం పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు కదలి తరంగాల్లా కదలి రావటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి కుండపోతగా వర్షం కురుస్తున్నా లెక్క చేయక భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. ఉదయం దర్శనానికి పూజలకు వెళ్ళాల్సిన భక్తులు వెళ్ళలేక ఇబ్బందులు పడ్డారు. ఆలయంలోపలకు వెళ్ళిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోనకుండా ఇఓ వికెసాగర్‌బాబు ఏర్పాట్లు చేపట్టారు. తన సిబ్బందిని జాగ్రుత పరచారు.

**వర్షంతో అతలాకుతలం:** శ్రీకాళహస్తి పట్టణంలో ఆదివారం ఉదయం 6గంటల నుంచి 8గంటల వరకు కుండపోతగా వర్షం కురిసింది, దాంతో వచ్చిన భక్తులు నిలబడటానికి నీడ లేక తల్లడిల్లారు. ఆలయానికి నాలుగుమాడావీధుల్లో లాడ్జిల్లో నుంచి రావాలంటే ఇబ్బంది పడ్డారు. ఇక ఆలయంలోనికి ప్రవేశించిన భక్తులకు లీకేజిల ఇబ్బంది తప్పలేదు. ఆలయం జారుడు బండలా మారింది. ఇక ఉదయం నుంచి రాహుకేతుదోష నివారణ పూజలకు తండోపతండాలుగా వచ్చారు. పూజలు చేయించుకున్న భక్తులు వర్షంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**అవినీతికి కాదేది అనర్హం:** ఆలయాలు నీతి నిజాయితి నిలయాలంటారు. కానీ పుణ్యక్షేత్రాలు వ్యాపార కేంద్రాలుగా మారాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో అవినీతికి కాదేది అనర్హం అన్నట్లు మారింది. ఆదివారం ఐఆర్‌ఎస్‌కు సంబంధించిన ఓ అధికారి రాహుకేతుదోష నివారణ పూజలకు వచ్చారు. పూజలు చేయించుకున్న ఆయన రూ.50లు దక్షణ ఇచ్చారు. అయితే అర్చకులు హుండీల్లో వేయమనటంతో ఫిర్యాదు చేసారు. ఇక్కడి అర్చకులు వేలల్లోనే తీసుకుంటారని వాపోతున్నారు. కాగా ఆలయ ఇఓ వి కె సాగర్‌బాబు దళారుల కట్టుబాటుకు అన్ని చర్యలు తీసుకుంటున్నా దళారి వ్యవస్థ పిఆర్‌ఓన కార్యాలయం నుంచే ప్రారంభమౌతుంది. ఇక్కడ కొందరు దళారులు దోచుకుంటున్నారు. ఇది మామూలుగా మారింది.

**పాతికవేల మంది దర్శనం:** ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు ఆదివారం మధ్యాహ్నం వరకు పాతిక వేల మంది దర్శనం చేసుకున్నట్లు వివరించారు. రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలకు పైగా జరిగినట్లు తెలిపారు. ఇక అభిషేకాలకు సంబంధించి రికార్డు స్థాయిలో జరిగినట్లు వివరించారు.

# గృహసారధులు సైనికుల్లా పనిచేయాలి

## జగ్గయ్యపేట ఎంఎల్‌ఎ సామినేని ఉదయభాను



సభలో ప్రసంగిస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మార్చి 19, ప్రభాతవార్త:** జగనన్న సంక్షేమ రాష్ట్రంలో గృహసారధులు అత్యంత కీలకమైన విధులు నిర్వర్తించాలని, సైన్యం మాదిరిగా కష్టపడాలని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఆదివారం సాయంత్రం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉదయభాను పట్టణ వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులకు ముఖ్యమైన సూచనలిచ్చారు. పేదల సంక్షేమం విషయంలో రాజీలేని వైఖరిని అవలంబిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పాలన, అభివృద్ధి పథకాల గురించి ప్రతి గడపకు తీసుకువెళ్ళి వారికి అవగామన కల్పించాల్సిన బాధ్యత గృహసారథులదేనన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు సమన్వయంతో కలిసి పనిచెయ్యాలన్నారు. తద్వారానే ఆయా కార్యక్రమ ఆల పథకాలు విజయవంతం అవుతాయన్నారు. గత టిడిపి ప్రభుత్వం చేసిన మోసాలు, ప్రస్తుత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం చేపట్టిన మేలు గురించి కూడా ప్రజలకు తెలియజెప్పాలన్నారు. ఒక్కో గృహసారథి రోజుకు పది ఇండ్ల వంతున ఏడు రోజుల్లో 70 ఇండ్లు పూర్తిచెయ్యాలన్నారు. లబ్ధిదారుల అనుమతితో వారి ఇంటికి స్టిక్కర్ అతికించాలని సూచించారు. సిఎం సహకారంతో జగ్గయ్యపేట అభివృద్ధి జరుగుతుందని, కృష్ణానదిపై వంతెన, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి, పట్టణ ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, ఊర చెర్వు అభివృద్ధి ఇంకా ఎన్నో కార్యక్రమాలను చేపడుతూ అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామన్నారు. కాగా కార్యక్రమంలో ఉదయభాను తనయుడు, నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్లు టి ప్రభాకర్, హాఫీజున్నీసా, యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, మాజీ యార్డు చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్రరావు తదితర వైఎస్ఆర్‌సిపి ముఖ్య నాయకులు, యార్డు డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు సమావేశంలో పాల్గొన్నారు.

# టిడిపికి పట్టభద్రుల పట్టాభిషేకం

## ఈ విజయం దేనికి సంకేతం? టిడిపి అధికారానికి రాచబాటా?

**ఆదోని, మార్చి19, ప్రభాతవార్త:** విద్యావంతుల విజ్ఞత, సామాజిక స్పృహ, రాజకీయ విశ్లేషణ, వివేకం, విజ్ఞత ముందు పాలకపక్షం ఎత్తులు చిత్తు అయ్యాయి. సంక్షేమ పథకాలు, పద్మవ్యూహాలు, ప్రలోభాలు పటాపంచలయ్యాయి. పైనుంచి కింది వరకు అధికార పార్టీ కన్నుసన్నుల్లో పనిచేసే అధికార యంత్రాంగం కాకతీరిన ఖద్దరే ఉన్నా, పట్టభద్ర శాసన మండలి ఎన్నికల్లో ఓటమిని మాత్రం తప్పించుకోలేకపోయాయి. మూడు స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు పరాజయం మూటగట్టుకున్నారు. తెదేపా గెలుపుబాట, వైకాపా పరాభవం వెనక గల కారణాలపై ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యే క కథనం. నేటి శాసన మండలి, ఉపాధ్యాయ, పట్టభద్రుల మండలి ఎన్నికలకు సంబంధించి ఈనెల 13న రాష్ట్రవ్యాప్తంగా ఓటింగ్ జరిగిన విషయం పాఠకులకే విధితమే. ఒకవైపు పాలకపక్షం, మరోవైపు విపక్షాలు, ఉపాధ్యాయ సంఘాలు, ఏవరికి వారు ఎత్తులు, పైఎత్తులతో మండలి సమరానికి కాలుదువ్వారు. మూడు రోజుల పాటు కొనసాగిన ఈకౌంటింగ్ ఉత్కంఠత శనివారం రాత్రితో తెరపడింది. పాలకపక్షం మాత్రం పైన మాదే, కిందమాదే అంటూ అచెంచలధీమా ప్రదర్శించింది. గత నాలుగుసంవత్సరాల పాలనలో జరిగిన జడ్పీటిసి, ఎంపిటిసి, కౌన్సిలర్ల ఎన్నికల్లో వైసీపీ అన్నింటా క్లీన్‌స్వీప్ చేసి విపక్షాల గుండెల్లో రైళ్ల పరిగెత్తించింది. అదేజోరుతో ఎమ్మెల్సీకి సన్నద్ధమైన వైసీపీకి పట్టభద్రుల ఫలితాలు చెంపపెట్టులా వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా పాలకపక్షం అనుకున్నట్టుగానే శాసన మండలి నాలుగు స్థానాలు, ఉపాధ్యాయ మండలి రెండు స్థానాలు కైవసం చేసుకున్నా, అసలైన పట్టభద్రుల సీట్లు కైవసం చేసుకోవడంలో పల్టీపడింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉత్తరాంధ్ర, తూర్పు రాయసీమ, పశ్చిమ రాయలసీమ ప్రాంతాలకు సంబంధించి 108 నియోజకవర్గాల పరిధిలో పట్టభద్రుల కౌంటింగ్‌లో ఉత్కంఠతతో వచ్చిన ఫలితాలతో పాలకపక్షం ఘోరపరాజయం పాలైంది. ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆరు నెలల ముందే ప్రకటించినా ఉపయోగం లేకుండా పోయింది. వైసీపీ ప్రభుత్వానికి బ్రహ్మాస్త్రమైన నవరత్నాలు, సంక్షేమ పథకాల పేరుతో లబ్దిదారులకు దళారీ వ్యవస్థ లేకుండా బటన్‌నొక్కి అందిస్తున్నా ఉచిత పథకాలు పట్టభద్రులను ఆకట్టుకోలేకపోయాయి. విద్యావంతుల ముందు ఆ పథకాలు నిలబడలేకపోయాయి. పాలకపక్షం ఎన్నికలపై కన్నకలలు కలగానే మిగిలిపోయాయి. ఎన్ని వ్యూహాలు, పద్మవ్యూహాలు ప్రలోభాలు పెట్టినా విద్యావంతుల ముందు ఉపయోగం లేకుండా పోయింది. నిజంగా చెప్పాలంటే ఈఎన్నికల విషయంలో ఇటు పాలకపక్షం, అటు విపక్షాలు గానీ ఏవరు కూడ గట్టిగా ప్రయత్నించలేదు. పాలకపక్షం మేమే కదా అంతా మాదే కదా ఉండేది గెలుపుగుర్రాలు కూడ మేమే అంటూ దున్నపోతు గాంభీర్యం ప్రదర్శించాయి. ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని గ్రహించిన తెదేపా పట్టం కడతారనే ఓ చిన్న ఆశ, నిరాశ నిస్పృహాలనడుమ తెదేపా కూడ కాలుదువ్వి బరిలో దిగి గత నాలుగు సంవత్సరాల పాలన వైఫల్యాలను అస్త్రంగా మలుచుకొని పైసా ఖర్చులేకుండా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చింది. పాలకపక్షం తరుపున బరిలో నిలిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు నియోజకవర్గాలకు ఒకటిరెండు సార్లు చుట్టుపు చూపుగా వచ్చివెళ్లారు తప్పితే? శ్రద్ధతో, నిబద్ధతతో పర్యటనలు చేసిన దాఖలాలు లేవు.

ఇదే కాకుండా నియోజకవర్గ వైకాపా శాసన సభ్యులు ఇంచార్జిలైనా పర్యటనలు చేశారుఅంటే అది లేదు. బహుశ పాత ఫార్ములా అనుసరిస్తు ఓటర్లుకు చివరిరోజు ఇవ్వాలిసింది ఇస్తే చాలు మనదే గెలుపు అనుకున్నారేమో మరి. అంతాచేసి శనగలు తిని చెయ్యిదులుపుకున్న చందంగా మారి ఓటింగ్ రోజు అయా కేంద్రాల్లో నిలబడ్డారు కానీ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని గ్రహించలేకపోయారు. వారికి కావాల్సిన నవరత్నాలు, ఉచిత పథకాలు కాదు రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి, నిరుద్యోగం నశించాలి, ఇచ్చిన మాట ప్రకారం ప్రతిసంవత్సరం జాబ్ క్యాలెండర్లు, నోటిఫికేషన్ వదలానే సత్యాన్ని నేతలు గమనించలేకపోయారు. పట్టభద్రులనాడి పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి. అంతేకాక మధ్యతరగతి కుటుంబ సభ్యుల సమస్యల విషయానికి వస్తే 300 యూనిట్లు కరెంటు దాటినా, 10 ఎకరాల పొలం ఉన్నా, సెకెండ్‌హ్యాండ్ అఖరుకి మారుతి 800 రూ.30 వేలకు దొరికే కారు కొన్నా ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తు ఇన్‌కం టాక్సీ కట్ అయినా మనరాష్ట్రంలో రేషన్‌కార్డు పోయిందనే వేదన గ్రాడ్యుయేట్లను వేధించింది. ఇంకొందరు భవిష్యత్తులో మాకార్డు కూడ పోతుందేమోనన్న అవేదన, అలోచనను యువతలో బలపడిందనే ఈవిషయం ఏ నాయకులు గ్రహించలేకపోయారు. ఇంకా లోతుకు పోవాలంటే సగటు వ్యక్తి ఇల్లు కట్టుకోవాలంటే ఇసుక దొరకని పరిస్థితి. ద్విచక్రవాహానంలో కుటుంబంతో సహా అయినా లేక రోజువారి పని నిమిత్తం బయలుదేరినా కిలోమీటరు దూరంలో అడుగడుగునా పోలీసులు పహారా కాస్తు అంక్షలు విధిస్తు జరిమానాలు వసూలు చేయడం, పెట్రోల్, డీజిల్‌పై అధిక పన్నులు, అఖరుకి చెత్తపై కూడా పన్నులు వేసిన ప్రభుత్వం వైసీపీ చరిత్రకెక్కింది. ఇవన్ని ఒక ఎత్తయితే ప్రభుత్వ మద్యం పాలసీపైన తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో వున్న బ్రాండ్ పేర్లు మద్యం ప్రియులు మరిచిపోయి రూ.150, రూ.200, రూ.250 లది ఇవ్వండి అనే స్థాయిలోకి మద్యం ప్రియులను దిగజార్జిదంటే ప్రభుత్వంపై ఎంతటి వ్యతిరేకత ఉందో ఇక్కడే తెలుస్తుంది. వైసీపీ పార్టీ స్థాపించినప్పటికి నుంచి అధికారం చేపట్టేంత వరకు వెన్నుదన్నులా నిలబడి, కలబడి, తలబడినా పార్టీకి ద్వితీయస్థాయి నాయకులు కార్యకర్తలను అధికారం చేపట్టినప్పటికి సొంత వర్గానికే న్యాయం చేయలేని పరిస్థితి ఉండి గుంపులో గోవిందా అనేలా పాలకపక్షం వ్యవహారించడంతో సొంతగూటి పక్షులే ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దూరంగా ఉన్నారనేది బహిరంగ సత్యం. ఇలా చెప్పుకుంటూ పోతే సంస్కరణల పేరుతో చాలవరకు వ్యవస్థలను, వ్యక్తులను చిన్నాభిన్నం చేసింది.

ఈనాలుగు సంవత్సరాల్లో ప్రజలకు ఎన్ని పథకాలు నేరుగా బటన్‌నొక్కి అందజేసినా కూడ పట్టభద్రులు మాత్రం తీసుకునే దగ్గర తీసుకొని ప్రభుత్వ వ్యతిరేకతను వేలెత్తిచూపిస్తు మూడుకు మూడు పట్టభద్రుల మండలిలో తెలుగుదేశం పార్టీకే పట్టం కట్టారు. నిజానికి ఇక్కడ తెదేపా కాదు, విద్యావంతుల చైతన్యం. అవేదన, ఆలోచన మాత్రం అని చెప్పవచ్చు. ఈఫలితాలతో ప్రజల్లో ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఉందా అంటూ వైకాపా నాయకులు ఉలిక్కిపడుతున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల గురించి అప్పుడే టెన్షన్ మొదలైంది. అధికార పక్షం అంక్షల దెబ్బకు గత నాలుగు సంవత్సరాల అసుపత్రిలో ఐసియులో ఉన్న తెదేపాకు విద్యావంతుల ఓటుతో డిశ్చార్జీ అయ్యా మన్న భావన ఏర్పడింది. గెలుపుబావుట ఎగరేసిన క్రమంలో బయ టకు వచ్చి ఫంక్షన్లు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా పాలకపక్షం విధి విధానాలను మార్చుకొని ప్రజలకు కావాల్సింది పథకాలు కాదు, నిరుద్యోగ ప్రక్షాళన, ధరలు తగ్గుదల అని గ్రహించాల్సి ఉంది. అభివృద్ధి, పరిశ్రమలు, రోడ్లు, రేషన్‌కార్డుల కోతలు, పన్నుల నుంచి మినహాయింపులు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ఇలా ఎన్నో నిత్యావసరాలకు సంబంధించిన విషయా లపై సమీక్ష చేయాల్సిన గత్యంతరం ఏర్పడింది. పాలకపక్షం 2024 ఎన్నిక ల్లోపు తీరుమార్చుకోకపోతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే సాధారణ ఎన్నికల్లో వైనాట్ అనే విశ్లేషణలు మొదలయ్యాయి.

# అకాల వర్షాలు..వడగండ్లవానకు భారీ నష్టం

- అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో కోలుకోని దెబ్బ
- కోట్లల్లో పంట, పండ్ల తోటలకు నష్టం

**అనంతపురం, మార్చి 19 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో శుక్ర, శనివారాల్లో కురిసిన అకాల వడగండ్ల వాన, ఈదురు గాలులకు కోట్లలో పంట నష్టం జరిగింది. రైతులు కోలుకోలేని రీతిలో పండ్లతోటలు, పంట నష్టం జరిగింది. ముఖ్యంగా వడగండ్ల వాన, ఈదురు గాలులు, ఉమ్మడి అనంతపురం జిల్లాలో విస్తారంగా పడటంతో పండ్ల తోటలకు, పంటలకు ఎక్కువ నష్టం జరిగిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తగిన రీతిలో న్యాయం చేయాలని అన్నదాతలు కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే.. అనంతపురం జిల్లాలో నార్పల, పుట్లూరు, యల్లనూరు మండలాల్లో పండ్ల తోటలకు భారీ నష్టం వాటిల్లింది. నార్పల మండలం హెచ్ సోదనపల్లి, సజ్జల చెరువు, కాచేపల్లి, నాయినిపల్లి, మద్దలపల్లి, దిగువ పల్లి తదితర గ్రామాలు, పుట్లూరు మండలం కడవకల్లు ఎల్లుట్ల రగామాలు యల్లనూరు మండలాల్లో చిలమకూరు తదితర గ్రామాల్లో అరటి, మామిడి, చీనీ, టమోటా, బొప్పాయి, కర్బూజా తదితర పండ్ల తోటలు భాగా దెబ్బతిన్నట్లు రైతులు చెబుతున్నారు. అనంతపురం జిల్లాలో ప్రాథమిక అంచనాల ప్రకారం 1169 హెక్టార్లలో 866 మంది రైతులకు చెందిన 1320 లక్షల పంట నష్టం జరిగిందని అధికారులు అంచనాకు వచ్చారు. ఇందులో అరటి 897 లక్షల పంట నష్టం, చీనీకి 156 లక్షలు నష్టం జరిగిందని తమ దృష్టికి వచ్చిందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రఘునాథరెడ్డి ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిసింది. వడగండ్ల వాన, ఈదురు గాలులతో ఎక్కువ పంట నష్టం జరిగినట్లు తమ నివేదికల్లో అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. ఇదే సమయంలో అనంతపురం జిల్లాలో పండ్ల తోటలతోపాటు వరి, వేరుశనగ, మొక్కజొన్న, కుసుమ, కొర్ర, జొన్న తదితర పంటలు కూడా 2,453 హెక్టార్లలో నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. పుట్లూరు గార్లదిన్నె, బుక్కరాయ సముద్రం, శింగనమల, అనంతపురం రూరల్, గుంతకల్లు, తాడిపత్రి, పామిడి, నార్పల, యల్లనూరు తదితర మండలాల్లో వడగండ్ల వానకు పంట నష్టం జరిగి 2,453 హెక్టార్లలో నష్టం జరిగిందని, దీనిలో భాగంగా దాదాపు 14 కోట్ల రూపాయలు పంట నష్టం జరిగినట్లు అనంతపురం జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రాథమిక అంచనాలతో నివేదిక ఇచ్చినట్లు సమాచారం.









పుట్లూరు మండలంలో భారీగా దెబ్బతిన్న అరటి పంట దృశ్యాలు ,చిదంబర అనే రైతుకు చెందిన దెబ్బతిన్న బీరకాయ పంట, శివశంకర్‌రెడ్డి అనే రైతుకు చెందిన బొప్పాయి, మామిడి పంట, దెబ్బతిన్న పండ్ల తోటల్లో పర్యటించిన జిల్లా ఉద్యాన శాఖ అధికారి రఘునాథరెడ్డి



**సత్యసాయి జిల్లాలో 416 హెక్టార్లలో పంట నష్టం :** సత్యసాయి జిల్లాలోని అమడగూరు, నల్లచెరువు, తనకల్లు, బుక్కపట్నం, ధర్మవరం, కొత్త చెరువు, బత్తలపల్లి, పెనుకొండ, రొద్దం, కదిరి, ముదిగుబ్బ, తలుపుల, ఎన్‌పికుంట, గాండ్లపెంట తదితర మండలాల్లో మొక్కజొన్న, వేరుశనగ, పొద్దు తిరుగుడ, రాగి, తదితర పంటలు వడగండ్లవాన, ఈదురు గాలుల వల్ల 416 హెక్టార్లలో పంట నష్టం జరిగి భారీ ఎత్తున రైతులు నష్టపోయినట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో పంటలతోపాటు పండ్ల తోటలు కూడా 155 హెక్టార్లలో 254 మంది రైతులకు సంబంధించి 74.54 లక్షలు విలువ చేసే పండ్ల తోటలు దెబ్బతిన్నట్లు సమాచారం. ఇందులో ముఖ్యంగా అమడగూరు, తనకల్లు, కదిరి, బత్తలపల్లి, నల్లచెరువు, తలుపుల, ధర్మవరం, తాడిమర్రి, సికెపల్లి, కొత్తచెరువు, పెనుకొండ, ఎన్‌పికుంట తదితర మండలాల్లో అరటి, మామిడి, పండ్ల తోటలతోపాటు కళింగర, కర్బూజా, మిరప, ఉల్లి, టమోటా తదితర పంటలకు నష్టం వాటిల్లినట్లు అధికారుల దృష్టికి రైతులు నివేదించారు. శింగనమల మండలం గోవిందరాయుని పేటకు చెందిన శివశంకర్‌రెడ్డి అనే రైతు మాట్లాడుతూ.. ఈదురు గాలులు, వడగండ్ల వాన వల్ల తమ తోటలో మామిడి, నేరేడు, నిమ్మ చెట్లు, బొప్పాయి తోటలు దెబ్బతిని దాదాపు 10 లక్షలు నష్టం వాటిల్లిందని అధికారులు తగిన రీతిలో స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు. అదే విధంగా నూతన పాటి చిదంబరం అనే రైతు మాట్లాడుతూ.. వడగండ్ల వాన, ఈదుర గాలుల వల్ల తమ పొలంలో భారీగా పండ్ల తోటలు దెబ్బతిని కోటి రూపాయలు నష్టం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పొలంలో ఎంతో పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేశానని, వడగండ్ల వాన వల్ల అపార నష్టం వచ్చిందన్నారు. 15 ఎకరాల్లో కర్బూజా, 5 ఎకరాల్లో బీర, 10 ఎకరాల్లో మామిడి, మరో 10 ఎకరాల్లో ఇతర పంటలు వడగండ్ల వాన, ఈదురు గాలుల వల్ల భారీగా నష్టం జరిగిందని, అధికారులు స్పందించి తగిన న్యాయం చేయాలని ఆయన అధికారులను కోరారు.

# కౌంటింగ్ సమయంలో చంద్రబాబుతో మాట్లాడాల్సిన అవసరం జిల్లా ఎన్నికల అధికారికేముంది?

## కౌంటింగ్‌లో నిష్పక్షపాతంగా వ్యవహరించని జిల్లా కలెక్టర్‌పై తాము ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం: వైసిపి నేత వెన్నపూస రవీంద్రారెడ్డి



**అనంతపురం, మార్చి 19 ప్రభాతవార్త బ్యూరో :** ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ సమయంలో నిష్పక్ష పాతంగా వ్యవహరిచాల్సిన జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ ప్రతిపక్ష నేత చంద్రబాబుతో ఫోన్‌లో మాట్లాడాల్సిన అవసరం ఏముందని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేసిన వైసిపి నేత వెన్నపూస రవీంద్రారెడ్డి ప్రశ్నించారు. జిల్లా వైకాపా కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగినప్పటికీ కౌంటింగ్‌ప్రక్రియలో అడుగడుగునా నిబంధనల ఉల్లంఘనలు స్పష్టంగా కనిపించాయన్నారు. ఎన్నికల కౌంటింగ్ విధులకు హాజరైన సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి తాము ప్రభుత్వానికి వ్యతిరేకమన్న సంక్షేతాన్ని ప్రతిపక్షాలకు స్పష్టంగా తెలియజేస్తూ, తమను వాడుకోవచ్చంటూ ప్రతిపక్షాలకు ప్రత్యక్షంగా తెలియజేసేలా వ్యవహరించారని, ఇదే అంశాన్ని తాము ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయిన జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా వారిపై చర్యలు తీసుకోకపోవడమే కాకుండా తాము చేసిన ఫిర్యాదును పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. అదే విధంగా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ప్రతిపక్ష పార్టీకి చెందిన ముఖ్య నేతలు స్వతంత్ర్య అభ్యర్థుల తరుపున ఏజెంట్లుగా వ్యవహరించారని తద్వారా గతంలో వారి ద్వారా లబ్ది పొందిన అధికారులను ప్రత్యక్షంగా వారు ప్రభావం చూపే అవకాశం ఉందని, ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్లినా పట్టి పట్టనట్లు ఉన్నారని, ఒకే పార్టీకి చెందిన వారికి అన్ని పాసులు ఎలా కేటాయించారని, ఆయన ప్రశ్నించారు. అదే విధంగా తమ పార్టీ ద్వారా 24 మందికి కౌంటింగ్ పాసులు జారీ చేశారని, తొలి రోజు కౌంటింగ్‌లో టీడీపీ నేతలు దౌర్జన్యంగా వ్యవహరించి తమ పార్టీ అభ్యర్థుల కౌంటింగ్ పాసులు చించి వేశారని, చించివేసిన పాసుల స్థానంలో రీప్లేస్ చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా రెండు రోజులపాటు కౌంటింగ్‌పాసులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. దీంతోపాటు దమ పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యకు రీప్లేస్ పాసులో అవకాశం కల్పించాలని కోరినా కలెక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహటించారని ఆయన ఆరోపించారు. కౌంటింగ్‌కేంద్రంలో టీడీపీనేతలు దౌర్జన్యం చేశారని, అయినప్పటికీ ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్‌తోపాటు జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి వైసీపీ నేతలు దౌర్జన్యం చేశారని, ఫోన్‌లో మాట్లాడారన్నారు. జిల్లా ఎన్నికల అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ ఒక పార్టీ నేతతో ఏ విధంగా కౌంటింగ్ సమయంలో ఫోన్‌లో మాట్లాడుతారని ఆయన ప్రశ్నించారు. కేవలం ప్రజలు నైతికతతో వేసిన ఓట్లను ప్రభావితం చేసేలా జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ వ్యవహరించారని ఆయన ఆరోపించారు. అదే విధంగాకౌంటింగ్‌కేంద్రంలో తనకు వచ్చిన ఓట్లను టిడిపి ఓట్లతో కలిపి బండిల్స్‌గా మార్చారని ఇదే విషయాన్ని తాను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా తప్పు జరిగింది సరిదిద్దుతామని పేర్కొన్నారన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి తనకు అనుకూలంగా మెజార్టీ వచ్చిందని, అయితే మూడు నాలుగు ఐదు ఆరు రౌండ్లలో అక్రమాలు జరిగాయని బండిల్ రీ వెరిఫికేషన్ చేయాలని తాను పదేపదే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా వాటిని సరిదిద్దే దిశగా ఆమె చర్యలు తీసుకోక పోగా ఎవరికో మేలు చేసేలా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. ఎన్నికల కౌంటింగ్ అక్రమాలలో నిష్పక్షపాతంగా వ్యవహరించని జిల్లా కలెక్టర్ తీరుపై రాష్ట్ర, కేంద్ర ఎన్నికల అధికారులకు తాను ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కౌంటింగ్‌లో జరిగిన అక్రమాలపై న్యాయం జరిగేంత వరకు తాను ఎంత వరకైనా పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. తాము రీ కౌంటింగ్ కోరడం లేదని, రీ వెరిఫికేషన్ మాత్రమే కోరుతున్నామని ఆయన వివరించారు. తొలి ప్రాధాన్యత ఓట్లలో ప్రజలు తమకే స్పష్టంగా మద్దతుగా నిలిచారని, తన ఎన్నికలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీమలో డబ్లింగ్ రైలు మార్గం పనులు-దారి మళ్లిన రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మార్చి 19 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధజలో గుంటూరు-గుంతకల్లు సెక్షన్‌లో జరుగుతున్న డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు పనులలో భాగంగా రాయలసీమలోని గుంతకల్లు డివిజన్ పరిధిలో డోన్-నంద్యాలసెక్షన్‌లోని బేతంచెర్ల-రంగాపురం-మల్కాపురం రైల్వే స్టేషన్లమధ్య ప్రస్తుతం జరుగుత్ను డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు పనుల కారణంగా ఈ మార్గంలో ఇప్పటికే తిరిగే పలు రైళ్లను రద్దు చేసిన రైల్వే శాఖ, తాజాగా మరికొన్ని రైళ్లను ప్రత్యామ్నాయ రైలు మార్గం మీదుగా దారిమళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలపాయి. మచిలీపట్నం నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 17211 కొండవీడు ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 22, 24 తేదీల్లోను, యశ్వంతపూర్ నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17212 కొండవీడు ఎక్స్‌ప్రెస్ ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 23, 25 తేదీల్లో గుంటూరు, నంద్యాల, యర్రగుంట్ల, గుత్తి ఫోర్ట్‌ల మీదుగా మళ్లించారు. భువనేశ్వర్-బెంగుళూరు-భువనేశ్వర్‌ల మధ్య తిరిగే నెంబర్ 18463/64 ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను 22, 25 తేదీల్లో ఈ నెల 24న పూరి నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 22883 గరీబ్‌రథ్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 25న యశ్వంతపూర్ నుంచి పూరికు బయల్దేరే నెంబర్ 22884 గరీబ్‌రథ్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 22న శ్రీ సత్యసాయి ప్రశాంత్ నిలయం (పుట్టపర్తి) నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 22831 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24న శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 22832 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా గుంటూరు, నంద్యాల, యర్రగుంట్ల, గుత్తి ఫోర్ట్‌ల మీదుగా మళ్లించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ రైళ్లకు యర్రగుంట్ల, తాడిపత్రి, గుత్తి ఫోర్ట్ రైల్వే స్టేషన్లలో కమర్షియల్ స్టాపింగ్/హాల్టింగ్ కల్పించామన్నారు.

## తెలుగు గొప్పతనం అందరికీ తెలిసేలా ఇతర భాషా సాహితీవేత్తలను ఆహ్వానించాలి

కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** మన తెలుగు గొప్పతనం అందరికీ తెలిసేలా ఇతర భాషా సాహితీవేత్తలను కూడా ఆహ్వానించాలని కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కె.శ్రీనివాసరావు సూచించారు. స్వాతంత్ర్య అమృతోత్సవాలను పురస్కరించుకుని ఆదిలీలా ఫౌండేషన్, లావణ్య ఆర్ట్స్ ఆధ్వర్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ ప్రాంగణం(ఢిల్లీ)లో జాతీయ కవిసమ్మేళన కార్యక్రమం ప్రముఖ కవి డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా కె.శ్రీనివాసరావు హాజరై కవి సమ్మేళనంలో పాల్గొన్న వారందరిని ఘనంగా సత్క రించి అభినందించారు. డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ తొలుత భరతభూమి నాగేహం, భరతజాతి నాదేహం, మంచిని పరిపాలించే మానవతకు దాసోహం అనే దేశభక్తి గీతాన్ని వినిపించారు. విశిష్టకవిగా ప్రముఖ పాత్రికేయులు ఏ.కృష్ణారావు పాల్గొని కవితలను వినిపించారు. ప్రముఖ విమర్శకురాలు సుశీలమ్మ, డాక్టర్ సాధనాల వెంకటస్వామినాయుడు, ప్రొఫెసర్ ఉపేంద్రరావు, కె.ప్రభాకర్, శ్రీధర్, ప్రొఫెసర్ నాగేశ్వరరావు, నాగరాజుచారి, రమేశ్, మిరాజ్, డాక్టర్ ఏపూరి సోమన్న తదితరులు పాల్గొని తమ కవితాగానంతో సభను చైతన్యవంతం చేసారు. డాక్టర్ ఆదినారాయణ వందనసమర్పన చేస్తూ ఇకమీదట ప్రతి మూడు నెలలకోసారి సాహిత్య కార్యక్రమాలను చేపడుతామని పేర్కొన్నారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలకు ఆన్‌లైన్ వాల్యుయేషన్ లేనట్టే!

ఇప్పటివరకు ఖరారు కాని టెండర్లు

రేపటి నుంచి ప్రారంభం కానున్న సంస్కృతం మూల్యాంకనం

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ నుంచి ప్రారంభించే అవకాశం

అందుకోసం కొత్తగా టెండర్లను పిలవాలి

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ యేడాది నుంచి ఇంటర్మీడియట్‌లో ప్రారంభిం చాలనుకున్న జవాబు పత్రాల ఆన్‌లైన్ మూ ల్యాంకనం వార్షిక పరీక్షలతో మొదలయ్యేలా లేదు. రేపటి నుంచే సంస్కృతం మూల్యాంకనం ప్రారంభించనున్న నేపథ్యంలో.. ఈ ఏడాది వార్షిక పరీక్షల నుంచి ఆన్‌లైన్ మూల్యాంకనం లేనట్టుగానే భావించాలి. ఇప్పటి వరకు వరకు టెండర్ల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో వార్షిక పరీక్షల నుంచి ఆన్‌లైన్ మూల్యాంకనం ప్రారంభం కావడం లేదు. అయితే ఈ ఏడాది మే, జూన్‌లో జరిగే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నుంచి ఆన్‌లైన్ మూల్యాంకనం జరగాలంటే మరోసారి టెండర్లను పిలవాల్సి ఉంటుంది. ఎందుకంటే ఇప్పుడు పిలిచిన టెండర్లలో వార్షిక పరీక్షలకు సంబంధించిన 35 లక్షల జవాబు పత్రాలతో ప్రారంభించాల్సి ఉంటుందని టెండర్లలో కోడ్ చేశారు. ఇవే నిబంధనలతో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు పిలవలేరు.

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం టెండర్లను పిలవాలంటే.. టెండర్లలో మే, జూన్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన 12 లక్షల జవాబు పత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనం అని చేర్చాల్సి ఉండాల్సి ఉంటుంది. కాబట్టి ఇప్పుడు పిలిచిన టెండర్లను రద్దు చేయాలి.. లేదంటే వాటిలో టెండర్ దారులతో ఫైనల్ చేసుకునే సమయంలో వార్షిక పరీక్షల జవాబు పత్రాలు అనేది ఉండకుండా.. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నుంచి మొదలు పెట్టనున్నట్టు రాసుకోవల్సి ఉంటుంది. పాత టెండర్లలో కేవలం రెండు సంస్థలు మాత్రమే టెక్నికల్ బిడ్ వరకు వచ్చాయి. వాటిలో ఒకదానికి ఈ నెల 13న టిక్నికల్ బిడ్ ఫైనల్ చేసి.. ఆ తరువాత ఫైనాన్షియల్ బిడ్‌ను ఫైనల్ చేస్తామని ఇంటర్ కమిషనరేట్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఇంటర్ బోర్డు అధికారులు మీడియా ప్రతినిధులకు చెప్పారు. కానీ ఆ తరువాత ఏమీ జరిగిందనేది బోర్డు అధికారులు ప్రకటించలేదు. టెండర్లు ఫైనల్ అయినట్టు కూడా అధికారులు ప్రకటించలేదు కాబట్టి.. ఈ ఏడాది వార్షిక పరీక్షల జవాబు పత్రాలు ఆన్‌లైన్ మూల్యాంకనం జరగదనేది స్పష్టమవుతుంది. రేపటి(మార్చి 21 మంగళవారం) నుంచి సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభించనున్నట్టు ఇంటర్ బోర్డు ఉన్నతాధికారి ఒకరు వార్త ప్రతినిధికి చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వార్షిక పరీక్షల జవాబుపత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనం లేనట్టుగానే భావించాల్సి వస్తుంది. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలో 12 లక్షల జవాబు పత్రాలతో ఆన్‌లైన్ మూల్యాంకనం ప్రారంభించి.... తరువాత వచ్చే ఏడాది 2023-24 నుంచి వార్షిక పరీక్షల జవాబు పత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనాన్ని కొనసాగించే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. ఆన్‌లైన్ వాల్యుయేషన్ కోసం ఇంటర్ బోర్డు ఫిబ్రవరిలో టెండర్లను పిలవగా.. ఒకే ఒక్క టెండర్ వచ్చింది. దీంతో టెండర్ల ప్రక్రియను రద్దు చేసి మరోసారి టెండర్లను పిలిచారు. ఈసారి కేవలం రెండు సంస్థలే టెండర్లలో పాల్గొన్నాయి. ఆ రెండింటిలో ఏ సంస్థకు టెండర్ ఫైనల్ అయిందో ఇప్పటి వరకు ఇంటర్ బోర్డు ప్రకటించలేదు.

## వడగండ్ల వానతో నష్టపోయిన పంటలను సర్వే చేయించాలి

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

సిఎం కెసిఆర్‌కు కూనంనేని సాంబశివరావు లేఖ

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వడగండ్ల వానతో నష్టపోయిన పంటల సర్వే నిర్వహించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. తక్షణమే పంటనష్టం అంచనా వేయడానికి సర్వే బృందాలను రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు పంపించి పంటనష్టం వివరాలను తెలుసుకోవాలని కోరుతూ సాంబశివరావు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు ఆదివారం లేఖ రాశారు. పిడుగుపాటుతో మరణించిన పశువుల కాపరులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని లేఖలో కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులుగా ఈదురుగాలులు, వడగండ్ల వానతో వరి, మొక్కజొన్న, మామిడి, మిరప, అరటి వంటి పంటలు నాశనం అయ్యాయని తెలిపారు. అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తున్న రైతుకు పంట చేతికొచ్చే సమయంలో ఈదురు గాలుల వల్ల నష్టం జరిగడంతో కోలుకోలేని స్థితిలోకి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఆదివారం వరంగల్ జిల్లా ఇల్లా వరంగల్ మండలం దుంపకుంట శివారులోని సర్వేనంబర్ 284లో గత రైతు వేసుకున్న మొక్కజొన్న పంటను పరిశీలించినట్టు కూనంనేని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఏ పంటలు, ఎన్ని ఎకరాల్లో నష్టం వాటిల్లిందో ఎంతమంది చనిపోయారో, ఎన్ని మూగజీవాలు చనిపోయాయో తక్షణమే సర్వే చేయించాలని కోరారు. నష్టపోయిన పంటకు ఎకరాకు రూ. 25వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ. 50వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని సాంబశివరావు సీఎంకి రాసిన లేఖలో కోరారు. అలాగే పిడుగుపాటుతో మూగజీవాలు, పశువుల కాపర్లు మృత్యువాత పడ్డారని వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని కోరారు.



మీడియాతో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

## 33 లక్షల మంది జీవితాలతో ఆడుకోవడం ట్రాన్స్‌పరెన్సీయా?

సిస్టంలో సమాచారానికి భద్రత లేకుంటే ఐటి మంత్రిది బాధ్యత కాదా?

సిరిసిల్లలో వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 19, ప్రభాతవార్త:** తెలంగాణలో నిరుద్యోగ బిడ్డలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే..కెసిఆర్ బిడ్డలు మాత్రం రాజ్యమేలుతున్నారని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఆత్మహత్య చేసుకున్న నవీన్ కుటుంబాన్ని వైఎస్ షర్మిల పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉద్యోగం దొరకక నవీన్ చనిపోయాడని ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. నవీన్ కుటుం బం బిఆర్ఎస్ కుటుంబం అని అయినప్పటికి మానవత్వంతో పరామర్శకు వచ్చామ న్నారు. ఇక్కడ నిరుద్యోగమే ప్రధాన సమస్యని దేశంలో నిరుద్యోగంలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలుస్తోందని విమర్శించారు. యేడాది క్రితం అసెంబ్లీలో నిలబడి 88 వేల ఉద్యోగా లంటూ ప్రకటన చేసి యేడాది దాటిందంటూ ధ్వజమెత్తారు. యేడాదిలో కేవలం ఇచ్చింది 26 వేల ఉదోనయగాలు మాత్రమేనని ఇప్పటికి ఎనిమిది వేల ఉద్యోగాలకు మాత్రమే పరీక్షలు జరిగాయని షర్మిల పేర్కొన్నారు. యువత డిగ్రీలు, పిజీలు చదివి హామాలీ పని చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కంప్యూటర్ నుంచి పేపర్ లీక్ అయితే నాకేం సంబందం అని కెటిఆర్ అంటున్నారని, సిస్టంలో సమాచారానికి భద్రత లేకపోతే ఐటి శాఖ మంత్రిది బాధ్యత కాదా అంటూ ప్రశ్నించింది. టిఎస్‌పిఎస్సీకి ట్రాన్స్‌పరెన్సీ ఉందని కెటిఆర్ చెప్పడం పచ్చి అబద్ధాలని అంగట్లో పేపర్లు అమ్మడం ట్రాన్స్‌పరెన్సీ అంటారా అని మండిపడ్డారు. ఇంత జరిగినా టిఎస్‌పిఎస్సీ బోర్డును కెటిఆర్ వెనుకెసుకోసు న్నారని, తక్షణమే బోర్డును రద్దుచేసి పరీక్షలను త్వరగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అద్యక్షుడు చొక్కాల రాము తదితరులున్నారు.

## ఐడిబిఐ ప్రైవేటీకరణ తప్పదు

దీపమ్ కార్యదర్శి తుహిన్ కాంత

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త :** కంద్ర ప్రభుత్వ రంగానికి చెందిన ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడీబీఐ) ప్రైవేటీకరణ చేయడం తప్పదని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) కార్యదర్శి తుహిన్ కాంత పాండే స్పష్టం చేశారు. ఐడీబీఐ ప్రైవేటీకరణ వాయిదా పడిందని జరుగుతున్న ప్రచారంపై ఆయన స్పందిస్తూ ఒక ప్రకటనలో ఐడీబీఐ ప్రైవేటీకరణకు సంబంధించిన ప్రక్రియ సరైన ట్రాక్‌లో నడుస్తోందని వెల్లడించారు. ఐడీబీఐలో ప్రభుత్వానికి, జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)కి సంయుక్తంగా 94.71 శాతం వాటా ఉందన్నారు. అందులో 60.72 శాతం వాటాను విక్రయించడం కోసం గత ఏడాది అక్టోబరు నెలలో బిడ్ల కోసం టెండర్లను అహ్వానించినట్లు చెప్పారు. ఈ ఏడాది జనవరిలో దేశీయ, విదేశీ సంస్థలు దీనిపై ఆసక్తి చూపడంతో వాటి నుండి బిడ్లను ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ బిడ్లను స్వీకరించిందని వివరించారు. వాటి ప్రాథమిక బిడ్ల ప్రక్రియ జనవరి 7వ తేదీతో ముగిసిందని తెలిపారు. ప్రస్తుతానికి కేంద్రం, రిజర్వ్ బ్యాంక్ బిడ్లను పరిశీలిస్తున్నాయన్నారు. దీని తర్వాత బిడ్డర్‌లు రెండవ దశ బిడ్డింగ్ ప్రక్రియకు వెళ్లేందుకు కేంద్రం, రిజర్వ్ బ్యాంక్‌ల నుండి క్లియరెన్స్ రావాల్సి ఉందని పేర్కొన్నారు. సెప్టెంబరు నెల కల్లా ఆర్థిక బిడ్లు అందే అవకాశం ఉందని, వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో వీటి కసరత్తు పూర్తవుతుందని తెలియచేవారు.

## శ్రీరామనామ స్తూపాన్ని దర్శించిన యుపి సిఎం ఆదిత్యనాథ్



ఎమ్మెల్యే మర్రి దంపతులను సన్మానించి మెమెంటో బహూకరిస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

యోగి ఆదిత్యనాథ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 19, ప్రభాతవార్త:** అయోధ్య క్షేత్రం శ్రీరామచంద్రుడి జన్మస్థలం అసర్ఫిభవన్ వద్ద నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి దంపతులు నిర్మించిన 28 కోట్ల లిఖిత నామ స్తూపాన్ని ఉత్తర్‌ప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్, విశ్వహిందూ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు రామమందిర నిర్మాణ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్తూపం వద్ద శ్రీరామచంద్రుడికి ప్రత్యేక పూజలు చేసిన సిఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ 28 కోట్ల లిఖిత నామ స్తూపాన్ని నిర్మించడం చాలా సంతోషకరమన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి రామభక్తుడని, వారి సంకల్పదీక్షలో భాగంగా కొన్ని రోజులుగా 28కోట్ల లిఖిత నామ స్తూపాన్ని నిర్మించి 28 కోట్ల శ్రీరామనామ జపం పుస్తకాలను ప్రతిష్టించి శ్రీరాముచంద్రుడి విగ్రహాలను 5 రోజులపాటు వేదపండితులచే హోమ కార్యక్రమాలతో ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి దంపతులకు సీతమ్మ తల్లి, రామచంద్రుడి, హన్మంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌ను గజమాలతో సన్మానించారు. అదేవిధంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి దంపతులను యోగి ఆదిత్యనాథ్ సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో డీసీసీబీ జక్కా రఘునందన్‌రెడ్డి కుటుంబసభ్యులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్పొరేట్ వ్యక్తుల చొరబాటు ఆందోళనకరం

అనేకరకాల ప్రలోభాలకు గురి చేశారు: టిఎస్ యుటిఎఫ్

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల్లో శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గాలకు రాజకీయ పార్టీల అండతో కార్పొరేట్ వ్యక్తులు ఎన్నిక కావడం ప్రభుత్వ విద్యారంగానికి ప్రమాధకరమని తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ఏపీలో అధికారంలో ఉన్న వైకాపా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేరుగా జోక్యం చేసుకుని అధికార దుర్వినియోగంతోపాటు, వివిధ రకాల ప్రలోభాలకు గురిచేయటాన్ని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తీవ్రంగా ఖండించారు. సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్ల సమావేశం ఆదివారం జరగిందని.. సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష నిర్వహించినట్టు వారు తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉపాధ్యాయ, విద్యారంగ వ్యతిరేక అంశాలను ప్రతిఘంటిచాల్సిన అవసరాన్ని 6 నెలలపాటు నియోజకవర్గం వ్యాప్తంగా విద్యాసంస్థల్లో విస్తృతంగా అవగాహన కల్పించే ప్రయత్నం చేసనట్టు చెప్పారు. ఎన్నికలోలన ఎలాంటి అనైతిక విధానాలకు పాల్పడకుండా నిబద్ధతతో వ్యవహరించి గత ఎన్నికల కంటే 50 శాతం ఓట్లు అదనంగా సాధించినట్టు చావ రవి తెలిపారు. రాజకీయం, డబ్బు, కులం, మతం తదితర ఒత్తిళ్లను అధిగమించి 4569 మొదటి ప్రాధాన్యతా ఓట్లతో సహా మొత్తం 6069 ఓట్లు వేసిన ఉపాధ్యాయులకు టీస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపినట్టు వారు చెప్పారు.

**టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి**

రాష్ట్ర నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడు తున్న తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) పేపర్ లీకేజీ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. నిందితులను కఠినంగా శిక్షించాలని జంగయ్య, చావ రవి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు తమ జీవితాలను ఫణంగా పెట్టి పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న దశలో కొందరు సిబ్బంది కాసులకు కక్కుర్తిపడి పరీక్షా పత్రాలను తస్కరించడం ఏమిటని ప్రశ్నించారు. టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయంలో పనిచేసే తమ సిబ్బందిపై నియంత్రణ కొరవడటం పట్ల వారు విస్మయం వ్యక్తం చేశారు.

## విద్యుత్ వినియోగంలో పొదుపు

టిఎస్ విద్యుత్ నియంత్రణ కమిషన్ ఛైర్మన్ శ్రీరంగరావు

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగంలో దుబారా అరికట్టడంతో పాటు, పొదుపు చర్యలు పాటించాలని తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (టిఎస్ఇఆర్సీ) సూచించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఇఆర్సీ ఛైర్మన్ శ్రీరంగరావు ఒక ప్రకటనలో వినియోగదారులు, డిస్కంలకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఇటీవల కాలంలో విద్యుత్ పంపిణీ సంస్థలు అధిక ఖర్చుతో కరెంట్‌ను సేకరిస్తున్నాయని, ఇది వినియోగదారులందరికీ బిల్లులు పెరగడానికి దారితీసిందని తెలిపింది. గృహ బడ్జెట్‌పై పెరుగుతున్న విద్యుత్ చార్జీల ఖర్చు గణనీయమైన ప్రభావాన్ని చూపిందని, ఈ భారం రాష్ట్రంలోని సామాన్యులకు ఆందోళన కలిగిస్తోందన్నారు. తెలంగాణలోని డిస్కంలు ఇతర రాష్ట్రాలు, థర్మల్ పవర్ ప్లాంట్లు, పునరుత్పాదక ఇంధన వనరుల నుండి యూనిట్‌కు 12 రూపాయలు చెల్లించడం ద్వారా అధిక వ్యయానికి విద్యుత్‌ను సేకరిస్తున్నాయని చెప్పారు. దీని ఫలితంగా విద్యుత్ వ్యయంలో పెరుగుదల చోటు చేసుకుందన్నారు. ఇది చివరకు వినియోగదారులకు అధిక విద్యుత్ బిల్లుల రూపంలో పడుతోందని వెల్లడించారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరగడంతో అదే సమయంలో పెరుగుతున్న ఇంధన ధరలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంతో విద్యుత్ ఉత్పత్తి ఖరీదు కావడం వంటి కారణాలతో వినియోగదారులపై గణనీయమైన భారాన్ని సృష్టించిందని వివరించారు. ఈ నేపథ్యంలో విద్యుత్‌ను ఆదా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. వీటిపై ప్రభుత్వ కార్యాలయాలు, వినియోగదారులకు అవగాహన పెంచాలని సూచించారు. వినియోగదారులపై భారాన్ని తగ్గించేందుకు విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకునేలా అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఉపయోగంలో లేనప్పుడు లైట్లు, ఉపకరణాలు, ఎయిర్ కండిష నింగ్ వాడకాన్ని తగ్గించడం వంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక

రాష్ట్రంలో సెక్యులర్ ప్రభుత్వం

అభివృద్ధి పథంలో మహబూబ్‌నగర్

సబ్బండవర్గాల సమ్మేళనంలో మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 19, ప్రభాతవార్త:** గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, మతసామరస్యం, లైకికవాదంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహెమూద్ అలీ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన సబ్బండ వర్గాల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి పాల్గొని ప్రసంగించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ దేశంలోనే అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఒకప్పుడు ఎంతో వెనకబడిన మహబూబ్‌నగర్‌ను నేడు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుం దన్నారు. పట్టణంలో రోడ్లు,మౌలిక వసతులు అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు.



పార్టీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్

రాష్ట్రానికి మంత్రి అయినా నిత్యం నియోజకవర్గంపైనే దృష్టి సారిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో మహబూబ్‌నగర్‌లో 15రోజులకు ఒకసారి నీళ్ల వచ్చేవని,అప్పన్నపల్లి వద్ద రైల్వే గేట్ పడితే అత్యవసర వైద్యం కోసం హైదరాబాద్‌లాంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే పరిస్థితి దయనీయంగా ఉండేదని గుర్తుచేశారు.

కానీ స్వరాష్ట్రంలో పరిస్థితులు పూర్తిగా మార్చామన్నారు. మహబూబ్‌నగర్‌కు నాలుగు లేన్ల రహదారి,బైపాస్ రోడ్డు, పట్టణంలో చౌరస్తాల అభివృద్ధి,రోడ్ల విస్తరణ, మినిట్యాంక్‌బండ్, శిల్పారామం, తీగలవంతెన లాంటి ఎన్నో అద్భుత పర్యాటక కేంద్రాలను నిర్మించినట్లు తెలిపారు. తెలంగాణ వంటి సెక్యులర్ ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదన్నారు. దేశంలోని ప్రభుత్వం రంగ సంస్థలన్నీ విక్రయిస్తూ కేంద్రంలోని బీజేపీ యువతకు ఉద్యోగాలు లేకుండా చేస్తుందన్నారు. రూ.10వేల కోట్లతో దివిటిపల్లి ఐటీ పార్క్ వద్ద ఏర్పాటు చేస్తున్న లిథియం గిగా సెల్ పరిశ్రమతో ప్రత్యక్షంగానే 10వేల మందికి ఉద్యోగాలు వస్తాయని, పరోక్షంగా వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వెల్లడించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఇంతియాజ్ ఇసాక్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రహెమాన్, వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నానరు.

## తెలుగు రాష్ట్రాల్లో విప్లవ సాంస్కృతిక యుద్ధానికి జీవం

జననాట్యమండలి డప్పు రమేశ్ సంస్మరణ సభలో వక్తలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 19, ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విప్లవ సాంస్కృ తిక యుద్ధానికి జీవంపోసిన వారిలో జననాట్యమండలి సభ్యుడు డప్పు రమేశ్ ఒకరని అని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నాలుగు దశాబ్దాల విప్లవ సాంస్కృతికసేనాని జననాట్యమండలి డప్పు రమేశ్ సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు జ్యోతి అధ్యక్షత వహించారు. భారత విప్లవోద్యమ పురోగమనంలో జననాట్యమండలి పాత్ర అంశంపై వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, ఫాసీజం-ప్రత్యామ్నాయ సాంస్కృతికోద్యమం అంశంపై విరసం నేత ప్రొఫెసర్ కాశీం, కుల నిర్మూలన-నూతన ప్రజాస్వామిక విప్లవం అంశంపై ఎన్.రవి, స్థూపాల కూల్చివేత చరిత్ర-రాజ్యం కుట్ర అంశంపై పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్, అమరుల కుటుంబాలతో రమేశ్‌కు అనుబంధం అంశంపై ఎబిఎంఎస్ పద్మకుమారి ప్రసంగించారు. త్యాగానికి మరణం లేదని, ప్రజాయుద్ధంలో ఉండి అమరులైన స్వాప్నికుల కలను తమ పాటల రూపంలో మలచి తన జీవితకాలం అందరికీ అందస్తూ వచ్చారని, బాధలకు లొంగకుండా, మడం తిప్పని యోధుడిగా విప్లవాల బాటలో నిజాయితీగా తన జీవితాన్ని కొనసాగించిన వ్యక్తి డప్పు రమేశ్ అని అన్నారు. సిద్ధాంతానికి, విప్లవకళలకు, వాటిని భుజానకెత్తుకుని ముందుకు తీసుకెళ్లిన రమేశ్ త్యాగానికి మరణం ఉండదని గుర్తు చేసుకునేందుకు ఈ సభ అని అన్నారు. ప్రధానంగా కళానైపుణ్యం విప్లవ లక్ష్యాలను ప్రజలకు చేరువచేయటంలో గణనీయమైన పాత్ర వహించారని అన్నారు. జననాట్యమండలి శక్తివంతమైన ప్రజాకళాబృందంగా మారటంలో రమేశ్ పాత్ర చాలా కీలకమైందన్నారు.

## 26న పిటిఒ ఎస్ఐ టెక్నికల్ పరీక్ష

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** పోలీసు రవాణా విభాగంలో ఎస్ఐ పోస్టుల భర్తీకి సంబంధించిన రాత పరీక్ష ఈ నెల 26వ తేదీన జరగనుందని పోలీసు ని యామక మండలి తెలిపింది. ఈ మేరకు ఆదివారం నాడు ఒక ప్రకటన విడుదల చేసింది. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నాం ఒంటి గంట వరక ఈ పరీక్ష వుంటుందని మండలి తెలిపింది. ఇందుకు సంబంధించి ఈ నెల 21వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి 24వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు సంబంధిత అ భ్యర్థులు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో పోలీసు రవాణా విభాగంలో డ్రైవర్ పోస్టుల భర్తీకి సంబంధించిన రాత ప రీక్ష ఈ నెల 23, 24వ తేదీలలో జరగనున్నాయి. వాస్తవానికి ఈ పరీక్షలు ఈ నెల 16వ తేదీన జరగాల్సి వుండగా భారీ వర్షాల కారణంగా వాయిదా వేశారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలే నా ఎజెండా

హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలన్నింటిపై తాను ప్రాతినిధ్యం వహించి పరిష్కరించే వరకు పోరాడుతానని హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన ఏవీఎన్‌రెడ్డి స్పష్టం చేశారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమోషన్స్, బదలీలకు సంబంధించి న్యాయపరమైన సమస్యలను తొలగించి బదలీలు, ప్రమోషన్స్‌ను షెడ్యూల్ కొనసాగేలా చూడాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి నవాతు సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. సమావేశంలో పలు తీర్మానాలను చేసినట్టు వారు తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన ఏవీఎన్‌రెడ్డిని ఘనంగా సన్మానించినట్టు తెలిపారు. ఉపాధ్యాయ సంక్షేమం విషయంలో ప్రభుత్వ ఉదాసీన వైఖరిని విడనాడి సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఆకాంక్షలు పట్టించుకోని యూనియన్ల పట్ల ఉపాధ్యాయులు విముఖత చూపారని చెప్పారు. సమస్యల పరిష్కారంలో సంఘం పక్షాన నిరంతరం వివిధ కార్యపద్ధతుల్లో తపస్ ప్రయత్నం చేస్తుందని హన్మంతరావు, సురేష్ తెలిపారు. వెంటనే పీఆర్సీ కమిటీని ప్రకటించాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 317 జీవో, సీపీఎస్ అంశాలు ప్రాధాన్యతా అంశాలుగా భావించి తగు కార్యాచరణతో ముందుకు వెళ్లి ఉపాధ్యాయులకు తమ సంఘం బాసటగా ఉంటుందని స్పష్టం చేశారు.





## పట్టణ, సింగరేణి స్థలాల క్రమబద్ధీకరణ గడువు పెంపు

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పట్టణాల్లో దీర్ఘకాలంగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న పేదలు వాటిని క్రమబద్ధీకరించేందుకు ఇచ్చిన గడువును పెంచుతూ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గడువును జూన్ 2వ తేదీ వరకూ పొడిగించింది. వారికి హక్కులు కల్పించేందుకు మరోసారి దరఖాస్తులు స్వీకరించనుంది. అదేవిధంగా సింగరేణి సంస్థకు చెందిన భూముల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వారికి కూడా మరోసారి క్రమబద్ధీకరణకు వెసులుబాటు కల్పించింది. పట్టణాల్లోని భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన దరఖాస్తులకు 30 రోజులు, సింగరేణి భూములకు మూడు నెలల అవకాశం ఇచ్చింది.

# దేశమంతా 'దసరా' కోసం ఎదురు చూస్తోంది: నాని

నాచురల్‌స్టార్ నాని, పాన్‌ఇండియా చిత్రం 'దసరా' దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఇదొకటి. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా విడుదలైన ట్రైలర్ నేషనల్ వైడ్‌గా ట్రెండ్ అవుతోంది.. సినిమాపై మరింత ఆసక్తి పెంచేసింది.. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈచిత్రం మార్చి30న విడుదల కానుంది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈనేపథ్యంగా తాజాగా



హైదరాబాద్‌లోని ట్రిడెంట్ హోటల్‌లో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఈసందర్భంగా నాని మాట్లాడారు. వికేర్ అనే ఆర్గనైజేషన్‌కు నాకు రిలేషన్ ఉందన్నారు.పిల్లలు డిజైన్ చేసే నాకు షర్ట్ ఇచ్చారన్నారు. వారే ఈ వేడుకకు చీఫ్ గెస్ట్‌లు అన్నారు. నేను చిన్నతనంలో డబ్బులు దాచుకుని బట్టలు కొనుకున్నా, ఇపుడు లైఫ్‌లో సెటిల్ అయినా ఈ పిల్లలు బొమ్మలు వేసిన ఇచ్చిన షర్ట్‌నాకు చాలా స్పెషల్ అన్నారు.. సినిమా గురించి మాట్లాడుతూ, సతీష్ మాస్టర్ దసరాతో బిజీ అవుతారన్నారు.. సుధాకర్‌గారు సినిమా ఆరంభం నుంచి సపోర్ట్‌చేశారని తెలిపారు. నిర్మాతలకు అసలైన రివార్డులు, అవార్డులు మొదలవుతాయని అన్నారు.. దీక్షిత్ లాంటి మంచి నటుడు దొరికాడని అన్నారు. ఇందులో తను మంచి పాత్ర చేశాడని అన్నారు. శ్రీకాంత్ గొప్ప దర్శకుడు అన్నారు. కీర్తి పెర్ఫామెన్స్ అద్భుతంగా చేసిందన్నారు. ఆమె నటన గురించి చాలాసార్లు చెప్పుకున్నామని, ఈసినిమాలో మాకంటే క్కువ కష్టపడిన మా గ్యాంగ్‌కు థాంక్స్ అన్నారు. మార్చి 30 తర్వాత మిమ్మల్ని బాగా గుర్తుపెట్టుకుంటారని అన్నారు. కీర్తి సురేష్ మాట్లాడుతూ, నేను లోకల్ తర్వాత నానిగారితో చేయటం ఆనందంగా ఉందన్నారు. మేకర్స్ థాంక్స్ అన్నారు.. కార్యక్రమంలో ప్రముఖ నటుడు నాగబాబు, నటి ఝాన్సీ, దీక్షిత్ శెట్టి, నిర్మాత సుధాకర్ చెరుకూరి, శ్రీకాంత్ ఓదెల తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటో లుక్: ప్రియాంక మోహన్

# కామెడీ థ్రిల్లింగ్ ఇవ్వనున్న 'కోస్టి'

అగ్రహీరోయిన్ కాజల్ అగర్వాల్ సీనియర్ హీరోయిన్ రాధికా శరత్‌కుమార్, కోలీవుడ్ స్టార్ కమెడియన్ యోగిబాబు ప్రధాన తారాగణంగా నటించిన సినిమా కోస్ట్.. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ విడుదల చేస్తోంది. ఉగాది సందర్భంగా ఈనెల 22న తెలుగు ప్రేక్షకుల ముందుకు సినిమాను తీసుకొస్తున్నారు. ఈచిత్రానికి కళ్యాణ్ దర్శకత్వం వహించారు. ప్రభుదేవా గులేబకావళి, జ్యోతిక జాక్‌పాట్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను సైతం ఆయన ఆకట్టు కున్నారు. హారర్ కామెడీగా కోస్టి తెరకెక్కింది.. ఇందులో తండ్రి కుమార్తె మధ్య అనుబంధానిన కూడ చూపించారు. విషయానికొస్తే.. అందమైన లేడీఇన్‌స్పెక్టర్ ఆరతి.. గ్యాంగ్‌స్టర్ దాస్ జైలు నుంచి తప్పించుకుంటాడు. అతడిని పట్టుకుని తీరుతానని శపథం చేస్తుంది. కొన్నేళ్లక్రితం ఆరతి తండ్రి దాసును అరెస్టు చేసి జైల్లో వేస్తారు. దాసును పట్టుకునే క్రమంలో అతడిని షూట్ చేయబోయి మరొకరిని షూట్ చేస్తుంది.. ఆరతి ఆ తర్వాత ఏమైందనేది సినిమాచూసి తెలుసుకోవాలని మేకర్స్ పేర్కొన్నారు. అరతి పాత్రలో కాజల్ అగర్వాల్ నటించారు. గ్యాంగ్‌స్టర్ దాస్ రోల్ ప్రముఖ దర్శకుడు కెఎస్ రవికుమార్ చేశారు. ఆరతితోపాటు పోలీసులుగా సీనియర్ నటి ఊర్వశి, సత్యన్ కన్పించనున్నారు.. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత మాట్లాడుతూ, హారర్ కామెడీ చిత్రమన్నారు.. హారర్ కామెడీతోపాటు థ్రిల్ ఇచ్చే అంశాలుంటాయన్నారు. ప్రేక్షకులు ఉలిక్కిపడే సన్నివేశాలు ఉన్నాయన్నారు. అభినయానికి ఆస్కారం ఉన్న పాత్రను కాజల్ చేసిందన్నారు. ఈనెల 22న థియేటర్లలో విడుదల చేస్తున్నామన్నారు.



# నా కెరీర్‌లో హయ్యస్ట్ బడ్జెట్ మూవీ: 'అల్లరి' నరేష్

నాంది మూవీతో కమర్షియల్ హిట్ అందుకున్న 'అల్లరి' నరేష్, విజయ్ కనకమేడల మరో యూనిక్, ఇంటెన్స్ మూవీ 'ఉగ్రం'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇందులో అల్లరి నరేష్ ఫెరోషియస్ పోలీసుగా చూపించిన ఉగ్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిసున్నారు. ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ దేవేరి సాంగ్‌ను విడుదల



చేశారు. విన్న వెంటనే మనసుకు ఎంతగానో నచ్చేలా సాగింది.. శ్రీమణి సాహిత్యం అందించారు.. అనురాగ్ కులకర్ణి మ్యాజికల్ వాయిస్ మరింత మాధుర్యాన్ని తెచ్చాయి.. అల్లరి నరేష్, మిర్నాల కెమిస్ట్రీ చక్కగా కుదిరింది.. ఈ పాట లీడ్‌పెయిర్ ఒకరికొకరు ఉన్న అనురాగాన్ని ప్రజెంట్ చేస్తోంది. అల్లరి నరేష్ మాట్లా డుతూ, ముందుగా ఆస్కార్ అందుకున్న దేశం గర్వించదగ్గ ఆర్ ఆర్ఆర్ టీంకు అభినందనలు అని అన్నారు. ప్రేక్షకులకు నచ్చితే అన్ని రకాల పాత్రలను చూస్తారని అన్నారు. ఉగ్రం సినిమా చాలా ఇష్టపడి చేశా మని పేర్కొన్నారు. నిర్మాతలు ఎక్కడ రాజీపడకుండా ఈచిత్రాన్ని నిర్మించారని అన్నారు.. నా కెరీర్‌లో ఉగ్రం హయ్యస్ట్ బడ్జెట్ మూవీ అన్నారు. సమ్మర్‌లో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. నాందిని ఎలా ప్రోత్సహించారో ఈచిత్రాన్ని అదేవిధంగా ఆదరించాలని కోరారు. కార్యక్రమాలు మిర్నా, విజయ్ కనకమేడల, శ్రీచరణ్ పాకాల తదితరులు మాట్లాడారు. ఈ ఏడాది వేసవిలో ఉగ్రం చిత్రం థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# విశ్వక్‌సేన్ 10వ చిత్రం ప్రారంభం

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్‌సేన్ విభిన్నమైన జోనర్ల సినిమాలతో అలరిస్తున్నారు. తన 10వ సినిమా కోసం నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడితో కలిసి విశ్వక్‌సేన్ చేతులు కలిపారు.. ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి ఈచిత్రాన్ని భారీఎత్తున నిర్మించనున్నారు. అందరి దృష్టిని ఆకర్షించే పోస్టర్ ద్వారా మేకర్స్ తాజాగా విఎస్10ని అధికారికంగా ప్రకటించారు.. పలువురు ప్రత్యేక అతిథుల సమక్షంలో ఈచిత్రం గ్రాండ్‌గా ప్రారంభమైంది.. తొలి సన్నివేశానికి నిర్మాత రామ్ తాళ్లూరి భార్య రజనీ క్లాప్ ఇచ్చారు. రచయిత దర్శకుడు మచ్చ రవి



కెమెరా స్విచ్చాన్ చేశారు.. దర్శకుడు రవితేజ ముళ్లపూడి తొలిషాట్‌కు దర్శకత్వం వహించారు.. రామ్ తాళ్లూరి ప్రొసీడింగ్స్ ప్రారంభించటానికి దర్శకుడికి స్క్రిప్టు అందజేశారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, రామ్ తాళ్లూరి నా ఫేవరేట్ ప్రొడ్యూసర్ అన్నారు. ఇది నా పదో చిత్రమని, ఇది కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందన్నారు. ఇప్పటివరకు నేనుచేసిన సినిమాల్లో కెల్లా భిన్నంగా ఉంటుందన్నారు. ఏప్రిల్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతామన్నారు. కొత్త దర్శకుడు రవితేజ చాలా టాలెంటెడ్ అన్నారు. సినిమా చాలా పెద్ద విజయం సాధిసునందని అన్నారు. దర్శకుడు రవితేజ మాట్లాడుతూ, నన్ను నమ్మి సినిమా ఇచ్చిన విశ్వక్‌కు, నిర్మాత తాళ్లూరి గారికి థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో మీనాక్షి చౌదరి, నిర్మాత రామ్ తాళ్లూరి తదితరులు మాట్లాడారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. వచ్చేనెల నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుందని మేకర్స్ తెలిపారు.

# విజె సన్నీ అన్‌స్టాపబుల్ సాంగ్

హాస్య ప్రచార చిత్రాలతో రచయితగా తనదైన ముద్రవేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందుతున్నహిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ అన్‌స్టాపబుల్ .బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ సప్తగిరి హీరోలుగా నటిస్తున్న ఈచిత్రంలో నక్షత్ర, ఆక్సా ఖాన్ హీరోయిన్లు,



ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌లో రజిత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను మొదలుపెట్టారు.. ఈచిత్రంలో ఫస్ట్‌సింగిల్ బుల్‌బుల్ అన్‌స్టాపబుల్‌ను ప్రముఖ హీరో గోపీచంద్ లాంచ్ చేశారు. ఈ పాటను ఫుట్ ట్యాపింగ్ డ్యాన్సింగ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు బీమ్స్..ఆస్కార్ విన్నర్ రాహుల్ సిప్లిగంజ్‌తో కలిసి బీమ్స్ ఈ పాటను ఎనర్జిటిక్‌గా పాడారు.

# లవ్‌స్టోరీ, మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో 'తారంగా'



ఎస్ ఆర్‌కే ప్రొడక్షన్స్ సంపత్ కుమార్ దర్శకత్వంలోనిర్మిస్తున్న 'తారంగా' చిత్రం సిద్ధార్థనగర్ హైదరాబాద్ యూసఫ్‌గూడలోని రిచ్ హౌస్‌లో ప్రారంభమైంది. ప్రముఖ నటుడు సుమన్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. సీనియర్ నటి కవిత కెమెరా స్విచ్చాన్ చేశారు.. స్వామి నాయుడు తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు.దర్శకుడు సంపత్ కుమార్ మాట్లాడుతూ, అత్యంత సస్పెన్స్ థ్రిల్లర్‌గా లవ్‌స్టోరీతో మాఫియా బ్యాక్‌డ్రాప్ లో తెరకెక్కుతోందన్నారు. నిర్మాత శ్రీనివా సరెడ్డి కర్రి మాట్లాడుతూ, దర్శకుడు చెప్పిన కథలో అన్నిహంగులు నచ్చి ఖర్చుకు వెనుకాడకుండా నిర్మిస్తున్నట్లు తెలిపారు. కె.రాజేంద్రప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో కట్ల ఇమ్మోర్టల్,కట్ల డాండి, హీరోలుగా నటిస్తున్నారు. పజా నాగేశ్వర్ హీరోరోయిన్ నటిస్తున్నారు. ఇందులో సిబిఐ ఇన్వెస్టిగేటర్‌గా శ్రీనివాస్‌రెడ్డి (నిర్మాత) నటిస్తున్నారు. కోటి, మల్లేష్, కట్ల రాజేంద్రప్రసాద్ వివిధ పాత్రల్లో నటిస్తున్నారు.

# 'గెస్ మై హైట్'



యూపీ బ్యూటీ సోనాల్ చౌహాన్... ఈ భామ తాజాగా ఇన్‌స్టాలో ఓ కొత్త ఫొటోను పోస్ట్‌చేసింది..క్షణాల్లో వైరల్ అయ్యింది.. స్కర్ట్ , స్కిన్ టైట్ దుస్తుల్లో తన అందాలతో కుర్రకారు గుండెల్లో అగ్గిరాజేసేలా ఫోజిచ్చింది.. హైహీల్స్‌తో వైడ్ యాంగిల్‌లో తన హైట్ మొత్తం కవరయ్యేలా కెమెరాలకు ఫోజు లిచ్చింది.. ఈ ఫొటోను ఉద్దేశించి 'గెస్ మై హైట్' అంటూ పోస్ట్ పెట్టింది.. ఇక నెటిజన్లు ఊరుకుంటారా మరి?.. సోనాల్ హైట్ గురించి రకరకాల నెంబర్లు పోస్ట్‌చేస్తున్నారు. కొన్ని సెటైరికల్ కామెంట్లు కూడ లేకపోలేదు.. ఇలా హైట్ గురించి తనకు తానుగానే చర్చకు దారితీసింది.. సాధారణంగా ఇలాంటివి సోషల్ మీడియాలో చాలా అరుదైన సంఘటనలు.. కానీ సోనాల్ హైట్ సమ్‌థింగ్ స్పెషల్ కాబట్టి స్ట్రాటజీతో తెలివిగా ప్రచారం పొందింది.. అయితే సోనాల్ హైట్ ఎంత అంటే.. 170 సెం.మీ.. అయితే ఇందులో హెచ్చుతగ్గులున్నాయా అనేది వికీ సమాచారం తెలుసుకోవాల్సిందే మరి..

# 'రంగమార్తాండ' ప్రతిఒక్కరూ చూడాల్సిన సినిమా: కృష్ణవంశీ

ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణ, బ్రహ్మానందం ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం 'రంగమార్తాండ'.. ప్రచిత్రం లిరికల్స్, సాంగ్స్‌తో ప్రేక్షకుల దృష్టిని విశేషంగా ఆకట్టుకుంటోంది.. మరాఠీ సూపర్‌హిట్ ఎమోషనల్ డ్రామా, నట్ సామ్రాట్‌కు అధికారికంగా తెలుగు రీమేక్‌గా తెరకెక్కిన ఈచిత్రం ఉగాది సందర్భంగా మార్చి 22న థియేటర్లలో ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈసందర్భంగా దర్శకుడు కృష్ణవంశీ సింగర్, నటుడు రాహుల్ సిప్లిగంజ్ మీడియాతో మాట్లాడారు.. ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీమాట్లాడుతూ, ఈచిత్రం ఉగాది సందర్భంగా మార్చి 22న విడుదల కానుందని అన్నారు. సినిమాను చూసిన వారందరూ పాజిటివ్‌గా మాట్లాడు తున్నారని అన్నారు. సినిమా విడుదల తర్వాత ప్రేక్షకులకు కూడ సినిమా బాగా కనెక్ట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు.. ఈసినిమాకు ప్రకాష్‌రాజ్, బ్రహ్మా నందం, రమ్యకృష్ణ నటన ఇళయరాజా సంగీతం, సీతారామశాస్త్రిగారి సాహి త్యం ఇలా సినిమాకు అన్నీకుదిరాయని అన్నారు.. ఈ సినిమాను చూసిన ఒక చిన్నారి ' నేను మా అమ్మ నాన్నాలకు బాగా చూసుకుంటాను..అని



చెప్పటం విశేషం అన్నా రు. అయితే సినిమా చూసిన అందరూ కనెక్ట్ అయ్యారని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి దండ్రులతో ఈసినిమాను చూడాలని కోరారు.. ఇదిలా ఉండగా, ఈచిత్రం చివర్లో రమ్యపై సన్నివేశాలు షూట్ చేసేటపడు చాలా బాధ పడ్డానని అన్నారు. నిజానికి రమ్యకృష్ణ పాత్రను చాలా పవర్‌ఫుల్‌గా డిజైన్ చేశానని, రమ్య కళ్లు చాలా పవర్‌ఫుల్‌గా ఉంటాయన్నారు.. దీంతో ఎలాంటి పెద్ద డైలాగులు లేకుండా కళ్లతోనే నటించాలని రమ్యకు చెప్పినపుడు సరేనని చెప్పిం దన్నారు.. ఈ పాత్ర కోసం మేకప్, హెయిర్ స్టైల్ కూడ తనే చేసుకుందన్నారు.. అయితే ఈసినిమా క్లైమాక్స్‌లో తన మీద సన్నివేశాలు చిత్రీకరించటానికి

# దేశంలోని రాబోతున్న 'జాన్‌విక్'



జాన్ విక్ .. చాప్టం 4 అనేది 2023లో విడుదలైన అమెరికన్ నియో-నోయిర్‌యాక్షన్ థ్రిల్లర్ మూవీ.. దీన్ని చాడ్ స్టాహెల్స్‌కి దర్శకత్వం వహించారు. పి.హాట్టెన్, మైఖేల్ ఫించ్ రాశారు.జాన్ విక్ యొక్క సీక్వెల్ చాప్టర్3. పారాబెల్లమ్,. ఇది జాన్‌విక్ ఫ్రాంచైజీలో 4వ విడత .. కీను రీవ్స్ జాన్‌విక్ చాప్టర్ 4 లో తన పాత్రకు మళ్లీ మళ్లీ బాబా యారాగా మార్చారు.. నాల్గవ భాగం 2018 జాన్‌విక్ చాప్టర్3 పారాబెల్మ్‌కి ప్రత్యేక సీక్వెల్.. జాన్‌విక్ ఫ్రాంచైజీలో పెద్ద చిత్రంగా గుర్తింబడుతుంది.. కొత్త అధ్యాయం విక్ ప్రపంచం... కొత్త శకంలోకి ప్రవేశిస్తుంది.. బాబా యాగా తన ఘోరమైన పోరాట పారక్రమం , పోరాట నైపుణ్యంతో తన శత్రువులపై విధ్వంసం సృష్టించటానికి సిద్ధమయ్యారు.. లయన్స్ గేట్, పివిఆర్ పిక్చర్స్ జాన్‌విక్.. చాప్టర్ 4ను థియేటర్లలో మార్చి24న భారతదేశంలోకి తీసుకొస్తున్నారు. గ్లోబల్ ఐకానన కీను రీవ్స్ నటించిన జాన్‌విక్ కొత్త దానితో తిరిగి వచ్చింది.. మొదటి మూడు చిత్రాలు విజయవంతమైన తర్వాత జాన్‌విక్ ఆకా బూగీమాన్ ప్రవేశిస్తున్నారు. జాన్‌విక్ చాప్టర్4లో అల్లకల్లోలం అతని శత్రువులపై విధ్వంసం సృష్టించటానికి కొత్త దశ అంతా సిద్ధం చేయబడింది.. ఈసందర్భంగా కీను రీవ్స్ మాట్లాడారు.. మేం ప్రపంచ నిర్మాణాన్నివిస్తరించామని, మునుపటి జాన్‌విక్ చిత్రాల్లో చాలా సరదాగా ఊహించనిపరిణామాలు పాత్రలతో మేం కూడ జాన్‌విక్ చర్య యొక్క కొత్తస్థాయిలు, కొత్త ఆయుధాలను కలిగిఉండండని అన్నారు..



# 'జిగేల్ రాణి' మెరుపులు!

ముంబై అందం పూజాహెగ్డే.. ఇపుడు కొత్త సినిమాల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది.. స్టోరీ బాగుంటే తప్ప సంతకం చేయటం లేదని తెలుస్తోంది.. ఈ క్రమంలో తనకున్న ఇమేజ్‌ను పదిలం చేసుకోవటానికి ఎలాంటి అవకాశం వచ్చిన విడిచిపెట్టటం లేదు. ఒకవైపు వాణిజ్య ప్రకటనలు చేస్తూనే సినిమా ఈవెంట్లకు హాజరవుతూ ఉంది.. ఇటీవల కేన్స్ ఉత్సవాల్లో ఈ భామ తళుక్కుమని మెరిసింది.. దీంతో అమ్మడి రేంజ్ పెరిగిపోయింది. అప్పటి నుంచి వాణిజ్య ప్రకటనలు చేయటంలో మరింత ఉత్సాహం చూపుతోంది.. ఇటీవల జరిగిన ఓ అవార్డుల వేడుకల్లో పాల్గొని భారీగానే ఖాతాలో జమచేసుకుందని తెలిసింది.. తాజాగా మరో ఈవెంటలో ఈ బ్యూటీ పాల్గొంది.. చిట్టిపొట్టి దుస్తుల్లో జిగేల్ మన్పించింది. మల్టీకలర్ స్కర్ట్, బ్లౌజ్ ధరించి హాట్‌గా స్టెప్పులలేసి ఆహుతులను అలరించింది..ఈవెంట్‌లో ఓ హిందీపాటకు జిల్‌జిల్‌జిగేల్ రాణి ..పాట స్టెప్పులేసి రంగురంగుల లైట్ల వెలుగులో మెరుపులు కురిపించింది. దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలను అమ్మడు ఇన్‌స్టాలోపోస్ట్‌చేయగా అవి వైరలై కూర్చున్నాయి.

# సౌందర్య లేపనాల్లో ఆధునికత..



సౌందర్య లేపనాల్లో ఆధునికత, ఎల్ఇడి ఫేస్ మాస్క్ లు, ఇంటి చికిత్సలు వంటివి రానున్న కాలంలో చర్మ సంరక్షణకు సంబంధించి అతి పెద్ద మార్పులట. 2023 వచ్చే స్కిన్ కేర్ ట్రెండ్స్ ఇవి.

'స్కిని మలిజం'.. కొవిడ్ సమయంలో బ్యూటీ పార్లర్లు మూత బడటంతో సహజ పద్ధతుల్లో సౌందర్యపోషణకు అలవాటు పడ్డారు చాలా మంది. అలా ఇంట్లో చేసుకునే లేపనాలకు ప్రాముఖ్య తనిస్తున్నారు. అదే ఓ ట్రెండ్‌గా చర్మసంరక్షణ విషయంలో 'స్కినిమలిజం' అనే కొత్త ఉద్యమానికి తెరలేపారు.

ఇంట్లోనే .. ఫేస్ మాస్క్, కెమికల్ పీల్ మాస్క్ వంటివన్నీ ఈ ఏడాది ప్రాచుర్యం పొందితే దీంతోపాటు సన్‌స్క్రీన్ లోషన్ వినియోగం రానున్న ఏడాదిలో పెరగనుందట.

ఎల్ఇడి లైట్ మాస్క్.. వచ్చే ఏడాదిలో ఎల్ఇడి లైట్ మాస్క్‌ల ట్రెండు రానుందట. చార్జింగ్‌తో పని చేసే ఈ మాస్క్ రక్తప్రసరణను చురుగ్గా జరిగేలా చేసి, చర్మానికి చక్కని రంగు తీసుకు రావడమే కాదు.. ముడతలనీ తొలగిస్తుంది. ❑

# యుద్ధభూమిలో మన నారీమణులు



దేశరక్షణకి గుండె ధైర్యం చాలు. దీనికి ఆడ మగ తేడా లేదు. ఇదే విషయాన్ని ఉటంకిస్తూ దేశరక్షణలో భాగస్వాములవ్వడానికి ఏళ్లపాటు పోరాడాం. చివరికి యుద్ధభూమిలో పోరాడే అవకాశాన్ని సాధించాం. సమానత్వ దిశగా సాగే క్రమంలో మరో అడుగు ముందుకు పడింది. తొలిసారిగా సేనలను నడిపే నాయకత్వం హోదాలనూ అందుకు న్నారు మన వీరమణులు. కెప్టెన్ శాలిజా దామీ, కల్నల్ గీతా రాణా.. గూర్చి తెలుసుకుందాం.

**ప్రభుత్వపాఠశాలలో చదివి...** మహిళలు సాయుధ దళాల్లో సమర్థంగా సేవలు అందించకపోతే ఇంత పురోగతి సాధ్యమయ్యేది కాదనే కెప్టెన్ శాలిజా. కృషి, అంకిత భావమే తనను వాయుసేన పోరాట విభాగానికి నాయకత్వం వహించే దిశగా నడిపించాయి అంటారు. పంజాబ్‌లోని సరభా గ్రామానికి చెందిన ఓ మధ్య తరగతి కుటుంబంలో పుట్టారీమె. తండ్రి హార్కేష్ దామీ పంజాబ్ రాష్ట్ర పవర్ కార్పొరేషన్ లిమిటెడ్. తల్లి దేవ్‌కుమారి వాటర్ సప్లయి అండ్ శానిటేషన్ విభాగాల్లో పనిచేశారు. చుట్టుపక్కల అందరూ తమ పిల్లలను కాన్వెంట్‌లో చేరుస్తోంటే, శాలిజను మాత్రం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఎక్కడ చదివినా.. పట్టుదలతో ప్రయత్నిస్తే లక్ష్యాలను ఛేదించడం సులువనే అమ్మానాన్నల మాటలే ఆమెకు స్ఫూర్తి. వాళ్ల నేర్పిన క్రమశిక్షణే తనను ఉన్నత ఆశయాలవైపు నడిపించిందంటారు. శాలిజా. మహిళా కళాశాల నుంచి గ్రాడ్యుయేషన్ చేశారు. భారత వాయుసేన (ఐఎఎఫ్)కు చెందిన మెంటర్ పిపిసింగ్ స్ఫూర్తితో. .ఎన్‌సిసిలో చేరారు. ఇక్కడి అనుభవాలే ఈమెను ఐఎఎఫ్‌లోకి అడుగుపెట్టేలా చేశాయి. '17 ఏళ్లకు పైగా అనుభవంలో నాలాంటి మహిళలనెందరినో చూశా. సాయుధ దళాల్లో మహిళలు సమర్థంగా సేవలందిస్తూ, పురోగతిని సాధిస్తున్నారు' అని చెప్పే శాలిజా 2003లో ఐఎఎఫ్‌లో హెలికాప్టర్ పైలట్‌గా కెరియర్ ప్రారంభించారు. పశ్చిమ సెక్టార్లో హెలికాప్టర్ విభాగానికి ఫ్లైట్ కమాండర్‌గా చేశారు. ఫ్రంట్‌లైన్ కమాండ్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆపరేషన్ల విభాగంలో ఉన్న ఈమె, పశ్చిమ ప్రాంతంలో క్షిపణుల స్క్వాడ్రన్‌కు నేతృత్వం వహించనున్నారు. అ అవకాశం అందుకున్న తొలి మహిళ ఈవిడ.



**తొలి అడుగు చైనా సరిహద్దులో...** లద్దాఖ్‌లో.. భారత్-చైనా సరిహద్దుల్లో స్వతంత్ర ఫీల్డ్ వర్క్‌షాప్‌నకు నేతృత్వం వహించే అవకాశం దక్కించుకున్నారు కల్నల్‌గీతా రాణా! ఈ అవకాశం అందుకొన్న తొలి మహిళా ఆఫీసర్‌గా చరిత్ర సృష్టించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ మెకానికల్ ఇంజినీర్స్ (ఇఎంఇ) కార్ప్స్ సభ్యురాలీమె. ఇన్నాళ్లూ పురుషులకు మాత్రమే పరిమితమైన కమాండింగ్ బాధ్యతలను మహిళలకూ అప్పగించాలన్న నిర్ణయానికి ప్రతీకే ఈవిడ నియామకం! చైనా సరిహద్దులోని ఇఎంఇ యూనిట్ స్వతంత్ర ఫీల్డ్ వర్క్‌షాప్ బాధ్యత చేపట్టారీమె. గీత రాణాది ఆర్మీ నేపథ్యమే! ఈమెది లూధియానా. నాన్న మెహార్ రెజిమెంట్‌లో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్‌గా చేశారు. గీత చెన్నైలో శిక్షణ పూర్తి చేసి, 200లో బాధ్యతలు చేపట్టారు. ఈఎంఇ కార్ప్స్ సభ్యురాలిగా ఆయుధాల డిజైన్, అభివృద్ధి, ప్రయోగం, పరిశీలన వంటి వాటిల్లో పాలు పంచుకున్నారు. 23 ఏళ్ల కెరియర్‌లో సిక్కిం, జమ్మూకశ్మీర్ వంటి ఎన్నో ప్రాంతాల్లో పనిచేశారు. ఈఎంఇ శిక్షణ కేంద్రంలో ఇన్‌స్ట్రక్టర్‌గానూ బాధ్యతలు నిర్వహించారు గీతా రాణా.. ఆర్మీలో ఒక యూనిట్‌కు కమాండర్‌గా వ్యవహరిస్తున్న తొలి నాన్ మెడికల్ ఆఫీసర్ కూడా ! ❑

# అటుకుల కేసరి..

రవ్వకేసరి బోర్‌కొడితే ఇలా అటుకుల కేసరి ట్రై చేయండి. ఘుమఘుమలాడే సువాసనను ఆస్వాదిస్తూ ఈ మిఠాయిని హాయిగా ఆరగించండి.

**కావలసినవి :** అటుకులు-1 కప్పు, నెయ్యి- 7 టేబుల్ స్పూన్లు, జీడిపప్పు, కిస్మిన్-కొన్ని నీళ్లు-1 కప్పు, చిక్కటి పాలు - 2 కప్పులు, పంచదార - ముప్పావు కప్పు, ఏలకులపొడి-కొద్దిగా, ఫుడ్ కలర్- ఆరెంజ్ కలర్ . అటుకుల కేసరి



**తయారీ విధానం...** ముందుగా చిన్నమంట మీద పెట్టుకుని, కళాయిలో 4 టేబుల్ స్పూన్ల నెయ్యి వేసుకోవాలి. నెయ్యి కరిగిన తర్వాత, అటుకుల పొడి వేసుకుని.. గరిటెతో తిప్పుతూ ఉండాలి. అనంతరం నీళ్ల పోసుకుని దగ్గర పడే వరకూ తిప్పాలి. 1 టేబుల్ స్పూన్ నెయ్యి, చిక్కటి పాలు వేసుకుని మళ్లీ తిప్పుతూ ఉండాలి. దగ్గర పడేలోపు మిగిలిన నెయ్యి, ఫుడ్ కలర్ వేసుకుని కలపాలి. చివరిగా ఏలకుల పొడి, జీడిపప్పు, కిస్మిస్ వేసుకుని బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. చల్లారిన తర్వాత సర్వ్ చేసుకుంటే సరిపోతుంది. ❑

# పిల్లలు ధైర్య వంతులుగా..



పిల్లలను ధైర్యంగా ఆత్మవిశ్వాసం గల వారిగా పెంచడం అత్యవరం అప్పుడే వాళ్ల ప్రతి పనిలో చురుగ్గా సాగు తారు. పిల్లలను ధైర్య వంతులు గా మలిచేందుకు సైకాలజిస్టులు చెబుతున్న సూచనలివి.

- పిల్లలు ఏ విషయాలను బయపడతారో తెలుసుకోవాలి. వారిలోని భయాలను పోగొట్టాలి. అప్పుడే వారు ఏ విషయాన్నై తల్లిదండ్రులతో పంచుకుంటారు.
- ఓటమిని కూడా గెలుపుతో సమానంగా అంగీకించాలని పిల్లలకు చెప్పాలి. లేదంటే వాళ్ల ఎందులోనైనా ఓడిపోయినప్పుడు తీవ్ర నిరాశకులోనయూ అవకాశముంది.
- కొత్త పనులు, వారికి ఇష్టమైనవి నేర్చుకొనేందుకు పిల్లలను ప్రోత్స మిస్తూ ఉండాలి.
- పిల్లలు పెద్ద విజయాలు సాధించాలని కోరుకోవడం మంచిదే. అయితే వారు గొప్పగా చేసిన ప్రతి చిన్న పనిని మెచ్చుకోవాలి. వారు చిన్న బహుమతి గెలిచినా కూడా అభినందించడం. ప్రయత్నించి ఓడిపోయినప్పుడు వెన్నుతట్టి ప్రోత్స మించడం ఎంతో ముఖ్యం.
- తోటి పిల్లలతో పోల్చడం ఒక్కోసారి అత్యన్యూనతకు లోనుచేసి, వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీస్తుంది. ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక ( పత్యేకత ఉంటుంది. మీ పిల్లల ప్రతిభ గుర్తించి ఆ దిశగా నడిపించాలి. ❑









# అందమైన పూల ఆభరణాలు



పూలంటే అమ్మాయికు ఎంతో ఇష్టం. మల్లెలను మరువంతో జత చేసి మాల కట్టి కొప్పున పెట్టుకుంటాం. వాటిని హారం చేతులకు బ్రేస్‌లెట్, చేతి వేళ్లకు ఉంగరాల రూపునిచ్చారు. ఇవి పెట్టుకుంటే ప్రకృతి కాంతలా కనిపించడం ఖాయం.







## చెలి చిట్కా

చపాతీలు మిగిలిపోతే మర్నాడు వాటిని నూనెతో కాకుండా వెన్నతో కొద్దిగా కాల్చితే రుచిగా ఉంటాయి.

# ఇది దివ్యౌషధం..

మీ వంటింట్లో దాల్చిన చెక్క ఉంటే.. మీరు ఆరోగ్యవంతులవుతారు. ఇందుకోసం చిన్న చిన్న చిట్కాలున్నాయి. చిటికెలో తెలుసుకుందాం.. చెట్టు బెరడు నుంచి వచ్చే దాల్చిన చెక్క.. సువాసన వెదజల్లడమేకాదు.. వంటల్లో ఇది హాట్ స్పైస్ కూడా. స్నాక్స్‌లో కూడా దీన్ని చల్లుకుంటారు. ఒకరకమైన టీలో ఈ పొడి కూడా కలుపుతారు.

ముఖంపై కురుపులు, దద్దుర్లు, కాయలు వంటివి ఏవైనా ఉంటే.. కంగారు పడాల్సిన పనిలేదు. ఒక వంతు దాల్చిన చెక్క.. మూడు వంతుల తేనె కలిపి మిశ్రమంలా చేసి కురుపులు, మొటిమల వంటి వాటిపై రాసుకోండి. 25 నిమిషాల తర్వాత నీటితో కడిగేసుకోండి. ఇది గాయం ఉన్న చోట రక్త సరఫరాను పెంచుతుంది. అందువల్ల మీకు ఆ



కురుపులు 2 లేదా 3 రోజుల్లో నయమవుతాయి. అక్కడ కొత్త చర్మకణాలు వచ్చేసి.. మీకు ఎలాంటి మచ్చలూ కనిపించవు.

చర్మం మిలమిలా మెరిసపోవాంటే దాల్చిన చెక్క పొడితో పని ఉంటుంది. ఈ పొడిని నిమ్మరసం, పెరుగులో కలిపి. ముఖం, మెడ వెనుక భాగం అంతా రాసుకొని, గాలి తగిలేలా కూర్చోండి. ఆరిపోయే వరకూ అలా ఉండండి. ఇప్పుడు కొద్దిగా వేడి ఉన్న నీటితో కడుక్కోండి. మీ చర్మంపై ఉండే జిడ్డు, మురికి, దుమ్ము, మచ్చలు వంటివి అన్నీ మాయ మవతాయి. అంతేకాదు 2,3 రోజుల్లో చర్మంపై ఉండే ముడతలు కూడా పోతాయి.

- కాళ్లనొప్పులు, కీళ్ల నొప్పులతో బాధపడేవారు. 2 టీ స్పూన్ల తేనె, 2 టీ స్పూన్ల దాల్చిన చెక్క పొడిని కలిపి.. గోరువెచ్చటి నీటిలో వేసి నొప్పి ఉన్న చోట రోజుకు రెండు సార్లు మసాజ్ చేసుకోండి. 2 లేదా 3 రోజుల్లో నొప్పి మాయమవుతుంది. మీరు నమ్మలేరు. ఆలా ఎలా పోయింది అని అనుకుంటారు కూడా. పొట్టలో సమస్యలకు దాల్చి చెక్కంత మంచిది మరొకటి లేదు. తేనె, దాల్చిన చెక్క పొడి కలిపి.. కొద్దిగా తాగండి. పొట్ట మొత్తం క్లీన్ అవుతుంది. అలాగే రాత్రి నిద్రపోయే ముందు.. దాల్చిన చెక్క పొడి, నువ్వుల గింజలు కలిపి తినండి. తెల్లారి పొట్ట మొత్తం క్లీన్ అవుతుంది.
- మీరు అధిక బరువుతో బాధపడుతుంటే.. రోజూ అర టీస్పూన్ దాల్చిన చెక్క పొడిని నీటిలో కలిపి తీసుకోవచ్చు. దీని ద్వారా మీ బాడీలో చెడు కొలెస్ట్రాల్ పోవడమే కాదు. షుగర్ లెవెల్స్ కూడా కంట్రోల్ అవుతాయి. ముఖ్యంగా టైప్ 2 దయాబెటిస్‌తో బాదపడేవారికి ఇది బాగా పనిచేస్తుంది.
- మీరు అధిక బరువులో బాదపడుతుంటే.. రోజూ అర టీస్పూన్ దాల్చిన చెక్క పొడిని నీటిలో కలిపి తీసుకోవచ్చు. దీని ద్వారా మీ బాడీలో చెడు కొలెస్ట్రాల్ పోవడమే కాదు. షుగర్ లెవెల్స్ కూడా కంట్రోల్ అవుతాయి. ముఖ్యంగా టైప్ 2 దయాబెటిస్‌తో బాధపడేవారికి ఇది బాగా పనిచేస్తుంది
- జలుబు, గొంతులో నొప్పి, మంట, గరగర వంటివి ఉంటే.. దాల్చినచెక్క పొడిని, తేనెతో కలిపి తీసుకోవాలి. లేదంటే టీలో దాల్చిన చెక్క పొడిని వేసుకొని తాగొచ్చు మరీ ఎక్కువ వేసుకోకుండా కొద్దిగానే వేసుకోవాలి. ఎందుకంటే దీనికి వేడి చేసు గుణం కూడా ఉంటుంది. ❑

# కాశీలో వదిలేయాల్సింది ఏంటి ?

**కాశీకి వెళ్తే, కాయో..** పండో వదిలేయాలని పెద్దలు అంటారు. అందులో వర్మమేమిటి? అసలు ఏం చెబుతోంది? కాశీకి వెళితే కాయో, పండో వదిలేయాలని ఎక్కడా చెప్పలేదు. శాస్త్రం చెప్పిన విషయాన్ని.. కొందరు తెలిసీ తెలియని విషయ పరిజ్ఞానంతో వాళ్లకు అనుకూలంగా మార్చుకున్నారు. కాశీ క్షేత్రం విషయంలో శాస్త్రం చెబుతున్నది ఏంటంటే? కాశీ వెళ్లి గంగలో స్నానం చేసి 'కాయాపేక్ష, ఫలాపేక్షను గంగలో వదిలి, ఆ విశ్వనాథ దర్శనం చేసుకొని ఎవరి ఇళ్లకు వాళ్లు తిరిగి వెళ్లాలని అంతర్థాం. ఇక్కడ కాయాపేక్షా, ఫలాపేక్ష అంటే ఈ కాయపై, ఫలాపేక్షా పూర్తిగా వదలుకొని కేవలం నిజమైన భక్తితో ఆ ఈశ్వర చింతన కలిగి ఉండమని పెద్దలు చెప్పారు. కాలక్రమేణా అది కాయ పండుగా మారిపోయింది. అంతే కానీ, కాశీకి వెళ్లి ఇష్టమైన కాయగూరలు, తిండి పదార్థాలు గంగలో వదిలేస్తే మనకు వచ్చే భక్తి కానీ, అందులో నిజమైన పుణ్యం ఏమీ ఉండదు. శాస్త్రం నిజంగా ఎలా చెబుతుందో అర్థం చేసుకొని ఆ క్షేత్ర దర్శనము, ఆ సంప్రదాయం పాటిస్తే నిజమైన ఆధ్యాత్మిక చైతన్యం వస్తుంది. అంతేకానీ, మామిడి పండుని, వంకాయని గంగలో వదిలేస్తే వచ్చే ఉపయోగం ఏమీ ఉండదు. అసలు ప్రతి మనిషి, తన జీవిత చరమాంకంలో బంధాలు, రాగ ద్వేషాలు, తోటి వారితో వివాదాలు వదిలి పెట్టాలి. కాశీ యాత్ర చేయటం వెనుక అసలు అంతర్థాం ఇదే. ఆ విశ్వనాథుడిని దర్శించి, అప్పటి నుంచి మృత్యువు దరి చేరే వరకూ మనసును ఆ ఈశ్వరుడిపై లగ్నం చేయాలి. అప్పుడే జీవితమనే పరమపదసోపాన పటంలో ఆత్మ ఈశ్వరుడి పాదాల చెంతకు చేరుతుంది. ❑



ఆధ్యాత్మికం

# పరీక్షల వేళల్లో సమయ పాలన

సమయాభావం అనేది పరీక్షల సమయంలో చాలా పెద్దగా కనిపిస్తుంది. సాధారణంగా ఎక్కువ సమయంలో తక్కువ పనులు చేస్తున్నప్పుడు ఏమీ అనిపించకపోవచ్చు. గానీ తక్కువ సమయంలో ఎక్కువ పనులు చేయాల్సి వచ్చినప్పుడు మాత్రం చాలా కష్టమనిపిస్తుంది. కాలాన్ని అటూఇటూతిప్పే శక్తి మనిషికి ఎలాగూ లేదు.

కాబట్టి, వ్యూహాత్మకంగా సమయాన్ని పొదుపు చేసుకోవాలి. ఒక్కో పనికి రోజూ కేటాయించే వ్యవధిని కొద్దికొద్దిగా తగ్గించుకుంటూ రావడం ఒక్కటే అందుకు ఒక మార్గం. ఉదాహరణకు అప్పటిదాకా స్నానానికి అరగంట సమయాన్ని కేటాయించిన వాళ్లు, పరీక్షల సమయంలో దాన్ని 10 నిమిషాలకే కుదించాలి. రెడీ అవ్వడానికి 10 నిమిషాలు కేటాయించేవారు దాన్ని 5 నిమిషాల్లోనే ముగించాలి. సులభంగా జీర్ణమయ్యే పదార్థాలు తీసుకోవడం ద్వారా భోజనం సమయం తగ్గించాలి.

ఇలా ఒక్కో పనిలో ఐదు పది నిమిషాలు తగ్గిస్తూ వెళితే రోజు మొత్తంలో అటు ఇటుగా కనీసం రెండు గంటల సమయమైనా మిగులుతుంది. పరీక్షల వేళ రెండు గంటలంటే చాలా ఎక్కువే. అదేవిధంగా అంతకు ముందులా ప్రతి సబ్జెక్ట్‌ను మొదటి పేజి నుంచి చివరి పేజీ దాకా చదివేయడం కాకుండా, ఆయా పాఠాల ఆధారంగా సంక్షిప్తంగా రాసుకున్న సినాప్సిస్‌లు. చదువుకోవాలి. ఇది సమయం మిగిలేలా చేస్తుంది. అయితే, అప్పటికే సినాప్సిస్‌లు సిద్ధం చేసుకున్నారా లేదా అన్నది వేరే ప్రశ్న. ఒకవేళ సిద్ధం



చేసుకుని ఉండక పోతే, అప్పటి కప్పుడు సిద్ధం చేసుకోవడం కూడా పెద్ద కష్టమేమీ కాదు. సబ్ హెడింగ్‌కూ సమ్ హెడంగ్‌కూ మధ్య అండర్‌లైన్ చేసుకున్న వ్యాక్యాల్ని కూడా జతచేసి మెరుగైన సినాప్సిస్ తయారు చేసుకో వచ్చు.ఏమైనా సినాప్సిస్ చూడగానే చాప్టర్‌లోని కీలకాంశాలన్నీ జ్ఞప్తికి వచ్చేలా సిద్ధం చేసుకోవాలి. అలా అయితే అహోరాత్రులూ, నిద్రాహారాలు మానేసి పుస్తకాల్లో తలదూర్చాల్సిన అవసరం ఉండదు. మధ్య మధ్యలో రిలాక్స్ అయ్యే సమయం చిక్కుతుంది. ఎటు తిరిగి పరీక్షల సమయంలో సమయపాలన అనేది పిల్లలకు చాఆ అవసరం. దాన్ని నెమ్మది నెమ్మదిగా వారికి నేర్పితే చదువుకునేందుకు సమయం సరిపోవడం లేదనే కంప్లయింట్ రాదు. ❑

# టీమిండియా అవమానకర ఓటమి





## పది వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు
## మ్యాచ్ ఆరంభంనుంచే వికెట్లుకోల్పోయిన భారత్
## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా మిచెల్ స్టార్క్

**విశాఖపట్టణం:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య జరిగిన రెండో వన్డేలో భారత్ అవమానకరంగా ఓటమి పాలైంది. విశాఖపట్టణం వేదికగా ఆదివారం జరిగిన ఈమ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు టీమిండియాను పది వికెట్ల తేడాతో అలవోకగా ఓడించింది. మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన టీమిండియా 26 ఓవర్లలో 117 పరుగులకే ఆలౌట్ కాగా ఈ లక్ష్యాన్ని కేవలం 11 ఓవర్లలోనే ఆస్ట్రేలియా టీమ్ వికెట్ నష్టపోకుండా ఛేదించింది. ఓపెనర్లు మిచెల్‌మార్ష్ 66 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 36 బంతుల్లో ఆరుఫోర్లు, ఆరుసిక్స్‌లతో గడగడలాడించాడు. ట్రావిస్‌హెడ్ కూడా 51పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 30 బంతుల్లో పదిఫోర్లుచేసి మొదటినుంచే టాప్‌గేర్‌లో పోటీపడ్డారు. తొలి వన్డేలో భారత్ ఐదు వికెట్లతేడాతో గెలిచింది. మూడు వన్డేలసిరీస్‌ప్రస్తుతం 1:1తో సమంగా మారింది. ఇక విజేతను నిర్ణయించే చివరి వన్డే బుధవారం చెన్నైలోని చేపాక్ స్టేడియంలో జరుగుతుంది. 118 పరుగుల లక్ష్యఛేదనలో ఆస్ట్రేలియా ఓపెనర్లుట్రావిస్ హెడ్, మిచెల్‌మార్ష్ దూకుడుగా ఆడారు. ఇన్నింగ్స్ రెండో ఓవర్‌వేసిన సిరాజ్ బౌలింగ్‌లోట్రావిస్ హెడ్ బ్యాక్‌టుబ్యాక్‌ఫోర్లు కొట్టాడు. మూడో ఓవర్‌లో షమీకి మిచెల్‌మార్ష్ బ్యాక్‌టుబ్యాక్ బౌండరీలు దంచేసాడు. ఆ తర్వాత మళ్లీ ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో సిరాజ్‌కు ట్రావిస్‌హెడ్ వరుసగా నాలుగుఫోర్లు బాదేశాడు. ఇకహార్దిక్ పాండ్యాయ ఇన్నింగ్స్ ఎనిమిదవ ఓవర్‌లో మిచెల్‌మార్ష్ చుక్కలుచూపించాడు. ఆ ఓవర్‌లో మూడు సిక్సర్లు బాదిన మార్ష్‌కేవలం 28 బంతుల్లోనే తన అర్ధసెంచరీపూర్తిచేసాడు. కుల్దీప్‌యాదవ్, అక్షర్‌పటేల్‌ని కూడా ఓపెనర్లు వదిలిపెట్టలేదు. తొలుత బ్యాటింగ్ చేపట్టిన టీమిండియా ఆరంభంనుంచే వికెట్లు నష్టపోతూ వచ్చింది. రోహిత్‌శర్మ 15, శుభ్‌మన్‌గిల్, సూర్యకుమార్‌యాదవ్‌లు పరుగుల్లేకుండానే క్రీజును వీడారు కెఎల్‌రాహుల్ తొమ్మిదిపరుగులకే వెనుదిరిగాడు. మిచెల్‌స్టార్క్ దెబ్బకు బెట్ అయ్యారు. విరాట్‌కోహ్లీ 35 బంతుల్లో నాలుగు ఫోర్లతో 31పరుగులుచేసాడు. చివరలో అక్షర్‌పటేల్ 29 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రెండు సిక్సర్లతో జట్టుపరువు కాపాడాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్‌స్టార్క్ ఐదు వికెట్లుతీస్తే సీన్ అబ్బాట్‌మూడు, నార్తుథన్ ఎలిస్ రెండు వికెట్లుతీసారు. ఇక ఈమ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ దిమ్యాచ్‌గా మిచెల్‌స్టార్క్ నిలిచాడు.

## అనుకున్నంత స్కోరు సాధించ లేకపోయాం: రోహిత్‌శర్మ



**విశాఖపట్నం:** ఆసీస్‌తో జరిగిన రెండో వన్డేమ్యాచ్‌లో తగినంత స్కోరును బోర్డుపై కొనసాగించలేకపోయామని, వరుసగా వికెట్లు నష్టపోవడం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పాడు. బ్యాటింగ్ వైఫల్యం వల్లనే ఓటమి పాలయ్యామని రోహిత్ చెప్పాడు. ఆదిలోనేశుభ్‌మన్‌గిల్ వికెట్ జారినతర్వాత తనతోపాటు కోహ్లీ ఇద్దరూ 30నుంచి 35 పరుగులు వేగంగాచేసామని, కానీ తర్వాత తాను వికెట్ నష్టపోయానని వెంటనే బ్యాక్‌టుబ్యాక్ వికెట్లునష్టపోయామన్నాడు. దాంతోటీమ్ వెనకడుగు వేసి మళ్లీపుంజుకోలేకపోయిందని రోహిత్ వివరణ ఇచ్చాడు. 117 పరుగులుమాత్రమే చేసే పిచ్‌కాదని, మేం తగినంత స్కోరును కూడా రాబట్టలేకపోయామన్నాడు. ఆసీస్ ఎడమచేతివాటం ఫాస్ట్‌బౌలర్ మిచెల్‌స్టార్క్ బంతిని స్వింగ్‌చేస్తూ మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసాడు. భారత బ్యాటర్లు తడబడిన పిచ్‌పైనే ఆసీస్‌ఓపెనర్లు మిచెల్‌మార్ష్ 66 చేసాడు. ట్రావిస్‌హెడ్ 51పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచారు. అలవోకగా షాట్స్ ఆడగలిగారు. స్టార్క్ అద్భుతమైన బౌలర్ అని కొత్త బంతితో అద్భుతాలుచేస్తున్నాడు. స్టార్క్‌కొత్త బంతిని స్వింగ్‌చేసి ఇబ్బందిపెట్టాడని రోహిత్ అన్నాడు.

## రెండో వన్డే స్టేడియంలో హీరో నాని సందడి



**విశాఖపట్నం:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య విశాఖ స్టేడియంలోజరిగిన రెండో వన్డేలో సినీ హీరోనాని సందడిచేసారు. ఆయన హీరోగా నటించిన దసరా సినిమా ఈనెల 30న విడుదలకానుంది. దసరా మూవీ ప్రమోషన్‌లో విశాఖవచ్చిన నాని రెండో వన్డేకి ముందు మైదానంలో కాసేపు సందడిచేసాడు. ఈక్రమంలో మ్యాచ్‌కామెంటేటర్లుగా ఉన్న మాజీ క్రికెటర్లతో మాట్లాడిన నాని, దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్‌కి తన కవర్‌డ్రైవ్ స్కిల్స్‌కూడా చూపించాడు. జెర్సీ మూవీలో నాని ప్రొఫెషనల్‌క్రికెటర్ పాత్రలో పింఛాడు. ఈ సినిమాకోసం చాలారోజులు నాని క్రికెట్‌ప్రాక్టీస్‌చేసాడు. వైజాగ్ వన్డేలో నాని ప్రత్యేకంగా తయారుచేయించిన జెర్సీని వేసుకున్నాడు. ఆజెర్సీ వెనుక ధరణి మబార్చి30 అని రాసి ఉంది. దసరా సినిమాలోనాని ధరణి క్యారెక్టర్‌పోసించాడు. ఈమూవీలో నానికి జోడీగా కీర్తిసురేష్ నటించింది. ఈ టీషర్ట్‌ధరించి స్టేడియానికి వచ్చిన నానినిచూసిన క్రికెట్ అభిమానులతోపాటు క్రికెటర్లు, మాజీ క్రికెటర్లు కూడా సంతోషం వ్యక్తంచేసారు.

## వన్డేసిరీస్ డిసైడింగ్‌మ్యాచ్ టికెట్లకోసం క్యూలు!



**చెన్నై:** భారత్‌లోక్రికెట్‌ఫీవర్ పీక్‌స్థాయిలో ఉంటుందనడానికి టికెట్ల కొనుగోలుకు వచ్చే అభిమానులే నిదర్శనం. భారత్‌ఆస్ట్రేలియా జట్లమధ్య జరిగే సిరీస్ డిసైడింగ్ మ్యాచ్ ఈనెల 22వ తేదీ చెన్నై చేపాక్ స్టేడియంలో జరగనున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం టికెట్లకోసం ఇప్పటినుంచే అభిమానులు క్యూలు కడుతున్నారు. టికెట్ల సేల్స్ఆలశ్యం కావడంతో క్యూలైన్‌లోనే కునుకు తీస్తున్నారు. ముంబైలో జరిగిన తొలి వన్డేలో భారత్ అతికష్టంమీద గెలిచింది. రాహుల్ అర్ధశతకంతో జట్టును గెలిపించాడు. రెండో వన్డేలో ఘోరమైన పరాభవం జరిగింది. మిచెల్‌స్టార్క్, సీన్ అబ్బాట్, నాథన్ ఎల్లీస్ అద్భుత బౌలింగ్‌లో టీమిండియా బ్యాటర్లు చేతులెత్తేసారు. స్వదేశంలో ఆసీస్‌పై అతితక్కువస్కోరునమోదుచేసారు. 118 పరుగుల టార్గెట్‌ను ఆసీస్ ఓపెనర్లేఛేదించేసారు. అందులోనూ 11 ఓవర్లలోనే లక్ష్యసాధనను అధిగమించారు. దీనితో చెన్నైలోని ఎంఎం చిదంబరం స్టేడియంలోజరిగే మ్యాచ్ కీలకంగా మారింది. సిరీస్ డిసైడర్‌మ్యాచ్ టికెట్లకోసం రెండో వన్డేకుముందునుంచే అభిమానులు క్యూకట్టారు. ఉదయం రెండు గంటలనుంచే స్టేడియం వద్ద క్యూలో నిలుచున్నారు కొందరయితే దుప్పట్లు తెచ్చుకుని కప్పుకుని పడుకుని కనిపించారు. ఇప్పటివరకూ జరిగిన రెండు ఓవర్లుల పూర్తిగా 50 ఓవర్లు జరగలేదు. చెన్నైలో అయినా హైస్కోరింగ్‌మ్యాచ్ జరిగితే బాగుంటుందని ఫ్యాన్స్ ఆశతో ఉన్నారు.

## రెండో వన్డేలో ఆస్ట్రేలియా అరుదైన రికార్డు!

**విశాఖపట్టణం:** తొలివన్డేలో ఓటమికి టీమిండియాపై ఆస్ట్రేలియా కసితీర్చుకుంది. టీమిండియాతో జరిగిన రెండో వన్డేలో ఏకంగా పదివికెట్లతేడాతో విజయం సాధించింది. 118 పరుగుల లక్ష్యాన్ని కేవలం 11 ఓవర్లలోనే ఛేదించింది. ఆసీస్ ఓపెనర్లు మిచెల్‌మార్ష్66, ట్రావిస్ హెడ్ 51పరుగులతోనే మ్యాచ్‌ను ఫినిష్‌చేసేసారు. 11ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించిన ఆస్ట్రేలియా అరుదైన రికార్డుసాధించింది. టీమిండియాపై వన్డేల్లో ఓవర్లపరంగా అత్యధిక వేగంగా టార్గెట్‌ఛేదించిన జట్టుగా ఆసీస్ నిలిచింది. అంతకుముందు 2019లో హామిల్టన్‌వేదికగా జరిగిన ఓ వన్డేమ్యాచ్‌లో భారత్‌పై93 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ 14.4 ఓవర్లలో ఛేదించింది. ఇప్పటి వరకూ వేగవంతమైన ఛేజింగ్ అయితే ఇపుడు కివీస్ రికార్డును ఆస్ట్రేలియా బ్రేక్‌చేసింది. ఓవర్లపరంగా ఆస్ట్రేలియాకు ఇది మూడో అతిపెద్ద విజయం. అంతకుముందు 2004లో యుఎస్‌ఎపై 66 పరుగుల లక్ష్యాన్ని కేవలం 7.5 ఓవర్లలోనే ఆసీస్‌సాధించింది.

## ఐపిఎల్‌లో మెరుపు హీరోలు..



**న్యూఢిల్లీ:** ఐపిఎల్2023 మరికొద్దిరోజుల్లో ప్రారంభం కానున్న తరుణంలో ఈసారి ఐపిఎల్ సీజన్‌లో సూపర్‌గా రాణించి ప్రత్యర్థులకు చెక్‌పెట్టే ఆటగాళ్లపై జోరుగా అంచనాలుపెరుగుతున్నాయి. పొట్టిఫార్మాట్‌లోనంబర్‌వన్ బ్యాటర్‌గా ఉన్న సూర్యకుమార్‌యాదవ్ టి20ల్లో డేంజరస్ బ్యాటర్లునిరూపించుకున్నాడు. ఈఏడాదిఐపిఎల్‌లో సూర్యను మూడోస్థానంలోపఉంపుతారన్న ప్రచారం జరుగుతోంది. ఇక శ్రీలంకతో వన్డేసిరీస్‌నుంచి రోహిత్‌కూడా కోల్పోయిన ఫామ్ అందుకున్నాడు. బంతిని బౌండరీ దాటించడం రోహిత్ స్పెషాలిటీ. టీమిండియా టి20 జట్టులో చోటు దక్కాలన్నా రోహిత్‌రాణించాలి. ఈసీజన్‌లో రెచ్చిపోవడం ఖాయం అని ఫ్యాన్స్ అంచనా. మళ్లీ తన పూర్వపు ఫామ్ అందుకుంటున్న కోహ్లీపరిమిత ఓవర్లక్రికెట్‌లో చెలరేగిపోతాడు. ఆర్సీబీ జట్టుకు ఈసారి కప్పు అందించేందుకు పట్టుదలగా ఉన్నాడు ఐపిఎల్‌లో రాణించి టి20 జట్టులోమళ్లీకొనసాగే పట్టులో ఉన్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ ఎంఎస్‌దోనీకి ఇదే చివరి ఐపిఎల్ కావచ్చు. ఈసీజన్‌ను స్పెషల్‌గా మార్చేందుకు ధోనీ ఎంతోశ్రమిస్తున్నాడు ముందే ఐపిఎల్‌ప్రాక్టీస్‌కోసం చెన్నైకు చేరుకున్నాడు. గతఏడాది ఐపిఎల్‌లో తనలో సత్తా తగ్గలేదని చూపించిన ఆతడు ఈసారిమరింత రెచ్చిపోతాడని అంచనా. ఐపిఎల్ వేలంలో ఊహించనివిధంగా భారీ ధరకు అమ్ముడయిన ఇంగ్లండ్ ప్లేయర్ మ్యారీబ్రూక్ టెస్టుల్లో సెంచరీలమీద సెంచరీలుచేస్తున్నాడు. సన్‌రైజర్స్ మిడిలార్డర్ మరింత పటిష్టం అయింది. ఇక మినివేలంలో దాదాపు అన్ని జట్లు కొనేందుకు పోటీపడిన ఆటగాళ్లలో శామ్ కరన్‌పేరు ఉంది. బ్యాటింగ్‌లోనేకాకుండా పేసర్‌గా కూడా రాణించగలనని కరన్ నిరూపించుకున్నాడు టి20 ప్రపంచకప్‌లో సూపర్‌బౌలింగ్‌తో ప్రత్యర్థులకు చమటలుపట్టించాడు. పంజాబ్‌జట్టులో ఉన్న ఆతడిపైనే ఆశలు పెరిగాయి. మోకాలి గాయంతో ఐపిఎల్‌కు దూరం అవుతాడని భావించినా ఇంగ్లండ్ టెస్ట్‌కెప్టెన్ మళ్లీ ఐపిఎల్‌లోకి వచ్చాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌కు స్టోక్స్ ఎంతో కీలకం అవుతున్నాడు. భవిష్యత్తులో జట్టుపగ్గాలు ఆతడికే రావచ్చు. మంచి ఫామ్‌లో ఉన్న ఫాఫ్ డుప్లెసిస్ కూడా ఈసారి అంచనాలను ఆటేస్తాడని అంచనా. బిగ్‌బాష్ లీగ్‌లో సెంచరీ బాదిన ఆతడు దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లోకూడా చెలరేగాడు. ఆర్సీబీకి మంచి బోణీచేస్తాడని అందరినోటా వినిపిస్తోంది. అలాగే భారత్‌జట్టులోని శుభ్‌మన్‌గిల్, శ్రీలంక జట్టులోని వనిందు హసరంగలు కూడా తమతమ సత్తాను చాటేందుకు ఐపిఎల్ 2023 వేదిక చేసుకుంటారని ఫ్యాన్స్ జోరుగా అంచనాలువేస్తున్నారు.

# చిన్న కార్లకే భారత్‌లో ఎక్కువ డిమాండ్

**న్యూఢిల్లీ, మార్చి 19:** భారత్‌లో చిన్న కార్లకు ఎంతో డిమాండ్ ఉంది. అయితే కరోనా సంక్షోభం వల్ల కార్ల విక్రయాల్లో రెండేళ్ల పాటు క్షీణత నమోదైంది. గత యేడాది కాలంగా అమ్మకాలు పుంజుకోవడంతో కార్ల తయారీదారుల్లో ఉత్సా



హం నెలకొంది. ముఖ్యంగా చిన్న కార్ల అమ్మకాలు గతంలో మాదిరే అత్యధిక సంఖ్యలో నమోదవుతున్నాయి. ఈ క్రమంలో భారత్‌లో అత్యధికంగా విక్రయాలు జరుపుకుంటున్న టాప్-10 హ్యాచ్ బ్యాక్ కార్లు ఇవే. మారుతి సుజుకి పోర్ట్‌ఫోలియోలో ఎంతో స్టయిలిష్‌గా ఉండే చిన్న కారు బాలెనో. మారుతి తన నెక్సా సిరీస్‌లో వీటిని విక్రయిస్తోంది. భారత్‌లో బాలెనో కారుకు ఎంతో డిమాండ్ ఉంది. గత ఫిబ్రవరిలో నమోదైన అమ్మకాలే అందుకు నిదర్శనం. 2023 ఫిబ్రవరిలో 18,592 బాలెనో కార్లు అమ్ముడయ్యాయి. స్విఫ్ట్ కూడా మారుతి సుజుకి సంస్థ తయారీనే. మారుతి సంస్థ విక్రయించే కార్లలో ఇది చాలా పాపులర్. ఎగువ మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే కారు కావడంతో అమ్మకాలపరంగా రెండో స్థానంలో నిలిచింది. గత ఫిబ్రవరిలో మారుతి సుజుకి సంస్థ 18,412 స్విఫ్ట్ కార్లను విక్రయించింది. ఆల్టో కూడా మారుతి సంస్థకు చెందినదే. ఆల్టోనే కాదు ఆల్టో కె10 కూడా భారత్‌లో అందుబాటులో ధరల్లో ఉండే కారుగా గుర్తింపు పొందింది. గత ఫిబ్రవరిలో ఆల్టో 18,114 కార్లను విక్రయించింది. వాగన్ ఆర్ కూడా మారుతికి చెందినదే. లుక్స్ పరంగా ఎంతో ఆకట్టుకునేలా ఉండే వాగర్ ఆర్ అమ్మకాల పరంగానూ ఫర్వాలేదు. గత నెలలో 16,899 వాగన్ ఆర్ కార్లు అమ్ముడయ్యాయి. దక్షిణ కొరియా కార్ల తయారీ దిగ్గజం హ్యుండాయ్ భారత్‌లో అడుగు పెట్టాక శాంత్రో మోడల్‌తో ఇక్కడి ప్రజల మనసుదోచుకుంది. కాలక్రమంలో శాంత్రో ఉత్పత్తి ఆగిపోయినా, అదే డిజైన్‌తో ఉండే గ్రాండ్ ఐ10 నియోస్‌ను కొనసాగిస్తోంది. గత నెలలో హ్యుండాయ్ సంస్థ 9,635 గ్రాండ్ ఐ10 నియోస్ కార్లను విక్రయించింది. ఐ20 కారు ఇది కూడా హ్యుండాయ్ సంస్థ తయారీనే. చిన్న కారు అయినా స్పోర్టీ లుక్‌తో ప్రీమియం మోడళ్లకు దీటుగా నిలుస్తుంది. గత నెలలో 9,287 ఐ20 కార్ల విక్రయాలు నమోదు చేసింది. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ నుంచి ఉత్పత్తి అయ్యే చిన్న కారు టియాగో. ఇది కూడా ఫిబ్రవరిలో 7,457 టియాగోకార్లను విక్రయించింది. మారుతి సుజుకి పోర్ట్‌ఫోలియోలోని మరో చిన్న కారు ఇగ్నిస్. సాలిడ్ లుక్‌తో ఆకట్టుకునేలా డిజైన్ చేశారు. గత ఫిబ్రవరిలో మారుతి సుజుకి సంస్థ 4,749 ఇగ్నిస్ కార్ల విక్రయాలు జరిపింది. సెలెరియో కూడా మారుతికి చెందినదే. ఇది కూడా ఫిబ్రవరి 4,458 సెలెరియా మోడల్ కార్లను మారుతి సంస్థ విక్రయించింది. జపనీస్ కార్ల తయారీ దిగ్గజం టయోటా రూపొందించిన గ్లాంజా. ఇది కూడా ఫిబ్రవరిలో 4,223 గ్లాంజా కార్లను విక్రయించింది.

# ఐపిఒకు ఐఆర్ఇడిఎ కసరత్తు

**ముంబై, మార్చి 19:** ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ లిమిటెడ్ (ఐఆర్ఇడిఎ)ని ఐపిఒగా తీసుకురావడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తాజా ఈక్విటీ షేర్లను జారీచేయడం ద్వారా నిధుల ఐపిఒగా తీసుకురానున్నారు. ఐఆర్ఇడిఎ ఐపిఒ రూట్ వాస్ ద్వారా బుక్ బిల్డింగ్ ప్రాతిపదికన ప్రజలకు ఒక్కొక్కటి రూ.10 చొప్పున 13.90 కోట్ల తాజా ఈక్విటీ షేర్లను జారీచేయడానికి అనుమతి ఇచ్చింది. ఈనిర్ణయం ఐఆర్ఇడిఎ తన మూలధన అవసరాలలో కొంత భాగాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడనుంది. ఐఆర్ఇడిఎ ప్రస్తుతం పూర్తి యాజమాన్యంలోని భారత ప్రభుత్వం, మినీరత్న సిపిఎస్ఇ 1987లో బ్యాంకు ఆఫ్ ఇండియాలో నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా నమోదు అయి ఉంది. వాతావరణ మార్పుపై పారిస్ ఒప్పందంలో జాతీయంగా నిర్ణయించిన సహకారంలో భాగంగా ప్రభుత్వం వాగ్దానం అనుగుణంగా, 2022 నాటికి




సమీకరణ లక్ష్యం అని అధికారిక వర్గాలు తెలిపాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (డిఐపిఎఎమ్) లిస్టింగ్ ప్రక్రియతో ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ రంగ యూనిట్‌లో ప్రభుత్వ వాటాను పాక్షికంగా విక్రయించడం ద్వారా ఈ కంపెనీని విలీనం చేశారు. భారతదేశంలో పునరుత్పాదక శక్తి, ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రాజెక్టులకు ఫైనాన్సింగ్ చేస్తుంది ఈ కంపెనీ. ఇది రిజర్వ్ 175 జిడబ్ల్యూ స్థాపిత ఆర్ఇ సామర్థ్యాన్ని, 2030 నాటికి 500 జిబ్ల్యూ సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఐఆర్ఇడిఎ కీలకమైనది ఆర్ఇ లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.

## వాణిజ్యం

# హెచ్‌డిఎఫ్‌సి విలీనానికి ఎన్‌సిఎల్‌టి ఓకే

**ముంబై, మార్చి 19:** హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుల విలీనానికి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) ఆమోదం తెలిపింది. ఈ విలీనానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా, పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ సహా అన్ని రెగ్యులేటరీ సంస్థ నుంచి సూత్రప్రాయ ఆమోదం లభించింది. ఈ విలీనాన్ని వాటా దారులు కూడా ఆమోదించారు. హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుల విలీనానికి స్టాక్ ఎక్స్ఛేంజీలు, కాంపిటీషన్ కమిషన్ ఆమోదం తెలిపాయి. ఈ ప్రక్రియ పూర్తయ్యాక హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 100 శాతం పబ్లిక్ షేర్‌హోల్డర్ల యాజమాన్యంలో ఉంటుంది. హెచ్‌డిఎఫ్‌సికి చెందిన ప్రస్తుత వాటాదారులకు బ్యాంకులో 41శాతం వాటా ఉంటుంది. ఈ విలీనం తర్వాత ప్రతి 25 షేర్లకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు చెందిన 42 షేర్లను పొందుతారు. 2021 డిసెంబర్ బ్యాలెన్స్ షీట్ ప్రకారం, ఈ విలీనం తర్వాత బ్యాంకు బ్యాలెన్స్ షీట్ రూ.17.87 లక్షల




కోట్లు. నికర విలువ రూ.3.3 లక్షల కోట్లకు చేరుతుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఐసిఐసిఐ బ్యాంకు కంటే రెట్టింపు పరిమాణంలో దేశంలో మూడో అతిపెద్ద బ్యాంకుగా అవతరిస్తుంది.

# స్టార్టప్‌ల్లోకి నిధుల వెల్లువ


**న్యూఢిల్లీ, మార్చి 19:** ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా స్టార్టప్‌లోకి నిధులు వస్తూనే ఉన్నాయి. టెక్ ఆధారిత కంపెనీలు పెద్దఎత్తున పెట్టుబడులు రాబడుతూ దిగ్గజ సంస్థలకు కూడా షాకిచ్చే స్థాయిలో దూసుకుపోతున్నాయి. చాట్‌జిపిటి అరంగేట్రంతో ఒక్కసారిగా ఎఐ వైపు వివిధ కంపెనీలు దృష్టిపెట్టాయి అనడంలో సందేహం లేదు. ఈ విభాగంలో మార్కు చూపించేందుకు ఎడెప్ట్ కూడా నిధుల సమీకరణ ప్రారంభించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ ఎడెప్ట్, 350 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు రాబట్టింది. ఇటీవల ఇద్దరు సహ వ్యవస్థాపకులు సంస్థ నుంచి బయటకు వెళ్లినా, పెట్టుబడిదారుల నమ్మకం మాత్రం సడలలేదు. జనరల్ కాటలిస్ట్, స్పార్క్ కేపిటల్ ద్వారా ఈ మొత్తాన్ని సమీకరించినట్లు కంపెనీ ప్రకటించింది. కొత్త ఉత్పత్తుల విడుదల, మోడళ్ల శిక్షణ, కృత్రిమ మేధలో ప్రతిభా వంతులను నియమించుకోవడానికి వీటిని వినియోగించనున్నట్లు వెల్లడించింది. గూగుల్‌లో పని చేసిన మాజీ పరిశోధకులు ఎడెప్ట్‌ను నెలకొల్పారు.



న్యూరల్ నెట్‌వర్క్స్ ద్వారా మోడళ్లను శిక్షణ ఇవ్వడంపై ఇది ముఖ్యంగా దృష్టిసారించింది. తద్వారా ఎంటర్‌ప్రైజ్ క్లయింట్లకు అవసరమైన సాధారణ పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ స్టార్టప్ సహాయపడుతోంది. అడోబ్ ఫొటోషాప్, ఎయిర్ టేబుల్ వంటి సాఫ్ట్‌వేర్లను యాక్సెస్ చేయడానికి న్యాచురల్ లాంగ్వేజ్ ఫేస్‌ను రూపొందిస్తుంది. ఇందుకోసం వివిధ కంపెనీల డేటాను వినియోగిస్తూ, వాటితో కలిసి పనిచేస్తుంది.

## భారత్ స్టాక్స్ కంటే కొరియా, తైవాన్ బెటర్: జెపి మోర్గాన్ ఆసియా చీఫ్

**న్యూఢిల్లీ, మార్చి 19:** వృద్ధికి సంబంధించినంత వరకు భారతదేశం చీకటి మధ్య ఒక వెలుగు వెలిగింది. భారత్ స్టాక్ మార్కెట్లపై జెపి మోర్గాన్ చీఫ్ ఆసియన్, ఎమర్జింగ్ మార్కెట్స్ ఈక్విటీ స్ట్రాటజిస్ట్ అడ్రియన్ మోవాట్ కీలక వ్యాఖ్యలు చేశారు. అవుట్ పెర్ఫార్మెన్స్ ఓవర్ వాల్యుయేషన్‌కు దారి తీసినందున, ఇండియాలో స్టాక్ సిఫార్సులను చేయడంకష్టమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని ఇతర మార్కెట్లలో స్టాక్స్ కనుగొనడం కంటే ఇండియా మార్కెట్లలో సరైన స్టాక్స్ కనుగొనడానికి చాలా కష్టపడుతున్నట్లు మోవాట్ తెలిపారు. తన పెట్టుబడి ప్రాధాన్యతల్లో ప్రస్తుతం ఇండియా కంటే ఎక్కువగా కొరియా, తైవాన్, చైనా మార్కెట్లు ఉన్నాయని ఆయన అన్నారు. ప్రస్తుతం చైనా తన జీరో కొవిడ్ పాలసీని విరమించుకోవడంతో ఆర్థిక వ్యవస్థ తెరచుకొని దూకుడుగా ముందుకు సాగుతోంది. వ్యాల్యుయేషన్ల పరంగా మంచి కంపెనీలు పెట్టుబడికి



అక్కడ అందుబాటులో ఉండడంతో చౌక పెట్టుబడుల ద్వారా లాభాన్ని ఆర్జించేందుకు విదేశాల పెట్టుబడులు క్యూ కట్టాయని ఆయన తెలిపారు. కొరియా విషయానికి వస్తే ఎలక్ట్రిక్ వాహనాల సరఫరా గొలుసుకు చాలా మంది ఎక్స్పోజర్ పొందారు. కాబట్టి ఈ సమయంలో ఆ మార్కెట్లకు మంచి అవకాశాలు ఉన్నాయని మోవాట్ అన్నారు. తైవాన్ ప్రధాన సూచీలు దాని ఒక సంవత్సరం ఫార్వర్డ్ ఎర్నింగ్స్‌కి 14.36 రెట్లు, దక్షిణ కొరియా 12.85 రెట్లు, చైనా 10.83 రెట్లు వద్ద ట్రేడవుతున్నాయి. అయితే భారత్ విషయంలో ఇది 18 రెట్లు ఉండడంతో మార్కెట్లు అత్యంత ఖరీదుగా మారాయి.

# భారత్‌లోనే యూనికార్న్‌లు అధికం!

**ముంబై, మార్చి 19:** గతేడాది భారత్ కొత్తగా 23 యూనికార్న్ కంపెనీలను సృష్టించడంలో చైనాను అధిగమించింది. అదే సమయంలో చైనాలో కొత్తగా 11 యూనికార్న్ స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయని ఓ నివేదిక తెలిపింది. చైనా కంటే ఎక్కువ సంఖ్యలో యూనికార్న్ కంపెనీలను సాధించడం భారత్‌కు ఇది వరుసగా రెండవ సారి. మన దేశంలో కొత్తగా ఏర్పడిన కంపెనీలతో ప్రస్తుతం 96 యూనికార్న్‌లు ఉన్నాయని ఐవిసిఎ-బైన్ అండ్ కంపెనీ వెల్లడించింది. అయితే 2021లో కొత్తగా వృద్ధి చెందిన 44 యూనికార్న్‌లతో పోలిస్తే ఈ సారి సగం స్టార్టప్ కంపెనీలే ఈ ఘనతను సాధించాయి. 2022లో దేశీయంగా ఎదిగిన యూనికార్న్‌లలో తొమ్మిది కంపెనీలు ప్రధాన 4 మెట్రో నగరాలకు చెందినవి. దీన్ని బట్టి నాన్-మెట్రో నగరాల్లోని స్టార్టప్‌లకు మెరుగైన నిధుల లభ్యత ఉందని తెలుస్తుందని నివేదిక అభిప్రాయపడింది. సమీక్షించిన యేడాదిలో అత్యధికంగా సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్ ఆధారిత కంపెనీలు, ఫిన్‌టెక్ కంపెనీలు ఎక్కువ నిధులను రాబట్టగా, కన్స్యూమర్ టెక్ పరిశ్రమలు వచ్చే నిధులు క్షీణించాయి. ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ మార్కెట్ విలువను సాధించిన స్టార్టప్ కంపెనీలను యూనికార్న్‌లుగా పరిగణిస్తారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.